

# సూర్య

19వ వసంతంలోకి ...

www.suryaa.com

ఉత్తరాంధ్ర

విశాఖపట్నం, శ్రీకాకుళం
విజయనగరం

ఆదివారం 08-11-2025 పేజీలు: 17


## ఋషి కొండ టీటీడీ ఆలయంలో పవిత్రోత్సవాలు



**మధురవాడ, నవంబర్ 08, మేజర్‌న్యూస్:** విశాఖ ఋషి కొండలో తిరుమల తిరుపతి దేవస్థానం గల శ్రీ మహాలక్ష్మి గోదాదేవి సహిత శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఈ నెల 14 నుండి పవిత్రోత్సవాలు నిర్వహించనున్నట్లు

(తరువాయి 2వ పేజీలో)

## నేవీ గూఢచర్యం కేసులో సంచలన తీర్పు..!!




- గూడచార్యం కేసులో ఇద్దరికీ శిక్ష విధించిన కోర్టు..!!
- ఇప్పటికే మరి కొంతమంది అరెస్టు
- కొనసాగుతున్న దర్యాప్తు
- దర్యాప్తులో తేలిన నిజాలు.!

6వ పేజీలో

## పేదల బియ్యంతో రూ.కోట్ల వ్యాపారం!





- పెద్దిపాలెం పిడిఎస్ రైస్ మాఫియా పై రెవెన్యూకు సవతి ప్రేమ..
- చిన్న చేప పై చర్యలు, తిమింగలంతో బేరసారాలు
- ఒక మిల్లర్ పై తూతుమంత్రంగా అర్ధరాత్రి హైడ్రామా
- నలువైపులా నుండి తరలివస్తున్న అక్రమ పిడిఎస్ రైస్
- మాజీ విజిలెన్స్ డిఎస్పీ భరోసాతో బరితెగింపు..!
- ఇప్పటికే మాఫియా లీడర్ పై పదుల సంఖ్యలో కేసులు..?
- ఇప్పటి వరకు రౌడీషీట్,సస్పెట్ షీట్ తెరవని ఖాకీలు..!
- అధికారులకు భారీగా ముడుపులు

2వ పేజీలో

## అత్తను కడతీర్చిన కసాయి కోడలు..!

- నిందితురాల స్కెచ్ కు సవాల్ విసిరిన పెందుర్తి పోలీసులు
- పోలీసుల విచారణ వెలుగు చూసిన హత్య బాగోతం
- అత్తను హతమార్చి ముఖీడ్రామాలు ఆడిన కోడలు
- అత్త వేధింపులు తాళలేక హత్య చేసినట్లు అంగీకరించిన కోడలు
- నిందితురాలిని అరెస్టు చేసిన పెందుర్తి పోలీసులు







2 లో

## కేజీహెచ్‌లో నర్సింగ్ స్టాఫ్‌కు తప్పని తిప్పలు!!



- పెద్ద ఆస్పత్రిలో గాడి తప్పిన పాలన..
- అక్రమాలకు అడ్డాగా మారిన కేజీహెచ్..!
- కొనసాగుతున్న అవినీతిపరుల దందా
- సంవత్సరాలుగా తిష్ట వేసి కూర్చుంటున్న సిబ్బంది
- పైసలు ఇస్తేనే నచ్చిన చోట వార్డు ల్లో పోస్టింగులు షురూ
- గ్రేడ్ వన్ అధికారుల తీరు పై విమర్శలు..!

3వ పేజీలో

# అత్తను కడతీర్చిన కసాయి కోడలు..!

(క్రైం బ్యూరో : మేజర్ న్యూస్)

అత్త వేధింపులు భరించలేక ఓ కోడలు ఆమెను హత్య చేయాలని నిర్ణయం తీసుకొని, అవకాశం వచ్చిన వెంటనే తన నిర్ణయాన్ని అమలు చేసి అత్త పేరు పెట్రోల్ పోసి హత్య చేసింది ఆ కోడలు. చుట్టుపక్కల వారికి ఇది షార్ట్ సర్క్యూట్ వల్ల జరిగిన ప్రమాదంగా చెప్పి తప్పించుకోడానికి ప్రయత్నించింది. కానీ పోలీసులు చేపట్టిన దర్యాప్తులో కోడలే అత్తను హత్య చేసినట్లు వెల్లడైంది.దీనిపై కోడలు స్కెచ్ కు పెందుర్తి పోలీసులు సవాల్ విసిరి ఛేదించారు. శనివారం పెందుర్తి పోలీస్ స్టేషన్లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఇన్స్పెక్టర్ కె.వి సతీష్ కుమార్ మాట్లాడుతూపెందుర్తి పోలీస్ స్టేషన్ పరిధిలో ఈనెల 7వ తేదీన తన అత్తను కోడలే హత్య చేసిన సంఘటన చోటుచేసుకుందని తెలిపారు.జయంతి లలితా (30),తన భర్త సుబ్రహ్మణ్యం కలిసి ఏకాంతంగా ఉండేందుకు ప్రయత్నించినప్పుడల్లా తన అత్త ఇబ్బంది పెడుతూ వేధిస్తూ వస్తుందని కోడలు భావించిందని చెప్పారు. ఎలాగైనా తన అత్తను అడ్డు తొలగించుకోవాలని ఆమె నిర్ణయం తీసుకోవడం జరిగిందన్నారు. ఈ క్రమంలోనే ఈనెల ఆరవ తేదీన సాయంత్రం సుమారు 7 గంటల సమయములో తన ద్విచక్ర వాహనానికి పెట్రోలు కావాలని గోసాల పట్నం జంక్షన్ వద్దనున్న పెట్రోల్ బంకు వద్ద వంద రూపాయలు ఇచ్చి ప్లాస్టిక్ బిసిలరీ బోటిల్ లో పెట్రోలు కొనుక్కొని తెచ్చి ఇంటిలో ఉంచడం జరిగిందన్నారు. మరుసటి రోజు ఏడవ తేదీన ఉదయం తన భర్త సుబ్రహ్మణ్యం, మేనల్లుడు సంగీసపు శరత్ పని మీద ఇంటినుండి బయటికి వెళ్ళిన తరువాత , పాప చేత దొంగా పోలీస్ ఆట మీ నాన్నమ్మ తో ఆడుకోమని చెప్పి, వారు ఆడుకొను చుండగా, ఆ ఆటలో బాగము అని చెప్పి, ఆమె కళ్ళకు చున్నీతో గంతలు కట్టించడం జరిగిందన్నారు. కుర్చీలో కూర్చోబెట్టి రెండు చేతులు కుర్చీ ఇరువైపులా నైలాన్ త్రాడుతో కట్టిందన్నారు. అనంతరం తాను ముందురోజు తీసుకొని వచ్చిన పెట్రోలును ఆమె పై పోసి , ప్రక్కనే వెలుగుతున్న దీపం ఒత్తు తీసి ఆమెపైకి వేయడంతో వెంటనే మంటలు అంటుకోవడం జరిగిందని చెప్పారు. అదే సమయములో పాప ఆమె దగ్గరకు సడన్ గా రావడంతో పాప కూడా గాయపడిందని తెలిపారు. అనంతరము కోడలు పెద్దగా కేకలు వేయడంతో చుట్టుపక్కల వారు అందరూ అక్కడికి రావడం జరిగింది అన్నారు. అక్కడికి వచ్చిన వారితో షార్ట్ సర్క్యూట్ వలన మంటలు వ్యాపించి అవి తన అత్తయ్య అంటుకోవడం జరిగిందని ఆమె చెప్పడం జరిగిందన్నారు. చుట్టుప్రక్కల వారు వచ్చి మంటలు ఆర్పటానికి ప్రయత్నం చేసిన ఆమె కాలిన గాయాలతో మృతి చెందిందన్నారు. గాయపడిన పాపను కోడలు తల్లి తీసుకొని వెళ్లి వెంకోజీపాలెం దగ్గర ఉన్న మెడి కవర్ ఆసుపత్రిలో జాయిన్ చేసారని పేర్కొన్నారు. పోలీసుల విచారణలో తన సరెండర్ అయ్యి తన నేరాన్ని అంగీకరించడం జరిగిందన్నారు. ఆమెను అరెస్ట్ చేసి రిమాండ్ నిమిత్తము కోర్ట్ కు తరలిస్తున్నట్లు ఇన్స్పెక్టర్ తెలియజేశారు.

## ఋషి కొండ టీటీడీ ఆలయంలో పవిత్రోత్సవాలు


(మొదటి పేజీ తరువాయి)

ఆలయ ఏఈఓ జగన్మోహనాచార్యులు శనివారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు.4 రోజులు పాటు నిర్వహించనున్న ఈ పవిత్రోత్సవాల్లో బాగంగా మొదటి రోజు సాయంత్రం అంకురార్పణతో ప్రారంభించి,15 నుండి 17వ తేదీ వరకు మూడు. రోజులు ఉదయం, సాయంత్రం సమయాల్లో యాగశాలలో హెూమాలు నిర్వహించనున్నామని అదే విధంగా ఉదయం 10.30 ని.ల నుండి 11.30 ని.ల వరకు ఉత్సవ మూర్తులకు స్నపన తిరుమంజనం కార్యక్రమం నిర్వహింనున్నట్లు తెలిపారు. అదే విధంగా ఈ ఉత్సవం 4 రోజుల్లో కార్యక్రమంకు అనుగుణంగా దర్శన సమయాల్లో స్వల్ప మార్పులు చేయబడునని. భక్తులు వీటిని గమనించి సహకరించవలెనని కోరారు.

# పేదల బియ్యం తో కోట్ల వ్యాపారం..!!

(ప్రత్యేక ప్రతినిధి : మేజర్ న్యూస్)

ఆనందపురంలోని పెద్దిపాలెంలో రేషన్ మాఫియా అరాచకాలకు అడ్డు అదుపు లేకుండా పోతుంది.నగరంలోని పలు రేషన్ డిపోల నుంచి బహిరంగంగా పిడిఎస్ రైస్ ఇక్కడ రైస్ మిల్లులకు అక్రమంగా రవాణా జరుగుతుంది.రేషన్ మాఫియా లీడర్ పిడిఎస్ రైస్ ద్వారా అడ్డగోలుగా కోట్లు సంపాదిస్తూ భారీగా ఆస్తులు కూడా బెడుతున్నాడు.ప్రతినెల అధికారులకు భారీగా ముడుపులు ఇస్తూ వారి నుంచి ఎటువంటి సమస్యలు లేకుండా చూసుకుంటున్నాడు.ఈ అక్రమ సంపాదనతోనే అక్కడ ఒక కళ్యాణ మండపం నిర్మించి అక్కడ కూడా అసాంఘిక కార్యకలాపాలను నిర్వహిస్తున్నాడు.స్థానిక పోలీసులకు అంతా తెలిసిన ఏమి తెలియనట్లు చోద్యం చూస్తున్నారు.గతంలో ఆ మాఫియా లీడర్ పై అనేక కేసులు ఉన్నప్పటికీ కూడా ఇప్పటివరకు రౌడీషీట్ కానీ సస్పెక్ట్ షీట్ గాని తెరవకపోవడం విశేషం.స్థానిక నాయకులను తన గుప్పెట్లో పెట్టుకొని అధికారుల అండదండలతో ఈ మాఫియా లీడర్ మరింత రెచ్చిపోతున్నాడు.ప్రతిదీ డబ్బుతో మేనేజ్ చేస్తూ తనకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూసుకుంటున్నాడు.ప్రస్తుతం ఆనందపురంలో అతని హవానే నడుస్తుంది.ఇటీవల సూర్య దినపత్రికలో వచ్చిన కథనానికి అధికారుల స్పందించి ఒక మిల్లును నామమాత్రంగా సీజ్ చేయడం జరిగింది.అయినప్పటికీ ఆ లీడర్ భయపడకుండా అధికారులను మేనేజ్ చేసుకుంటూ వస్తూ ఉన్నాడు.



### రెవెన్యూ శాఖ సవతి ప్రేమ...


పెద్దిపాలెం పిడిఎస్ రైస్ మాఫియా పై రెవెన్యూ శాఖ సవతి ప్రేమ చూపిస్తుంది.చిన్న చేప పై చర్యలు తీసుకుంటూ కోట్లలో సంపాదిస్తున్న రేషన్ మాఫియా లీడర్ల వంటి తిమింగలంతో బేరసారాలు కుదుర్చుకుంటున్నారు.మీడియాలో వచ్చిన కథనాల మేరకు ఒక మిల్లర్ పై తూతుమంత్రంగా అర్ధరాత్రి హైడ్రామా నడిపించారు.అసలైన మాఫియా లీడర్ పై ఇటువంటి చర్యలు తీసుకోకపోవడం విశేషం.గత కొన్ని నీళ్లుగా పెద్దిపాలెంలో రైస్ మిల్లుల ద్వారా అడ్డుగోలుగా భారీగా ఆస్తులు కూడా గడుతున్న అతనిపై పోలీస్ అలాగే సంబంధిత శాఖల అధికారుల నిఘా ఉంది.ముఖ్యంగా రెవెన్యూ శాఖ అధికారులు ఏ లీడర్ పై అతి ప్రేమ చూపిస్తూ అతనిని కాపాడుకుంటూ వస్తున్నారు.ప్రతినెల భారీగా ముడుపులు వస్తూ ఉండటంతో రెవెన్యూ సిబ్బంది రైస్ మిల్లుల దరదాపులకు ఎవరూ వెళ్లడం లేదు.దీనికి తోడు ఆ మాఫియా లీడర్ కు ముందస్తు సమాచారం ఇస్తూ అప్రమత్తం చేస్తూ అతనిని కాపాడుకుంటూ వస్తున్నారు. తాసిల్దార్ ఇక్కడ రేషన్ మాఫియా పై గట్టి చర్యలు తీసుకుంటున్నామని చెబుతున్నప్పటికీ కూడా వాస్తవానికి అక్కడ అలాంటివేవీ కనిపించడం లేదు. పైగా రెవెన్యూ సిబ్బంది ఆ లీడర్ కి పూర్తి సహకారం అందించడం విశేషం.

### నగరం నలువైపులా నుండి తరలివస్తున్న అక్రమ పిడిఎస్ రైస్..

గత కొద్ది రోజులుగా నగరం నలువైపుల ఉన్న వివిధ రేషన్ డిపోల నుంచి పిడిఎస్ రైస్ పెద్దిపాలెం రైస్ మిల్లులకు అక్రమంగా తరలివస్తుంది. సివిల్ సప్లే అధికారులకు ఈ విషయం తెలిసినప్పటికీ కూడా తమకు ఎటువంటి సంబంధం లేనట్లుగా వ్యవహరిస్తున్నారు. అంతేకాకుండా ముందస్తు హెచ్చరికలు జారీ చేస్తూ వారిని అప్రమత్తం అయ్యేలాగా చేస్తున్నారు. ఈరోజు, ఏ సమయం, ఏ రూట్లో పిడిఎస్ రేసు అక్రమంగా రవాణా అవుతుందో తెలిసినప్పటికి కూడా అధికారులు అటువైపు కన్నెత్తి కూడా చూడటం లేదు. సివిల్ సప్లై అధికారులకు కూడా భారీగా ముడుపులు వెళ్తూ ఉంటుందో వారు కూడా ప్రేక్షక పాత్ర వహిస్తున్నారు.

### మాజీ విజిలెన్స్ డిఎస్పీ భరోసాతో బరితెగింపు..!!

మాజీ విజిలెన్స్ డిఎస్పీ భరోసాతోనే అతని అండదండలతో రేషన్ మాఫియా లీడర్ బరితెగిస్తున్నట్లు తెలుస్తుంది!! ఇప్పటికే మాఫియా లీడర్ పై పదుల సంఖ్యలో కేసులు ఉన్నాయి. చాలావరకు కేసులలో మాజీ విజిలెన్స్ డిఎస్పీ ఆ లీడర్ ను కాపాడుతూ వస్తున్నట్లు తెలుస్తుంది. పెద్దిపాలెం రేషన్ మాఫియాకు అండగా ఉంటూ ప్రతి విషయం తన కను సన్నలలోనే జరిగే విధంగా చూసుకునేవారు. అప్పటినుంచి మాఫియా లీడర్ కు ఆ పోలీస్ అధికారితో సంబంధాలు ఏర్పడటం జరిగింది.ఆ అధికారి అండదండలతో యదేచ్ఛగా తన వ్యాపారాన్ని కొనసాగిస్తూ వస్తున్నాడు.మాజీ విజిలెన్స్ డీఎస్పీ తనకు గల పలుకుబడితో పెద్దిపాలెం రేషన్ మాఫియా లీడర్ కి వెన్నుదన్నుగా నిలబడి అతనికి ఎటువంటి ఆపద రాకుండా చూసుకుంటూ వస్తున్నాడనే ఆరోపణలు గట్టిగా వినిపిస్తున్నాయి.పోలీసుల నుంచి ఏవైనా ఇబ్బందులు ఉంటే వాటిని కూడా సెటిల్ చేస్తూ.డీఎస్పీ స్థాయి అధికారి అండదండలు ఉండటంతో రాసిన మాఫియా లీడర్ మరింత రెచ్చిపోతూ తన వ్యాపారాన్ని మూడు పువ్వులు ఆరు కాయలుగా కొనసాగిస్తూ వస్తున్నాడు.



### తనకున్న మండపంలో అసాంఘిక కార్యకలాపాలు..?

పెద్దిపాలెం రేషన్ మాఫియా లీడర్ కు స్థానికంగా ఒక కళ్యాణ మండపం ఉంది.తన అక్రమ ఆర్జనతోనే ఆ కళ్యాణ మండపాన్ని అతను నిర్మించాడు.ఆ కళ్యాణ మండపాన్ని పేకాట డెన్ గా మార్చేసి అక్కడ కూడా భారీగా సంపాదన చేస్తున్నాడు. ఈ కళ్యాణ మండపం వైపు పోలీసుల రాకుండా వారికి రోజువారీ మాముళ్లు ఇస్తున్నట్లు తెలుస్తుంది.గతంలో ఇక్కడ పేకాట డెన్ నిర్వహిస్తున్న సందర్భంలో పోలీసులకు అడ్డంగా దొరికిపోవడం జరిగింది. అయితే పోలీసులను మేనేజ్ చేసి మండపం పేరు బయట రాకుండా స్మశానం లో దొరికినట్లుగా అవినీతి ఖాకీల చేత చెప్పించడం జరిగిందని ప్రచారం జరుగుతుంది.స్థానిక పోలీసులు ఇతనికి అన్ని విధాలుగా తమ సహాయ సహకారాలను అందిస్తూ వస్తున్నారు. పోలీసుల సహకారం లేనిదే అతను ఇన్ని అక్రమాలు చేసే ఉండేది కాదని స్థానికులు చెబుతున్నారు. మొత్తానికి పోలీసులు కూడా ఇతనితో కుమ్మక్కయ్యారు అనేది స్థానికుల ఆరోపణ.

### రైస్ మిల్లులో దళిత కార్మికుడు మృతి..

ఇతని రైస్ మిల్లులోనే ఓ దళిత కార్మికుడు విధి నిర్వహణలో మృతి చెందితే ఈ విషయం పెద్దది కాకుండా మేనేజ్ చేసి పోలీసులకు అందజేసి తప్పించుకోవడం జరిగింది.అలాగే ఆ కుటుంబానికి కొంత నగదు ఇచ్చి వాళ్ళని కూడా తన వైపుకు తిప్పుకున్నాడు. అదేవిధంగా కుల సంఘాల నాయకులు వచ్చి ఆందోళన చేస్తూ ఉంటే వారిని కూడా డబ్బుతో కొనేసి విషయం బయటకు రాకుండా మరింత పెద్దది కాకుండా మేనేజ్ చేయడం జరిగింది. స్థానిక సీఐ ఈ కేసు విషయంలో మాఫియా లీడర్ కు బాగానే సహకరించినట్లు ప్రచారం జరుగు తుంది.ఈ కేసులో సీఐకు భారీగా ముడుపులు వెళ్లాయనే ఆరోపణలు ఉన్నాయి.అలాగే స్థానిక పోలీసులకు ఎటువంటి అవసరం ఉన్న వారికి ఫైనాన్షియల్ గా ఈ లీడర్ అన్ని విధాలుగా సపోర్ట్ చేస్తున్నట్లు స్థానికులు చెబుతున్నారు.గతంలో తనకున్న మండపం పై భారీ పేకాట బాగోతంలో అప్పుడు ఉన్న ఓ దళిత ఏసీపీ రెడ్ హ్యాండ్ గా పట్టుకుంటే ఆ ఏసీపీ పై విపరీతమైన విమర్శలు,ప్రచారాలు చేసిన ఘనత ఈ మిల్లర్ లీడర్దే.

### నన్ను ఎవరు ఏమి చేయలేరు ?

తనని ఎవరు ఏమి చేయలేరని ఆ మాఫీయా లీడర్ బహిరంగంగానే చెబుతున్నాడు.తనకు ఎటువంటి సమస్య వచ్చినా తనని కాపాడేందుకు చాలామంది ఉన్నారని చెప్పుకొస్తున్నాడు.అటు సివిల్ సప్లై అధికారులు అలాగే రెవెన్యూ సిబ్బంది,పొలిటికల్ నేతలు అదే విధంగా స్థానిక పోలీసులు ఇతని వద్ద భారీగా ముడుపులు తీసుకుంటూ ఉండటంతో ఆ ధైర్యంతో వాళ్లే తనను కాపాడుతారని అతను బహిరంగంగా చెబుతున్నాడు.భీమిలీ ఆర్డీవో, అనందపురం తహసీల్దార్, స్థానిక పోలీసులకు ముడుపులు ఇస్తున్నట్లు నేరుగా మాఫియా లీడర్ బహిరంగంగా చెబుతునట్లు తెలుస్తోంది.

# కేజీహెచ్ లో నర్సింగ్ స్టాప్ కు తప్పని తిప్పలు..!

(క్రైం బ్యూరో : మేజర్ న్యూస్)

విశాఖ కేజీహెచ్ అక్రమాలకు అడ్డాగా మారింది. ఇక్కడ అవినీతిపరుల దందా కొనసాగుతుంది. ఇటువంటి బదిలీలు లేకుండా సంవత్సరాలగా తిష్ట వేసుకుని కూర్చున్న సిబ్బంది అక్రమాలకు అడ్డు అదుపు లేకుండా పోతుంది. వార్డు బాయ్ ల నుంచి నర్సింగ్ స్టాప్ అలాగే వైద్య సిబ్బంది వరకు కూడా ఎక్కడ అక్రమాలకు పాల్పడుతున్నట్లు పెద్ద ఎత్తున ఆరోపణలు వస్తున్నాయి. ఇక్కడ ఏ సూపర్డెంట్ బాధ్యతలు చేపట్టిన సరే ఇక్కడ పనిచేస్తున్న సిబ్బందిలో తీరు మారడం లేదు. అయితే ఇక్కడ జరుగుతున్న విషయాలన్నీ ప్రస్తుత సూపర్డెంట్ దృష్టిలో ఉన్నప్పటికీ సరైన చర్యలు తీసుకోవడం లేదనే విమర్శలు వస్తున్నాయి. స్థానిక పొలిటికల్ పవర్ ఉండడం తో పాలన పై దృష్టి పెట్టిన దాఖలాలు లేవు. ఒకవేళ సిబ్బందిపై చర్యలు తీసుకున్న మళ్లీ అదే పరిస్థితి అక్కడ నెలకొంటుంది. ఇక్కడ నర్సింగ్ స్టాఫ్ కి నచ్చిన వార్డులు కావాలంటే పైసలు లేదా గిఫ్ట్ లు ఇవ్వాలసిందేనని పలువురు సిబ్బంది బాహాటంగా మాట్లాడుకుంటున్నారు. పైసలు ఇవ్వని స్టాఫ్ నర్సల పై గ్రేడ్ వన్ స్టాఫ్ కక్షసాధింపు చర్యలకు పాల్పడుతున్నట్లు బహిరంగంగా ఆరోపణలు ఉన్నాయి. తాము చెప్పినట్లు వినకపోతే, చెప్పింది చేయకపోతే కింద స్థాయి స్టాప్ కి ఇష్టానుసారంగా విధులు వేస్తూ వేధింపులకు పాల్పడుతున్నట్లు తెలుస్తుంది. ఎటువంటి బ్యాక్ గ్రౌండ్ లేని పేద నర్సింగ్ స్టాప్ పై గ్రేడ్ - 1 నర్సింగ్ స్టాఫ్ అధికారి ఇబ్బందులు పెడుతున్నట్లు సమాచారం. కింద స్థాయి స్టాప్ వద్ద నుంచి ముడుపులు తీసుకుంటున్న వారిపై సూపర్డెంట్ ఇటువంటి చర్యలు తీసుకోవడం లేదనే విమర్శలు వస్తున్నాయి. సూపర్డెంట్ పాలన సరిగా




లేకపోవడం వలన ఇక్కడ పని చేసే సిబ్బంది ఇష్టానుసారంగా వ్యవహరిస్తూ వస్తున్నారు. సూపర్డెంట్ మెతక వైఖరిని చూసుకొని ఇక్కడ వైద్య సిబ్బంది కూడా తమ విధులను ఇష్టానుసారంగా నిర్వహిస్తున్నట్లు అభియోగాలు ఉన్నాయి. కే జి హెచ్ లో ఎవరైనా తప్పు చేస్తే వారిపై సరైన చర్యలు తీసుకోకుండా వారి పట్ల సానుభూతి చూపిస్తూ ఉండటంవల్ల వార్డు బాయ్ ల నుంచి వైద్య సిబ్బంది వరకు రోగుల పట్ల అమర్యాదగా ప్రవర్తిస్తూ వస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. ఒక రోగి కేజీహెచ్ లో అడుగు పెడితే తను తిరిగి ఇంటికి వెళ్లే లోపు అక్కడ సిబ్బంది ఆ రోగి నుంచి సుమోరా 500 నుంచి 1000 రూపాయలు వరకు అడ్డంగా దోచుకుంటున్నారు. ఇదిలా ఉండగా ఇక్కడ పని చేసే నర్సింగ్ స్టాప్ తమకు కావాల్సిన వార్డులలో పోస్టింగ్ వేయించుకోవడం కోసం పై సిబ్బందికి లంచాలు ఇవ్వాల్సిందే. లేదంటే పై సిబ్బంది అడిగిన ఏదైనా గిఫ్ట్ ముట్ట చెప్పాల్సిందే. దీనికి తోడు కొందరు స్టాపింగ్ నర్స్ సంవత్సరాలుగా ఇక్కడ తిష్ట వేసుకుని ఉండటంతో ఇక వారు చెప్పింది ఇక్కడ వేదం అన్నట్లుగా జరుగుతుంది. ఈ సీనియర్ సిబ్బంది సూపర్డెంట్ ఆదేశాలను కూడా పాటించకుండా వ్యవహరిస్తున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. కేజీహెచ్ లో ప్రతి వార్డులో కూడా వైద్య సిబ్బంది నిర్లక్ష్యం కొట్టోచ్చినట్లు కనిపిస్తుంది. సరైన అనుభవం లేని స్టాప్ వల్ల అటు రోగులు కూడా ఇబ్బందులు పడవలసి వస్తుంది. ఏ వార్డులో చూసిన అవినీతి స్పష్టంగా కనిపిస్తుంది. కంటికి కనిపించని ఎన్నో అక్రమాలు ఇక్కడ జరుగుతున్నాయని రోగులు ఆరోపిస్తున్నారు. సీనియర్ స్టాఫ్ హవా అయితే ప్రస్తుతం ఇక్కడ కొనసాగుతుంది. సీనియర్ స్టాప్ వైద్య సిబ్బందిని కూడా పట్టించుకోరు. సీరియస్ కేసుల పట్ల కూడా అలసత్వం ప్రదర్శిస్తూ రోగులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని రోగుల బంధువుల చెబుతున్నారు. ఇక్కడ ఏ వార్డులో ఎవరిని కదిపిన ఇక్కడ సిబ్బంది అక్రమాల కోసం, అవినీతి కోసం, దౌర్జన్యాల కోసం చెబుతున్నారు. సూపర్డెంట్ కేజీహెచ్ లో నెలకొన్న సమస్యలపై సీరియస్ గా దృష్టి సారించకపోవడం వల్ల ఇక్కడ సిబ్బంది పలు అక్రమాలకు పాల్పడుతూ కేజీహెచ్ కు చెడ్డ పేరును తీసుకువస్తున్నారు. ఇప్పటికైనా ఇక్కడ నెలకొన్న సమస్యలపై దృష్టి సారించి సమస్యల సాధన కోసం కృషి చేయాలని పలువురు కోరుతున్నారు.

# గంబీరం ఐఐఎం లో దశాబ్ద ఉత్సవాల ముగింపు..!



**విశాఖ ఎడ్యుకేషన్, నవంబర్ 8, మేజర్న్యూస్:** ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్మెంట్ విశాఖపట్నం డి ఐ ఏం వి 10 సంవత్సరాల వేడుకల్లో భాగంగా, సెంటర్ ఫర్ రెస్పాన్సిబుల్ మేనేజ్మెంట్ ఎడ్యుకేషన్ సి ఆర్ ఏం ఈ శనివారం రెస్పాన్సిబుల్ ఇన్నోవేషన్స్ అండ్ సస్టైనబిలిటీ ప్రాక్టీసెస్ కేస్ కాన్ఫరెన్స్ను విజయవంతంగా ముగిసింది. నవంబర్ 7, 8 తేదీలలో జరిగిన రెండు రోజుల సమావేశం, స్థిరత్వం మరియు బాధ్యతాయుతమైన నిర్వహణ పద్ధతులను ముందుకు తీసుకెళ్లడంపై చర్చించడానికి విద్యావేత్తలు, పరిశ్రమ నిపుణులు మరియు ఆలోచనాపరులను ఒకచోట చేర్చింది. ఈ సమావేశంలో అంతర్దృష్టితో కూడిన సెషన్లు మరియు కేస్ ప్రెజెంటేషన్లు జరిగాయి, ప్రముఖ వక్తలు స్థిరత్వం యొక్క విభిన్న కోణాలపై తమ నైపుణ్యాన్ని పంచుకున్నారు:

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కౌశిక్ రెడ్డి, స్థిరమైన వ్యాపార పర్యావరణ వ్యవస్థలకు మద్దతు ఇచ్చే అభివృద్ధి చెందుతున్న ఆర్థిక దృక్పథాలను చర్చించారు. టర్నింగ్ పాయింట్ మేనేజ్మెంట్ సొల్యూషన్స్ ప్రిన్సిపల్ కన్సల్టెంట్ మరియు వ్యవస్థాపకుడు విశ్వనాథం బెండపూడి, "జాతీయంగా నిర్ణయించబడిన సహకారాల సందర్భంలో భారతదేశంలో సుస్థిరత యొక్క మారుతున్న విధాన చట్రం: స్థిరమైన వ్యాపార పద్ధతులకు అవకాశాలు" అనే అంశంపై ఆలోచింపజేసే సెషన్ను నిర్వహించారు.

సన్ ఫార్మా సస్టైనబిలిటీ, ఈ ఎస్ జి, ఈ ఎచ్ ఎస్ లీడర్షిప్ రవి కిరణ్ శివాల, బోర్డు స్థాయిలో మరియు సరఫరా గొలుసు కార్యకలాపాలలో స్థిరత్వాన్ని ఏకీకృతం చేయడానికి ఉత్తమ పద్ధతులు వ్యూహాలను పంచుకున్నారు.

భాగవతుల ఛారిటబుల్ ట్రస్ట్ కార్యదర్శి బి. శ్రీ రామ్ మూర్తి గ్రామీణ ప్రాంతాల్లో ఆర్థిక వృత్తాకారంపై ప్రసంగించారు స్థిరమైన అభివృద్ధికి సమాజ-ఆధారిత విధానాలను హైలైట్ చేశారు. సి ఆర్ ఎస్ పి 2025 సమావేశంలో భారతదేశం అంతకు మించి విద్యావేత్తలు, విద్యార్థులు మరియు అభ్యాసకులు ఉత్సాహంగా పాల్గొన్నారు. 100 కి పైగా సమర్పణలలో, 24 కేసులను కఠినమైన సమీక్ష ప్రక్రియ ద్వారా ఎంపిక చేశారు, వాటి వాస్తవికత, బోధనా విలువ మరియు ఐక్యరాజ్యసమితి సుస్థిర అభివృద్ధి లక్ష్యాల ఆదర్శాలతో సమలేఖనం చేయబడ్డాయి. ఈ కేసులు విభిన్న రంగాలు, సాంకేతికత, ఆరోగ్య సంరక్షణ, శక్తి, వేగంగా కదిలే వినియోగ వస్తువులు, ఆటోమొబైల్స్, ఫార్మాస్యూటికల్స్, ఫ్యాషన్ మరియు అట్టడుగు స్థాయి వ్యవస్థాపకత వరకు విస్తరించి ఉన్నాయి, సంస్థలు, నాయకులు మరియు సంఘాలు ఆవిష్కరణ మరియు బాధ్యత యొక్క జంట ఆవశ్యకతలతో ఎలా పోరాడుతున్నాయో ప్రదర్శిస్తాయి. ఈ సదస్సు యొక్క ముఖ్యాంశం ఏమిటంటే, సమావేశం నుండి ముఖ్యాంశాలు మరియు అంతర్దృష్టులను సంగ్రహించే స్మారక పుస్తకం, కేస్ కాంపెండియం విడుదల. ముగింపు సమావేశానికి సి ఆర్ ఏం ఈ చైర్ ప్రొఫెసర్ అమిత్ బి. చక్రవర్తి అధ్యక్షత వహించారు, పాల్గొనేవారి ఆలోచనాత్మక సహకారాన్ని ఆయన అభినందించారు మరియు స్థిరత్వం-ఆధారిత విద్య మరియు పరిశోధనలను ముందుకు తీసుకెళ్లడంలో ఐ ఐ ఏం విశాఖపట్నం యొక్క నిబద్ధతను పునరుద్ఘాటించారు. ఈ సమావేశం వరుసగా రెండవ సంవత్సరం జరుగుతుందని, బాధ్యతాయుతమైన ఆవిష్కరణలు మరియు స్థిరమైన పద్ధతులపై సంభాషణను పెంపొందించడంలో దాని పెరుగుతున్న ఔచిత్యం మరియు ప్రభావాన్ని ప్రతిబింబిస్తుందని ఆయన హైలైట్ చేశారు. ఈవెంట్ భాగస్వాములైన టైమ్స్ ప్రో, హె పి సి ఎల్, ఎస్ బి ఐ లకు వారి నిరంతర మద్దతు కోసం ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

ముగింపు ప్రసంగంలో ఐఐఎం విశాఖపట్నం డీన్ (పరిశోధన) ప్రొఫెసర్ అమిత్ శంకర్ ప్రసంగించారు, ఆయన స్థిరత్వం యొక్క మూడు స్తంభాలు: లాభం, ప్రజలు మరియు గ్రహం గురించి నొక్కి చెప్పారు. లాభం సంపాదించడం సులభమైన లక్ష్యం అయినప్పటికీ, నిజమైన ప్రభావం బాధ్యతాయుతమైన ఆవిష్కరణలను నడిపించడంలో ఉంటుందని ఆయన పేర్కొన్నారు.

ఈ కార్యక్రమానికి టైమ్స్ ప్రో బిజినెస్ హెడ్ శ్రీధర్ నాగరాజాచార్ కూడా హాజరయ్యారు, ఆయన కీలకోపన్యాసం చేసి, స్థిరమైన వృద్ధిని సాధించడంలో పరిశ్రమ-విద్యా భాగస్వామ్యాల కీలక పాత్రపై అంతర్దృష్టులను పంచుకున్నారు. ఆయన ఐ ఐ ఏం విశాఖపట్నం ప్రయత్నాలను ప్రశంసించారు, ఒక మార్గదర్శిగా నిలుస్తుందిని, ఈ చొరవ స్థిరమైన అభివృద్ధి లక్ష్యాలతో అనుసంధానించబడిన ఒక కొత్త అడుగు" అని పేర్కొన్నారు. ఆయన కేస్ కాంపెండియం గురించి కూడా మాట్లాడారు, ఇది భవిష్యత్తుపై దృష్టి సారించినదని మరియు అనేక శక్తివంతమైన మరియు సంబంధిత ఇతివృత్తాలను కలిగి ఉందని వర్ణించారు. ప్రొఫెసర్ సుమోద్ ఎస్.డి. ధన్యవాద తీర్మానాన్ని ప్రతిపాదించారు, సమావేశాన్ని విజయవంతం చేసినందుకు అందరు వక్తలు, పాల్గొనేవారు మరియు భాగస్వాములకు కృతజ్ఞతలు తెలిపారు.

సి ఆర్ ఐ ఎస్ పి 2025 స్థిరత్వంపై ఆలోచనలు అనుభవాలను మార్పిడి చేసుకోవడానికి ఒక శక్తివంతమైన వేదికగా పనిచేసింది, స్థిరమైన భవిష్యత్తు కోసం బాధ్యతాయుతమైన నాయకులను పోషించాలనే విశాఖపట్నం దార్శనికతను బలోపేతం చేసిందన్నారు.

# అల్ట్రా సౌండ్ పరికరం బహుకరణ



**విశాఖ ఎడ్యుకేషన్, నవంబర్ 8, మేజర్న్యూస్:** జిల్లా విశ్రాంత న్యాయమూర్తి సలాది నరసింహారావు, శనివారం విశాఖ లయన్స్ కాన్సర్ జనరల్ హాస్పిటల్ ను సందర్శించి వారి తండ్రి సలాది గంగరాజు జ్ఞాపకార్థం హాస్పిటల్ లోని అల్ట్రా సౌండ్ కలర్ డాప్లర్ గది ఆధునీకరణ కోసం ఉదారంగా ఒక లక్షా యాభై వేలు రూపాయలు విరాళం చెక్ రూపంలో అందించారు. సమాజంలోని అన్ని రకాల రోగులకు వైద్య సహాయం చేయడంలో హాస్పిటల్ చేస్తున్న కృషిని ప్రశంసించారు. ఈ సందర్భంగా సలాది నరసింహారావు హాస్పిటల్ మేనేజింగ్ ట్రస్టీ ఆచార్య వెలగపూడి ఉమామహేశ్వరరావు అభినందించారు.

# ఘనంగా న్యాయ సేవా సంస్థ దినోత్సవం



**విశాఖపట్నం, నవంబర్ 8, మేజర్న్యూస్:** జాతీయ న్యాయ సేవ సహకార సంస్థ స్థాపన దినోత్సవం సందర్భంగా జిల్లా న్యాయ సేవ సహకార సంస్థ కార్యదర్శి మరియు సీనియర్ జిల్లా సివిల్ జడ్జి ఆర్. సన్యాసినాయుడు ఎంవిపి కాలనీలోని సాంఘిక సంక్షేమ శాఖ బాలుర వసతి గృహాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు మిఠాయిలు పంచి, భారత రాజ్యాంగం ఉద్దేశించిన సమన్యాయం, సామాజిక న్యాయం, అందరికీ న్యాయం అందుబాటు వంటి విలువలను వివరించారు. రాజ్యాంగంలోని ఆదేశ సూత్రాల ప్రకారం ఆర్టికల్ 39ఏ ఆధారంగా 1987లో జాతీయ న్యాయ సేవ సహకార సంస్థ ఏర్పాటైందని తెలిపారు. విద్యార్థులు కృషి చేసి ఉన్నత స్థానాలకు చేరి సమాజానికి సేవ చేయాలని, దేశానికి మంచి పేరు తీసుకురావాలని పిలుపునిచ్చారు. జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ ఉప సంచాలకుడు కే. రామారావు, సహాయ అధికారి ఆర్. శ్యామల, హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ మహేంద్ర మణి తదితరులు పాల్గొన్నారు.

# 13 వ వార్డు టిడిపి అధ్యక్షుడు గా ఏడువాక



**ఆరిలోవ, నవంబర్ 8, మేజర్న్యూస్:** విశాఖ తూర్పు నియోజకవర్గ శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణ బాబు ఆదేశాల మేరకు ఆరిలోవ సుందరయ్య నగర్ ప్రాంతానికి చెందిన ఏడువాక సన్యాసిరావు ను 13 వ వార్డు టిడిపి వార్డు అధ్యక్షులుగా నాయకులు, కార్యకర్తలు మధ్య ఎమ్మెల్యే పార్టీ కార్యాలయంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఏడువాక సన్యాసిరావు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పార్టీ బలోపేతం కోసం వార్డు అధ్యక్షుల పదవులు నియమించడం ద్వారా పార్టీ అభివృద్ధి కి మరింత కృషి చేస్తారని అన్నారు. నాకు అప్పగించిన అధ్యక్షుడు పదవికి న్యాయం చేస్తూ, వార్డు నాయకులను ప్రజలను కలుపుకుంటూ పార్టీ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తానని అన్నారు. పార్టీకి చేసిన సేవలను గుర్తించి ఇంతటి మంచి పదవిని అప్పగించిన ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు కు రుణపడి ఉంటానని పేర్కొన్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నుకోబడిన సభ్యులందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు.




## రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలకు బాడంగి విద్యార్థుల ఎంపిక



**బాడంగి, నవంబర్ 8 (మేజర్ న్యూస్) :** పీఎంశ్రీ జడ్పీ హైస్కూల్ బాడంగి విద్యార్థులు క్రీడల్లో మరోసారి ప్రతిభ చాటారు. జిల్లా స్థాయి పోటీల్లో విజయం సాధించి మొత్తం 14 మంది రాష్ట్రస్థాయి క్రీడా పోటీలకు అర్హత సాధించారు. 400 మీటర్ల రన్నింగ్‌లో భానుప్రసాద్, కబడ్డీలో విజయలక్ష్మి, పవన్, సాఫ్ట్‌బాల్‌లో మణికంఠ, రమ్య, ప్రతాప్, ప్రసన్న ఉమామహేష్, రేవతి, బేస్‌బాల్‌లో రమ్య, ప్రసన్న, లవకుమార్, మణికంఠ, నిఖిల్ లోకేష్, వైదేహి రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొననున్నారు. విద్యార్థుల విజయంపై శనివారం హెచ్‌ఎం, దత్తి సత్యనారాయణ ఉపాధ్యాయులు పి. రాము, లోకేష్, రత్నాకర్ అభినందనలు తెలిపారు. విద్యార్థులు రాష్ట్ర స్థాయిలోనూ ప్రతిభ కనబరచి జాతీయ స్థాయికి చేరాలని వారు ఆకాంక్షించారు.

## లక్ష్యం నీరుగారుతోంది

### – సర్కారు రచ్చబండ కబ్జా



**పూసపాటిరేగ, నవంబరు 8, మేజర్ న్యూస్ :** సర్కార్ సొమ్ముతో నిర్మించిన కట్టడాలు నిర్లక్ష్యానికి గురవుతున్నాయి. ప్రజల సౌకర్యార్థం నిర్మించిన కట్టడాలు కొందరు స్వార్థపరులు కబ్జా చేసి గృహ సముదాయంగా వినియోగించుకుంటున్న సర్కారు పట్టించుకోలేదన్న విమర్శలు వ్యక్తమవుతున్నాయి . మండలంలోని చౌడువాడ పంచాయతీ చౌడువాడ పంచాయతీ శివారు మారుమూల గ్రామమైన కొణతాలపాలెం గ్రామంలో గత కొన్ని ల కిందట సర్కారు సొమ్ముతో సామాజిక రచ్చబండ భవన నిర్మాణాన్ని చేపట్టారు. ఈ రచ్చబండ ప్రభుత్వాధికారులు వచ్చే సమయంలో సమావేశాలతో పాటు గ్రామస్తులు విశ్రాంతి తీసుకునేందుకు దోహత పడుతుందన్న ఉద్దేశంతో నిర్మించిన ఈ భవనం కొన్ని నెలల నుంచి ఓ కుటుంబం కొన్నేసి ఆ రచ్చబండనే భవంతి చుట్టూ కార్బన్లు కట్టి గృహంగా మలుచుకుంటూ నివాసంగా మార్చేశారు. దీనితో ప్రభుత్వాధికారులు ఏమైనా సర్వేలు చేయాలన్న, రచ్చబండ సమావేశాలు పెట్టాలన్న ఇబ్బందికరంగా మారుతోంది. ఇప్పటికైనా ప్రభుత్వాధికారుల స్పందించి సర్కారు సొమ్ముతో నిర్మించిన ఈ సామాజిక భవంతిని కబ్జాదారుల నుంచి పరిరక్షించేలా చర్యలు తీసుకోవాలి పలువురు కోరుతున్నారు.

## స్క్రాప్ దుకాణంలో అగ్ని ప్రమాదం

### తృటిలో తప్పిన పెను ప్రమాదం



**చీపురుపల్లి నవంబర్ 8 మేజర్ న్యూస్ :** పట్టణంలోని బీసీ బాలికల వసతి గృహం వెనుక గల స్క్రాప్ దుకాణం లో మంటలు చెలరేగి షాపు దగ్ధమైంది. శనివారం ఉదయం జరిగిన ఈ సంఘటన బాధ్యత రాహిత్యంగా సిగరెట్లు కాల్చి పడేయడం వలన అగ్నిప్రమాదం జరిగినట్లు అగ్నిమాపక శాఖ అధికారులు గుర్తించారు. పట్టణంలో ని చిలుకూరి వీధికి చెందిన గంట సతీష్ కు చెందిన స్క్రాప్ షాపులో సుమారు రూ.50 వేల ఆస్తి నష్టం వాటిల్లినప్పటికీ అగ్నిమాపక సిబ్బంది సకాలంలో స్పందించడంతో రూ.ఐదు లక్షల మేరకు ఆస్తి నష్టం జరగకుండా రక్షించారు. కాగా ప్రమాదం జరిగిన స్థలంలో గ్యాస్ సిలండర్ వంటివి ఉండి ఉన్నా, పక్కనే హాస్టల్లో విద్యార్థులు ఉన్నా పెను ప్రమాదం జరిగి ఉండేదని స్థానికులు చెబుతున్నారు. ఇది రెండవసారి షాప్ అగ్ని ప్రమాదానికి గురవ్వడం. ఫైర్ ఎస్సై సాంబమూర్తి, సిబ్బంది ఆదినారాయణ, రామారావు, సత్తిబాబు, కేశవ తదితరులు మంటలను అదుపుచేయడంతో ఆస్తి నష్టాన్ని నిలువరించగలిగారు.

## రైతులు ఆదాయం రెట్టింపు కావాలి

### – వినూత్న పద్దతుల్లో పంటలు పండించాలి : మంత్రి కొండపల్లి శ్రీనువాస్





**నెల్లిమర్ల, నవంబరు 8, మేజర్ న్యూస్ :** రైతుల ఆదాయం రెట్టింపు చేయడానికి సెంచూరియన్ విశ్వవిద్యాలయం దోహదపడాలని రాష్ట్ర ఎంఎస్‌ఎంఇ, సెర్ప్ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ పిలుపునిచ్చారు. శనివారం సెంచూరియన్ విశ్వవిద్యాలయంలో ఏర్పాటు చేసిన రెండో రైతు సమ్మెళనం కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా రైతులనుద్దేశించి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో అత్యధిక మంది వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తున్నారని అది లాభసాటిగా మారేందుకు అవసరమైన పరిజ్ఞానాన్ని విశ్వవిద్యాలయం రైతులకు అందించాలన్నారు. ఇక్కడ వ్యవసాయంతోపాటు అనుబంధ పరిశ్రమలైన పందుల పెంపకం వంటి వాటి ద్వారా కూడా రైతులు ఇతర మార్గాలలో ఆదాయం పొందవచ్చని అన్నారు. రైతులను ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలుగా తీర్చిదిద్దాలని కోరారు.

విశ్వవిద్యాలయం వైస్ ప్రెసిడెంట్ ప్రొఫెసర్ డి.ఎన్.రావు మాట్లాడుతూ మట్టి లేకుండా వ్యవసాయం, గాలితో పంటలు పండించడం వంటి అత్యధిక విలువైన పంటలు సాగు చేయవచ్చని అన్నారు. వీటిని పైలట్ ప్రాజెక్టు కింద చేపట్టామన్నారు. విద్యావంతులైన యువకులు ఇటువంటి పద్దతుల్లో పంటలు పండించవచ్చన్నారు. ఏడాదికి రూ.3 లక్షల నుంచి రూ.4 లక్షల వరకు ఆదాయం పొందవచ్చని వివరించారు. విజయనగరం, గజపతినగరం, నెల్లిమర్ల నియోజకవర్గాలలో గ్రామాలను దత్తత తీసుకొని నూతన పద్దతులను అక్కడ రైతులకు వివరిస్తామన్నారు.

విజయనగరం ఎమ్మెల్యే అధితి గజపతి రాజు మాట్లాడుతూ ఇక్కడ విశ్వవిద్యాలయం ఏర్పాటు చేసి నాలుగేళ్లలోనే మంచి కోర్సులను ప్రవేశపెట్టడమే గాకుండా రైతులను ఉపయోగపడేలా ఇటువంటి కార్యక్రమాలు చేపట్టడం అభినందించదగ్గ పరిణామమన్నారు. అనంతరం విద్యార్థులు ఏర్పాటు చేసిన స్టాళ్లను సందర్శించారు. మరో గౌరవ అతిధి నెల్లిమర్ల ఎమ్మెల్యే లోకం మాధవి, జనసేన నేత లోకం ప్రసాద్ వివిధ ల్యాబ్‌లను విద్యార్థుల స్టాళ్లను తిలకించి అభినందించారు. రైతులకు ఉపయోగపడే మరిన్ని కార్యక్రమాలను చేపట్టాలన్నారు. ఈ సందర్భంగా మంత్రి చేతుల మీదుగా సిటి స్కాన్ మోడల్ ల్యాబ్, ఎమ్మెల్యే మాధవి చేతుల మీదుగా సైబర్ ఫొరెన్సిక్ ల్యాబ్, ఎమ్మెల్యే అదితి గజపతిరాజు చేతుల మీదుగా మరో రెండు ల్యాబ్‌లను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఛాన్సలర్ ప్రొఫెసర్ జిఎస్ఎన్ రాజు, వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ మహంతి విశ్వవిద్యాలయం అమలు చేస్తొన్న కార్యక్రమాల గురించి వివరించారు. వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన వందలాదిమంది రైతులు ఈ సమ్మెళనంలో పాల్గొని తమ అనుభవాలను పంచుకున్నారు. వివిధ కంపెనీల ప్రతినిధులు పాల్గొని తమ ఉత్పత్తులను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో పలువురు అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా కడగల జన్మదినోత్సవం



**నెల్లిమర్ల, నవంబరు 8, మేజర్ న్యూస్ :** నెల్లిమర్ల మండల టిడిపి మండల అధ్యక్షుడు కడగల ఆనంద్ కుమార్ జన్మదినోత్సవేడుకులు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కొత్తపేట సత్యనారాయణ స్వామి ఆలయంలో 216 మంది దంపతులతో సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలు నిర్వహించారు. రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. అనంతరం 3 వేల మందికి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మెల్యే లోకం నాగమాధవి, ఏపీ మార్కెఫెడ్ చైర్మన్ కర్రోతు బంగార్రాజు, టిడిపి సీనియర్ నాయకులు కంది చంద్రశేఖర్, మహంతి చిన్నంనాయుడు, సువ్వాడ రవిశేఖర్, సువ్వాడ వనజాక్షి, కర్రోతు సత్యనారా యణ, గేదెల రాజారావు, లెంక అప్పలనాయుడు, అట్టాడ శ్రీధర్, పంచాది కిరణ్, జనసేన నాయకులు లోకం ప్రసాద్, చనమల్లు వెంకటరమణ, అంబళ్ల అప్పలనాయుడు, గదల అచ్చింనాయుడు నాలుగు మండలాల కూటమి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరై ఆనంద్ కుమార్‌కి శుభాకాంక్షలు తెలియజేశారు.

## పుణ్య కేంద్రాలుగా అన్నా క్యాంటీన్లు



**విజయనగరం కార్పొరేషన్ నవంబర్ 8: మేజర్ న్యూస్ :** నగరంలో అన్నార్తుల క్షుద్బాధలను తీర్చే పుణ్య కేంద్రాలుగా అన్న క్యాంటీన్లు అలరారుతున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఈ అన్న క్యాంటీన్లు నగరంలో మూడు చెట్ల ఏర్పాటు చేశారు. ఆర్టీసీ కాంప్లెక్స్, గోషాసుపత్రి, నగరపాలక సంస్థ కార్యాలయ సమీపంలో వీటిని ఏర్పాటు చేశారు. వాటి నిర్వహణ బాధ్యతను నగరపాలక సంస్థకు అప్పగించారు. దీంతో కమిషనర్ పల్లి నల్లనయ్య ప్రత్యేక శ్రద్ధ కనపరిచి అన్న క్యాంటీన్ల ఔన్నత్యాన్ని మరింతగా పెంచేదిశగా కృషి చేస్తున్నారు. ప్రతిరోజు ఉదయం అన్న క్యాంటీన్లను సందర్శించడం దినచర్యగా మార్చుకున్నారు. అనునిత్యం వాటిపై పర్యవేక్షణ ఉండే విధంగా చొరవ చూపుతున్నారు. దీంతో పేద ప్రజలకు పట్టెడన్నానే కాదు అల్పాహారాన్ని కూడా పరిశుభ్రతతో అందిస్తున్నారు. అంతేకాదు అన్న క్యాంటీన్లు పరిసరాలు ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉండే విధంగా తీర్చిదిద్దుతున్నారు.. ఎక్కడా లేనివిధంగా భోజనశాలలను విస్తీర్ణం చేయడమే కాకుండా చుట్టూ షెడ్లు నిర్మించి ప్రశాంతంగా భోజనాలు చేసే విధంగా ఏర్పాట్లు చేశారు. అదే విధంగా ప్రతి 15 రోజులకు ఒకసారి వాటర్ ట్యాంకులను శుభ్రపరుస్తున్నారు. తద్వారా పేదలకు శుద్ధ జలం అందుతోంది. ఎప్పటికప్పుడు ఆర్.ఓ వాటర్ ప్లాంట్ సిస్టంలను పర్యవేక్షిస్తున్నారు. వేడివేడి ఆహార పదార్థాలు అందుతున్నాయా లేదా అన్న విషయాలను ప్రజల నుండి అడిగి తెలుసుకుంటున్నారు. ప్రతిరోజు 3 అన్న క్యాంటీన్లలో 1500 మంది వరకు అల్పాహారాన్ని, 1700 మంది వరకు మధ్యాహ్నం భోజనాన్ని, 800 వరకు రాత్రి భోజనాన్ని స్వీకరిస్తున్నారు. మంచి ఆహారంతో పాటు పరిశుభ్రమైన వాతావరణంలో ఇంటి వద్దనే భోజనాలు చేస్తున్నట్లుగా భావిస్తున్నామని పలువురు తమ ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారు.

# ఎస్సీ సెల్ ఆధ్వర్యం లో కోటి సంతకాల సేకరణ

**- ప్రారంభించిన జిల్లా పార్టీ అధ్యక్షులు ధర్మాన కృష్ణదాస్.**

**- ముఖ్యఅతిథిగా హాజరైన యువ నాయకులు**

**: డాక్టర్ ధర్మాన కృష్ణ చైతన్య**



**నరసన్నపేట, నవంబర్ 8, మేజర్‌న్యూస్:** వైఎస్ జగన్మోహన్ రెడ్డి పిలుపు మేరకు జిల్లా పార్టీ అధ్యక్షులు ధర్మాన కృష్ణదాస్ సూచనలు మేరకు యువ నాయకులు డాక్టర్ ధర్మాన కృష్ణ చైతన్య పర్యవేక్షణ తో నియోజకవర్గ ఎస్సీ విభాగం ఆధ్వర్యంలో నరసన్నపేట పట్టణంలోని అంబేద్కర్ జంక్షన్ లో కోటి సంతకాల సేకరణ శిబిరాన్ని జిల్లా పార్టీ అధ్యక్షులు ధర్మాన కృష్ణదాస్ ప్రారంభించారు . ఈ సంతకాల సేకరణ లో భాగంగా రైతులు , వర్తకులు , విద్యార్థులు , యువకులు , మహిళలు, ఆటో డ్రైవర్లు వివిధ ప్రాంతాలు నుంచి వచ్చిన వారు స్వచ్ఛందంగా ప్రభుత్వ మెడికల్ కాలేజీలకు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ కార్యక్రమం లో పాల్గొన్నారు . ఈ కార్యక్రమం లో ఎంపీపీ ఆరంగి మురళీధర్, రాష్ట్ర కార్యదర్శి కరిమి రాజేశ్వరరావు, రాష్ట్ర పొందర కూరకుల విభాగం అధ్యక్షులు రాజపు అప్పన్న, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు ముంజేటి కృష్ణారావు , జిల్లా ఉప అధ్యక్షులు బగ్గు రామక్రిష్ణ మండల అధ్యక్షులు వరుదు వంశీకృష్ణ, కణితి కృష్ణారావు , లుకలాపు రవి , డి.ఎల్.డి.ఎ. చైర్మన్ నక్క తులసి దాస్, రాష్ట్ర రైతు కార్యదర్శి కనపల శేఖర్ రావు, నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు కల్లేపల్లి లక్ష్మణరావు, జిల్లా ఎస్సీ సెల్ ఉప అధ్యక్షులు సతివాడ రామినాయుడు , నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు గురుగుబెల్లి వెంకట రమణి, నియోజకవర్గ రైతు విభాగ అధ్యక్షులు మద్దు కృష్ణారావు నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులు డోల సాయి , నియోజకవర్గ యూత్ అధ్యక్షులు దండి జయప్రకాష్, నియోజకవర్గ ప్రచార కమిటీ అధ్యక్షులు పల్లి కృష్ణారావు నియోజకవర్గ ట్రేడ్ యూనియన్ అధ్యక్షులు యడ్ల రంగారావు , నియోజకవర్గ వాణిజ్య విభాగం అధ్యక్షులు తంగుడు సుబ్రమణ్యం , నియోజకవర్గ వికలాంగుల విభాగం అధ్యక్షులు చల్ల తవిటయ్య , మండల యూత్ అధ్యక్షులు బుద్దల రాజశేఖర్ , మండల బూత్ కమిటీ అధ్యక్షులు బబ్బోది ఈశ్వరరావు,మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు నవిరి పోతయ్య, నాగవంశపు దేవిడ్ , కోరుకొండ శంకర్ , వైస్ ఎంపీపీ పాగోటి రాజారావు, మేజర్ పంచాయతీ సర్పంచ్ బురల్లి శంకర్ , జిల్లా ఎస్సీ సెల్ కార్యదర్శి కోటిపల్లి శ్రీనివాస్ అనుబంధ విభాగాల అధ్యక్షులు , కార్యవర్గ సభ్యులు సర్పంచ్లు ఎంపిటీసీలు తదితరులు పాల్గొన్నారు.

## వరాహలక్ష్మీ నరసింహ దేవాలయం లో ఘనంగా సంకటహర చతుర్దశి

**- అవాంచ నీయ సంఘటన జరగ కుండా భారీ పోలీస్ బందోబస్త్**

**- కార్యక్రమాలు పర్యవేక్షించిన దేవదాయ శాఖ ఇ ఓ వాసుదేవ్**

**- భారీ ఎత్తున అన్నప్రసాద కార్యక్రమం**



**కొత్తూరు, నవంబర్ 08, మేజర్‌న్యూస్:** కొత్తూరు మండలం మహాసింగి గ్రామం సమీపంలో వెలసిన స్వయంభూ వరాహ లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయంలో శనివారం సంకటహర చతుర్దశి కార్యక్రమం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వ హించారు. పలాస వెంకటేశ్వర ఆలయం జరిగిన దుర్ఘటన దృష్టిలో పెట్టుకొని ముందస్తుగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు తలెత్త కుండా ఉండేందుకు సర్కిల్ ఇన్స్పెక్టర్ చింతాడ ప్రసాదరావు ఆధ్వర్యంలో భారీ బందోబస్త్ ఏర్పాటు చేశారు.భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలుగ కుండా కమిటీ నిర్వాహకులు గోగుల ప్రసాద నాయుడు, శెట్టి భానూజీరావు, తదితర సభ్యులు ఏర్పాట్లు చేసి కార్యక్రమ చివరి వరకు పర్యవేక్షించారు. కార్తీక మాసం బహుళ చతుర్దశి పవిత్ర దినం సందర్భంగా ఆలయంలో కమిటీ ఆధ్వర్యంలో పలు కార్యక్రమాలు నిర్వహించారు.ఉదయం ఐదు గంటలకే ప్రారంభమైన సుప్రభాత సేవ పంచామృత అభిషేకం లో భారీ ఎత్తున భక్తులు పాల్గొన్నారు. ఆలయ ప్రాంగణం లోప్రముఖ ఆధ్యాత్మిక ప్రవచన కర్త యాలాల శ్రీనివాసరావు ప్రవచనాలు భక్తులకు ఆకట్టుకొన్నాయి. సాయంత్రం ఏడు గంటలకు హెూమం, లక్ష దీపారాధన కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్య లో పాల్గొన్నారు.ఉదయం నుండి సాయంత్రం వరకు సుమారు రెండు వందల మంది స్వచ్ఛంద సేవకులు తమ సేవలు అందించారు. కార్యక్రమానికి దేవాదాయ శాఖ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ వాసుదేవరావు హాజరై పరిశీలించారు. కార్యక్రమాలు నిర్వహణ పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. ఎటువంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు ట్రాఫిక్ క్రమబద్ధీకరించారు. పోలీస్ చర్యలు వలన ఎటువంటి అసౌకర్యం కలగక పోవడం గమనార్హం. ఆలయ కమిటీ ఏర్పాటు చేసిన అన్నప్రసాద కార్యక్రమానికి సుమారు ఐదు వేల మంది భక్తులు హాజరయ్యారు.

## డాక్టర్ చాపర సుధాకర్ దంపతులకు ఆశీర్వాద సత్కారం

**ఆమదాలవలస, నవంబర్ 8, మేజర్‌న్యూస్:** ఆమదాలవలస పట్టణంలో ధర్మారావు కోటర్స్ లో ఉన్న హౌస్ ఆఫ్ ప్రేయర్ చర్చ్ సంఘ స్థాపన వార్షికోత్సవ సందర్భంగా రెవరెండ్ శామ్యూల్ అరుణ్ కుమార్ అధ్యక్షతలో ఆమదాలవలస పట్టణంలో చిల్డ్రన్ స్పెషలిస్ట్ గా అత్యున్నతమైనటువంటి సేవలు అందించిన డిప్యూటీ జిల్లా వైద్య అధికారిగా, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులుగా గుర్తింపు పొందిన డాక్టర్ చాపర సుధాకర్ దంపతులకు శనివారం రాష్ట్ర ప్రభుత్వం ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ ఎగ్జిక్యూటివ్ మెంబర్ గా ఆశీర్వాదాలు అందించారు. వారి సేవలకు తగినటువంటి గుర్తింపు ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడు ఇచ్చారని కొనియాడారు పట్టణంలో చాపర విజయలక్ష్మి మంచి న్యాయవాదిగా, బార్ కౌన్సిల్ ప్రజలకు సమాజానికి ఎన్నో సేవలు అందించారని ఈ దంపతులను క్రిస్టియన్ మైనార్టీలుగా మా సమాజం గుర్తించి వీరికి ఆశీర్వాద సత్కారం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ సుధాకర్ మాట్లాడుతూ నన్ను నా సేవలను గుర్తించి ఎంత అరుదైనటువంటి గొప్ప అవకాశాన్ని ఇచ్చినటువంటి రాష్ట్ర ప్రభుత్వానికి, ముఖ్యమంత్రికి, స్థానిక ఎమ్మెల్యే కూన రవికుమార్ కి నా కృతజ్ఞతలు తెలియజేశారు.పాస్టర్స్ అందరూ ఆశీర్వాద ప్రార్థన చేశారు. ఈ కార్యక్రమంలో సామ్యూల్ జాన్, డాక్టర్ మనోహర్, జోష్వ స్యాంబాబు. సామ్సన్, అహరోన్ రాజ్, బోర్సో, తదితరులు పాల్గొన్నారు.



## మానవత్వం పరిమళించింది

**- బ్రెయిన్ స్ట్రోక్ బాధిత విద్యార్థికి 'పద్మావతి' ఆసరా**

**నరసన్నపేట, నవంబర్ 8, మేజర్‌న్యూస్:** నరసన్నపేట పట్టణంలోని పద్మావతి విద్యాసంస్థల విద్యార్థులు తమ మానవత్వాన్ని చాటుకున్నారు. పద్మావతి జూనియర్ కళాశాలలో చదువుతున్న కోరాడ సాయి మణికంఠకు ఇటీవల బ్రెయిన్ స్ట్రోక్ కారణంగా శస్త్ర చికిత్స జరిగింది. శస్త్ర చికిత్స అనంతరం అవసరమైన మందులు ఖర్చులు కోసం పద్మావతి విద్యార్థులు, అధ్యాపకులు, యాజమాన్యం ఏర్పాటు చేసుకున్న ఆసరా నిధి నుండి 22000 రూపాయలు కళాశాల డైరెక్టర్ సిహెచ్ దుర్గాప్రసాద్ బాధిత కుటుంబానికి అందజేశారు. తమ కళాశాలలో విద్యార్థులు విద్యార్థి త్వరగా కోలుకోవాలని కోరారు. కళాశాల ప్రతినిధులు శ్రీనివాస్, నాయుడు , రాము పాల్గొన్నారు.






## బాలి యాత్ర ఏర్పాట్లను జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే పరిశీలన



**నరసన్నపేట, నవంబర్ 8, మేజర్‌న్యూస్:** దక్షిణ కాశీగా ప్రసిద్ధి గాంచిన శ్రీముఖలింగేశ్వర బాలియాత్ర అంగరంగ వైభవంగా ఆదివారం నాడు నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమంలో ఏర్పాట్లను జిల్లా కలెక్టర్, అధికారులతో కలిసి ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి పరిశీలించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ యాత్ర ఆదివారం సాయంకాలం మొదలుకొని రాత్రి వరకు కొనసాగుతుందని భక్తులందరికీ సౌకర్యాలు కల్పిస్తున్నామని ప్రతి ఒక్కరు భక్తిశ్రద్ధలతో వచ్చి స్వామివారి బాల్యాత్ర దిగ్విజయం చేయాలని కోరారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా ప్రభుత్వ యంత్రాంగం ఇప్పటికే చర్యలు చేపట్టిందని అన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కళింగ కార్పొరేషన్ ఛైర్మన్ రోణంకి కృష్ణన్నాయుడు, శ్రీకాకుళం ఆర్డీవో, తహశీల్దార్ గారు, ఈవోపీఆర్డి, సి.ఐ శ్రీనివాసరావు, ఎస్.ఐ అశోక్ బాబు, మార్కెట్ కమిటీ ఛైర్మన్ తర్ర బలరాం , స్థానిక సర్పంచ్ తమన్నగారి సతీష్ , దేవ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాలు సందర్శన తప్పనసరి

**- ఎచ్చెర్ల పోలీసు స్టేషన్ తనిఖీ చేసిన**

**: ఎస్పీ కె.వి. మహేశ్వర రెడ్డి**



**శ్రీకాకుళం, నవంబర్ 08, మేజర్‌న్యూస్:** పోలీసు స్టేషన్ పరిధిలోని ప్రతి గ్రామాన్ని పోలీసు సిబ్బంది తరచుగా సందర్శించి వాస్తవిక,భౌగోళిక పరిస్థితులు తెలుసుకుని, గ్రామాలు యొక్క పూర్తి స్థాయి సమాచారం ప్రతి ఒక్కరు దగ్గర ఉండాలని జిల్లా కె.వి. మహేశ్వర రెడ్డి, ఐపీఎస్ గారు స్పష్టం చేశారు.వార్షిక తనిఖీల్లో భాగంగా జిల్లా ఎస్పీ శనివారం ఎచ్చెర్ల పోలీస్ స్టేషన్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా స్టేషన్ పరిధిలో ఉన్న పలు ముఖ్యమైన కేసుల రికార్డులను, దర్యాప్తు, సిబ్బంది పనితీరును సమీక్షించారు. పెండింగ్‌లో ఉన్న కేసులు వేగవంతంగా పరిష్కరించడంలో చురుకుదనం చూపాలని, దర్యాప్తు విధానాలు పారదర్శకంగా ఉండాలని జిల్లా ఎస్పీ సూచించారు. గ్రామాల్లో పోలీసు సిబ్బంది తరచుగా సందర్శించి ఎటువంటి సమస్యలు, తగాదాలు సృష్టించిన వివరాలు ఆరా తీసి,రానున్న స్థానిక ఎన్నికలు దృష్ట్యా పూర్తి స్థాయి సమాచారం తెలుసుకోవాలని అన్నారు. మహిళ భద్రతపై ప్రత్యేక దృష్టి సారించి గ్రామాలు, పాఠశాలలు,కళాశాలల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు.పోలీసు స్టేషన్ నకు వచ్చిన ఫిర్యాదు దారులతో మర్యాద పూర్వకంగా మెలిగి వారి సమస్యలపై సత్వర పరిష్కార చర్యలు చేపట్టాలన్నారు. గంజాయి అక్రమ రవాణాపై ప్రత్యేక దృష్టి పెట్టాలని జిల్లా ఎస్పీ ఆదేశించారు.అలాగే విజిబుల్ పోలీసింగ్,రాత్రి పహారా బలోపేతం చేసి ఆస్తి నేరాలు నియంత్రణకు గస్తీ విధులు పకడ్బందీగా అమలు చేయాలన్నారు.వాహన తనిఖీలు,రోడ్డు ప్రమాదాల నివారణ చర్యలు వంటి అంశాల్లో మరింత సమర్థతతో పనిచేయాలని పలు అంశాలపై జిల్లా ఎస్పీ దిశానిర్దేశం చేశారు. ఈ తనిఖీలో జె ఆర్ పురం ఇన్స్పెక్టర్ సీహ ఎం. అవతారం, ఎచ్చెర్ల ఎస్సై సందీప్ తదితర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వామి దేవాలయం మెట్లకు
# గజ స్తంభానికి ఇత్తడి సేకరణ



**ఆనందపురం, నవంబర్ 8, మేజర్‌న్యూస్:** మండలంలోని గొట్టిపల్లి గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్నశ్రీ హరిహరపుత్ర సమేత అయ్యప్ప స్వామి సహిత మల్లేశ్వర స్వామి దేవాలయం పీఠం నకు శనివారం స్థానిక సర్పంచ్ గంటా జగదీశ్వరరావు ఆధ్వర్యంలో గుడి 18 మెట్లకు, గజ స్థంభమునకు గ్రామంలో ఇత్తడిని సేకరించారు. పండితులు సూచన మేరకు గొట్టి పల్లి పంచాయతీతో పాటు చుట్టుపక్కల గ్రామాల్లో దేవాలయం 18 మెట్లకు, గజ స్థంభమునకు ఇత్తడిని సేకరిస్తున్నట్లు అయ్యప్ప స్వామి దేవాలయం కమిటీ సభ్యులు పేర్కొన్నారు. అలాగే నిర్మాణంలో ఉన్న ఈ కోవెలకు వస్తు రూపంలో గాని ధన రూపంలో గాని ఎవరైనా విరాళం ఇవ్వవచ్చునని గొట్టిపల్లి అయ్యప్ప స్వామి దేవాలయ కమిటీ సభ్యులు తెలియజేశారు.

## గీతం స్మార్ట్ ఐడియాథాన్ 2025 పోటీలు

**విశాఖ ఎడ్యుకేషన్, నవంబర్ 8, మేజర్‌న్యూస్:** గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం వెంచర్ డెవలప్‌మెంట్ సెంటర్ (విడిసి) ఆధ్వర్యంలో జాతీయ స్థాయిలో నూతన ఆలోచనలను ప్రోత్సహించడానికి "స్మార్ట్ ఐడియాథాన్-2025" పేరిట పోటీలను ఈ ఏడాది డిసెంబర్ 12వ తేదీన నిర్వహిస్తున్నట్లు గీతం విడిసి కోచ్ వికాస్ తెలియజేసారు. "స్మార్ట్ ఐడియాథాన్-2025" పోటీలకు అమెరికాలోని నార్త్ ఈస్టర్న్ యూనివర్సిటీ సెంటర్ ఎంటర్ ప్రెన్యూర్ షిప్ ఎడ్యుకేషన్ మరియు సెంటర్ ఫర్ ఎమర్జింగ్ మార్కెట్ నార్త్ ఈస్టర్న్ యూనివర్సిటీ సహకారం అందిస్తున్నాయని తెలిపారు. దేశంలోని విద్యార్థులలో స్టార్టప్ ఆలోచనలను ప్రోత్సహించడానికి వీలుగా ఈ పోటీలను నిర్వహిస్తున్నామని వెల్లడిరచారు. ఈ స్మార్ట్ ఐడియాథాన్ పోటీలలో పాల్గొనే జట్లు ఆహారం, వ్యవసాయం, హరిత, సాంకేతిక పరిజ్ఞానం, వ్యర్థాల నిర్వహణ, ఆరోగ్య సంబంధ సాంకేతిక పరిజ్ఞానం, నీటి వనరుల నిర్వహణ వంటి అంశాల పై నూతన ఆవిష్కరణలను స్టార్టప్‌లుగా మలచడానికి తమ ప్రాజెక్టులతో పోటీలలో పాల్గొన్న వచ్చునని సూచించారు. గీతం విద్యార్థులే కాకుండా దేశంలోని ఏ ప్రాంతంలోని యువత లేదా విద్యార్థి బృందాలు ఐనా ఈ పోటీలలో పాల్గొనవచ్చునని తెలియజేశారు. ఎంపికైన జట్లును అమెరికాలోని బోస్టన్ లో జరిగే పోటీలలో పాల్గొనేందుకు అవసరమైన ఆర్థిక సహాయం అందిస్తామని అలాగే అమెరికాలోని నార్త్ ఈస్టర్న్ యూనివర్సిటీ లో జరిగే శిక్షణ కార్యక్రమంలో పాల్గొనే అవకాశం కల్పిస్తామన్నారు. ఈ ఏడాది పోటీలలో సోషల్ ఇన్వేటర్స్ మరియు ఉమెన్ ఎంట్రప్రెన్యూర్ విభాగాలను ప్రోత్సహించాలని నిర్ణయించినట్లు ఆయన తెలిపారు. ఆసక్తి గల విద్యార్థులు పోటీలలో పాల్గొనదానికి నవంబర్ 11వ తేదీలోగా తమ ఆలోచనలకు సంబంధిచిన వివరాలను, తమ ఆలోచనలను ముందుగా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు. పూర్తి సమాచారం కోసం గీతం విడిసి వెబ్‌సైట్‌ను పరిశీలించాల్సిందిగా సూచించారు.

## ముగిసిన ఇండియన్ హార్ట్ రిథమ్ సొసైటీ వార్షిక జాతీయ సదస్సు
**- ఆహ్వానించిన మెడి కవర్ వైద్యులు**

**ఆరిలోవ, నవంబర్ 8, మేజర్‌న్యూస్:** విశాఖపట్నం లో ఇండియన్ హార్ట్ రిథమ్ సొసైటీ వార్షిక జాతీయ సదస్సు అక్టోబర్ 31 నుంచి నవంబర్ 2 వరకువిజయవంతంగా మూడు రోజులపాటు నిర్వహించారు. ఈ సదస్సులో దేశ, విదేశాల ప్రముఖ హృదయ నిపుణులు, పరిశోధకులు, వైద్యులు పాల్గొన్నారు. విశాఖపట్నం మెడి కవర్ హాస్పిటల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ డాక్టర్ అల్లంసెట్టి సురేష్ మాట్లాడుతూ ఈ ప్రతిష్టాత్మక సదస్సును విశాఖపట్నంలో ఆతిథ్యం ఇవ్వడం మా గౌరవంగా భావిస్తున్నాము అన్నారు. హైదరాబాద్ ఆర్గనైజింగ్ ఛైర్మన్ డాక్టర్ సి. నరసింహన్, హెడ్ ఆఫ్ ఎలెక్ట్రోఫిజియాలజీ, ఈ ఐ జి హాస్పటల్,ఇహర్స్ అధ్యక్షుడు డాక్టర్ అజయ్ నాయిక్, డైరెక్టర్ ఆఫ్ ఎలెక్ట్రోఫిజియాలజీ, సిమ్స్ హాస్పిటల్, అహ్మదాబాద్ మాట్లాడుతూ ఈ సదస్సు నెట్‌వర్కింగ్, ఆలోచనల మార్పిడి, మరియు జ్ఞాన పంచుకోవడానికి అద్భుత వేదికగా నిలిచింది. ఇహర్స్ లక్ష్యం అయిన ఎలెక్ట్రోఫిజియాలజీ రంగంలో విద్యా అభివృద్ధి, మెంటార్‌షిప్ మరియు చికిత్సా ప్రమాణాల మెరుగుదల దిశగా ఇది కీలకమైన అడుగుగా నిలిచింది అని అన్నారు. ఈ సదస్సులో 305 మంది ప్రతినిధులు పాల్గొన్నారు. ఫ్యాకల్టీగా భారతదేశం, అమెరికా, తైవాన్, యూకే, ఆస్ట్రేలియా, శ్రీలంక దేశాల నుండి సీనియర్ ఎలెక్ట్రోఫిజియాలజిస్టులు పాల్గొన్నారు. ఇహ్రస్కాన్ 2025 సదస్సు దేశవ్యాప్తంగా హృదయ రిథమ్ నిపుణుల మధ్య సహకారం, పరిశోధన, వైద్య సేవల ప్రమాణాల పెంపునకు దోహదపడిందని నిర్వాహకులు తెలిపారు.

# పద్మనాభం తహశీల్దార్ పనితీరు తో మారిన రూపురేఖలు

> అతి తక్కువ సమయంలో మండలాన్ని అభివృద్ధి చేసి చూపించిన తహశీల్దార్
> జిల్లాలోనే మొట్టమొదటి ఎంఎస్ఎమ్ఈ పార్క్ తెచ్చిన ఘనత
> ఎటువంటి అవకతవకలు లేకుండా మండలంలో రీ సర్వే

**పద్మనాభం, నవంబర్ 07, మేజర్‌న్యూస్:** విశాఖ జిల్లా పద్మనాభం మండలంలో అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్న విషయం తెలిసినదే. ఇటువంటి మండలానికి 2024వ సంవత్సరంలో బాధ్యతలు స్వీకరించిన ప్రస్తుత తహశీల్దార్ కాకర ఆనందరావు మండల అభివృద్ధి బాధ్యతను తన భుజాలపై వేసుకున్నారు. అభివృద్ధికి నోచుకుని ఈ పద్మనాభం మండలం అంటే అందరికీ చిన్న చూపే అయినప్పటికీ అతి తక్కువ సమయంలో అందరి చూపు పద్మనాభం మండలం పై పడేలా చేసి చూపించారు.



**అతి తక్కువ సమయంలో మండలాన్ని అభివృద్ధి చేసి చూపించిన తహశీల్దార్**

పద్మనాభం మండల తహశీల్దారుగా బాధ్యతలు స్వీకరించిన అతి తక్కువ సమయంలో మండలాన్ని అభివృద్ధి పథంలో నడిపించిన తహశీల్దారుగా అందరి మన్ననలను పొందారు. గతంలో పనిచేసిన తహశీల్దార్లు కేవలం వచ్చామా వెళ్ళామా అనే దానికే పరిమితమై కాలయాపన సాగించారని, కానీ ప్రస్తుతం ఉన్న తహశీల్దార్ కాకర



ఆనందరావు గతంలో పనిచేసిన తహశీల్దారులు అందరికీ భిన్నంగా పనిచేసి చూపించారని మండల ప్రజలు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఇంత తక్కువ సమయంలో మండలాన్ని అభివృద్ధి చేసి చూపించిన తహశీల్దార్ ని చూడటం ఇదే మొదటిసారి అని పద్మనాభం మండల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

**జిల్లాలోనే మొట్టమొదటి ఎంఎస్ఎంఈ పార్క్ మండలానికి తీసుకొచ్చిన తహశీల్దారు**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతీ మండలంలో ఎంఎస్ఎంఈ పార్కులు ఏర్పాటు చేసి, మండలంలో ఉన్న ఎంతోమంది నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించాలని, ఎంతోమంది యువకులను పారిశ్రామికవేత్తలుగా మార్చాలనే ముఖ్య ఉద్దేశంతో తలపెట్టిన ఈ గొప్ప కార్యక్రమాన్ని పద్మనాభం మండల ప్రజలకు కూడా అందించాలనే మంచి ఉద్దేశ్యంతో కృషిచేసి విశాఖపట్నం జిల్లాలో మొట్టమొదటి ఎంఎస్ఎంఈ పార్క్ పద్మనాభం మండలంలో వచ్చేలా కృషి చేశారు. ఎంఎస్ఎంఈ పార్క్ ద్వారా పద్మనాభం మండలంలో ఎన్నో పరిశ్రమలు వస్తాయని, తద్వారా మండలంలో ఉన్న పేదరికాన్ని తగ్గించవచ్చని, మండలంలో ఉన్న భూముల విలువ కూడా పెంచవచ్చనే గొప్ప ఆలోచనతో ఈ ఎంఎస్ఎంఈ పార్క్ తీసుకురావడానికి ముఖ్య కారణమని ఆయన తెలిపారు.ఎంఎస్ఎంఈ పార్కు తీసుకురావడమే కాకుండా దాని యొక్క నిర్మాణ పనులను కూడా ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ, పనులు త్వరతగతిన పూర్తయ్యేలా చూస్తున్నారు. అంతేకాకుండా పద్మనాభం మండలంలో ఎంఎస్ఎంఈ పార్క్ ఒకటే కాకుండా సోలార్ పార్క్, సిఆర్ఎఫ్ బెటాలియన్ మొదలగు సంస్థలు మండలంలో రావడానికి పావులు కదుపుతున్నారు.

**తహశీల్దార్ కార్యాలయంలో లంచం అనే మాట వినిపించకుండా చేసిన తహశీల్దార్**

రెవెన్యూ కార్యాలయాలలో లంచం ఇవ్వనిదే ఏ పని జరగదని అందరికీ తెలిసిన విషయమే. అలాంటిది పద్మనాభం తహశీల్దార్ కార్యాలయంలో అతి తక్కువ సమయంలో లంచం అనే మాట వినిపించకుండా చేసి చూపించారు. లంచాలు ఇచ్చి పనులు చేయించుకునే బ్రోకర్ లను తహశీల్దార్ కార్యాలయం గేట్ లోపలకి కూడా రాకుండా చేశారు. మరీ ముఖ్యంగా గ్రామస్థాయిలో పనిచేస్తున్న రెవెన్యూ అధికారులు కూడా లంచాలు తీసుకునే పరిస్థితి లేకుండా చేశారు. లంచాలు తీసుకోకూడదని ఆదేశాలు జారీ చేసినప్పటికీ కొంతమంది రెవెన్యూ అధికారులు మాట వినటం లేదని తెలిసి వారిపై ప్రత్యేకమైన నిఘా ఏర్పాటు చేశారు. క్రింది స్థాయి నుంచి పై స్థాయి వరకు ఏ రెవెన్యూ అధికారి కూడా లంచం తీసుకోవాలంటే భయపడే పరిస్థితిని తీసుకువచ్చారు.

**ఎటువంటి అవకతవకలు లేకుండా మండలంలో రీ సర్వే**

పద్మనాభం మండలంలో ఉన్నటువంటి ముఖ్యమైన సమస్యలలో రెవెన్యూ సమస్యలు ఒకటి. ఎంతో కాలం నుండి పరిష్కారంకి నోచుకోని భూముల తగాదాలను రీ సర్వే ద్వారా పరిష్కారం చేసి చూపించారు. మండలంలో కొన్ని తలనొప్పి రెవిన్యూ గ్రామాలలో రీ సర్వే ఎలా నిర్వహించాలో తెలియని పరిస్థితి గ్రామస్థాయి రెవిన్యూ అధికారులకు వచ్చిన సమయంలో, చాలా చాకచక్యంగా వ్యవహరించి అటువంటి సమస్యల నుండి పరిష్కారం చేసి చూపించారు. మరీ ముఖ్యంగా లంచాలకు తావు లేకుండా గ్రామాలలో ఉన్న ప్రజల మన్ననలను పొందే విధంగా రీ సర్వే చేసి చూపించారు. ఇటువంటి నిజాయితీగల తహశీల్దార్ పద్మనాభం మండలానికి రావటం ఎంతో శుభ పరిణామం అని మండల ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

# నేవీ గూఢచర్యం కేసులో సంచలన తీర్పు..!!

**(క్రైం బ్యూరో : మేజర్ న్యూస్)**

విశాఖపట్నం నేవీ గూఢచర్యం కేసులో ఆంధ్రప్రదేశ్‌లోని విశాఖపట్నంలోని జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఏ) ప్రత్యేక కోర్టు మరో ఇద్దరిని దోషులుగా నిర్ధారించి శిక్ష విధించిందని నవంబర్ 7 శుక్రవారం తెలిపింది. విశాఖపట్నం జిల్లా (ఆంధ్రప్రదేశ్)కి చెందిన కలవలపల్లి కొండ బాబు, కాంగ్రా జిల్లా (హిమాచల్ ప్రదేశ్)కి చెందిన అవియాంష్ సోమల్ లకు చట్టవిరుద్ధ కార్యకలాపాల చట్టంలోని సెక్షన్ 18, అధికారిక రహస్యాల చట్టంలోని సెక్షన్ 3 కింద కోర్టు ఐదు సంవత్సరాల పది నెలల సాధారణ జైలు శిక్ష విధించింది. ఇద్దరికీ ఒక్కొక్కరికి రూ. 5,000 జరిమానా కూడా విధించబడింది. జరిమానా చెల్లించని పక్షంలో, వారు అదనంగా ఒక సంవత్సరం సాధారణ జైలు శిక్ష అనుభవించాల్సి ఉంటుందని ఎన్ఐఏ ఒక ప్రకటనలో తెలిపింది. "దీనితో, భారతీయ నావికా స్థావరాలకు సంబంధించిన సున్నితమైన సమాచారాన్ని పంచుకున్న కేసులో ఇప్పటివరకు మొత్తం ఆరుగురు నిందితులను దోషులుగా నిర్ధారించి శిక్ష విధించారు.

ఎన్ఐఏ ప్రకారం, ఇద్దరు వ్యక్తులను డిసెంబర్ 2019లో వరుసగా ముంబై (మహారాష్ట్ర) , కార్వార్ (కర్ణాటక) నుండి అరెస్టు చేశారు. వారు సోషల్ మీడియా, మెసేజింగ్ ప్లాట్‌ఫామ్‌ల ద్వారా విదేశీ నిఘా కార్యకర్తలతో సంప్రదింపులు జరిపారని , భారత రక్షణ సంస్థలకు సంబంధించిన సున్నితమైన వివరాలను పంచుకున్నారని దర్యాప్తులో తేలింది. ఈ ఇద్దరు వ్యక్తులు మొదట ఫేస్‌బుక్ ద్వారా కార్యకర్తలతో సంబంధాలు ఏర్పరచుకున్నారని, ఆ తర్వాత సమాచారం కోసం ద్రవ్య ప్రయోజనాలను పొందారని ఏజెన్సీ తెలిపింది. ఈ లావాదేవీలు మధ్యవర్తుల ద్వారా జమ అయ్యాయని ఆరోపణలు ఉన్నాయి ఎ. అబ్దుల్ రెహమాన్, హరూన్ లక్డావాలా, షైస్తా ఖైజర్ , ఇమ్రాన్ గిటేలి - ఈ సంవత్సరం ప్రారంభంలో దోషులుగా నిర్ధారించబడ్డారు. ఈ నలుగురు మధ్యవర్తులు ఆరోపించిన గూఢచర్య నెట్‌వర్క్‌లో భాగంగా నిందితుల ఖాతాల్లోకి వివిధ మొత్తాలను జమ చేశారు. డిసెంబర్ 2019లో ఆంధ్రప్రదేశ్ ఇంటెలిజెన్స్ డిపార్ట్‌మెంట్ యొక్క కౌంటర్-ఇంటెలిజెన్స్ పోలీస్ స్టేషన్ నుండి కేసును స్వాధీనం చేసుకుంది. ఇప్పటివరకు మొత్తం 15 మంది నిందితులను అరెస్టు చేశారు. ఏజెన్సీ జూన్ 2020లో 14 మంది నిందితులపై చార్జిషీట్‌ను మరియు మార్చి 2021లో మరొక వ్యక్తిపై అనుబంధ చార్జిషీట్‌ను దాఖలు చేసింది. మిగిలిన నిందితులపై తదుపరి దర్యాప్తు విచారణ కొనసాగుతోంది.




# 10 కేజీల గంజాయి స్వాధీనం వ్యక్తి అరెస్ట్



**నర్సీపట్నం, నవంబర్ 8, మేజర్‌న్యూస్:** శనివారం ఉదయం నర్సీపట్నం డిఎస్పి పి. శ్రీనివాసరావు ఆదేశాల మేరకు, నర్సీపట్నం రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీమతి రేవతమ్మ గారి పర్యవేక్షణలో, గొలుగొండ ఎస్సై రామారావు కు.అందిన ఖచ్చితమైన సమాచారంపై చర్యలు చేపట్టారు. గొలుగొండ మండలం, చిన్నయ్యపాలెం గ్రామం చివర కేడీపేట వైపు నుండి ఒక నంబరు లేని బైక్‌పై వస్తున్న వ్యక్తిని పోలీసులు మాటువేసి పట్టుకున్నారు. ఆ వ్యక్తి వద్ద 10 కేజీల గంజాయి, ఒక హెూండా షైన్ బైక్ మరియు ఒక వివో మొబైల్ ఫోన్ స్వాధీనం చేసుకున్నారు. పట్టుబడిన వ్యక్తి పేరు ఆకాశ్ బౌరావ్ గోరే (వయసు 26 సంవత్సరాలు), సోలాపూర్ జిల్లా, మహారాష్ట్ర రాష్ట్రానికి చెందినవాడు. ఇతను అల్లూరి సీతారామరాజు జిల్లా పరిధిలోని గంజాయి ప్రాంతాల నుండి తక్కువ ధరకే గంజాయిని కొనుగోలు చేసి, సోలాపూర్ ప్రాంతంలో ప్యాకెట్లు రూపంలో ఎక్కువ ధరకు విక్రయించేవాడు అని పోలీసులు తెలిపారు. శనివారం ఉదయం గంజాయి రవాణా చేస్తున్న వ్యక్తిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు పంపడం జరిగింది. ఎవరైనా గంజాయిని కొనుగోలు చేసినా, విక్రయించినా లేదా రవాణా చేసినా. ఎన్ డి పి ఎస్ చట్టం ప్రకారం కఠిన చర్యలు తీసుకోబడతాయి అని. అంతేకాకుండా, అటువంటి వ్యక్తులపై పీడీ చట్టం కూడా అమలు చేయబడుతుందని పోలీసులు హెచ్చరించారు.

## సేవా కార్యక్రమాల్లో ముందుండాలి

**- డిఆర్ఓ వై. సత్యనారాయణరావు**

**- అనకాపల్లిలో రెడ్‌క్రాస్ కొత్త జిల్లా కమిటీ ఏర్పాటు**




**అనకాపల్లి ప్రతినిధి, నవంబర్ 8, మేజర్‌న్యూస్:** ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ అనకాపల్లి జిల్లా కమిటీ వార్షిక సర్వ సభ్య సమావేశం శనివారం సాయంత్రం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జరిగింది. ఈ సమావేశంలో విశాఖపట్నం జిల్లా రెడ్‌క్రాస్ శాఖ చైర్మన్ సి. బాలసతీష్ ఆధ్వర్యంలో కొత్త కమిటీని ఏర్పాటు చేశారు. జిల్లా రెవెన్యూ అధికారి వై సత్యనారాయణ రావు సమక్షంలో నిర్వహించారు. అనకాపల్లి జిల్లా రెడ్‌క్రాస్ చైర్మన్‌గా డాక్టర్ గ్రంధి శేషు కుమార్, వైస్ చైర్మన్‌గా పి. సురేశ్వర్‌రావు, ట్రెజరర్‌గా పి. కృష్ణం రాజు ఎన్నికయ్యారు.సమావేశంలో గత సంవత్సరంలో చేపట్టిన రక్తదాన శిబిరాలు, ఆరోగ్య శిబిరాలు, విపత్తు సహాయక చర్యలు, యువ రెడ్‌క్రాస్ కార్యకలాపాలపై సమీక్ష నిర్వహించబడింది. రాబోయే సంవత్సరానికి ప్రణాళికలు, సేవా కార్యక్రమాల విస్తరణపై చర్చ జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి వై. సత్యనారాయణరావు మాట్లాడుతూ, రెడ్‌క్రాస్ సమాజానికి అండగా నిలిచే సేవా సంస్థ అని, అత్యవసర పరిస్థితుల్లో ప్రజలకు అవసరమైన సాయాన్ని అందించడం ప్రతి సభ్యుడి బాధ్యతగా ప్రజా సేవలో నిబద్ధతతో పనిచేయాలని అన్నారు. కార్యక్రమంలో రెడ్‌క్రాస్ సభ్యులు, వైద్యులు, స్వచ్ఛంద కార్యకర్తలు పాల్గొన్నారు.

## గల్లి నుంచి ఢిల్లీ వరకు చేరేవరకు మా ఉద్యమం ఆగదు

**- మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్**



**రావికమతం, నవంబర్ 8, మేజర్‌న్యూస్:** నిరుపేదలకు ప్రభుత్వ వైద్యం దూరం కాకూడదని గల్లి నుంచి ఢిల్లీ వరకు తాము ఉద్యమం సాగిస్తామని మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్ స్పష్టం చేశారు. మండల కేంద్రంలో శనివారం వైయస్సార్సీపీ ఆధ్వర్యంలో నిర్వహించిన కోటి సంతకాల సేకరణ బహిరంగ సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగ మాట్లాడుతూ రెక్క ఆడితే గాని డొక్కాడని నిరుపేదలు అనారోగ్యానికి గురైతే తనువు చాలిస్తున్న రని గుర్తించిన స్వర్గీయ రాజశేఖర్ రెడ్డి ఆరోగ్యశ్రీ పథకం ప్రవేశపెట్టిన విషయం తెలిసిందే అన్నారు. గ్రామీణ ప్రాంతం ప్రజలకు మరింత దగ్గర చేయాలని, తెలివైన నిరుపేద విద్యార్థులకు వైద్య విద్య అందించాలని లక్ష్యంతో తమ నాయకుడు జగన్మోహన్ రెడ్డి రాష్ట్రంలో 17 వైద్య కళాశాలలు మంజూరు చేయించి నిర్మాణం సాగిస్తూ పేదలకు అంకితం చేసే సమయంలో జగన్మోహన్ రెడ్డి అనూహ్యంగా ముఖ్య మంత్రి పదవి అనూహ్యంగా కోల్పోయారన్నారు. అధికారంలోకి వచ్చిన చంద్రబాబు నాయుడు పిపిపి పద్ధతిలో వైద్య కళాశాలలు ను పారిశ్రామిక వేత్తలకు కట్టబెట్టి ప్రభుత్వ వైద్యాన్ని పేదలకు దూరం చేయాలని కుట్ర పన్నారని ఆరోపించారు. దీనిని వ్యతిరేకిస్తూ తమ పార్టీ చేపట్టిన కోటి సంతకాల ఉద్యమానికి ప్రజలందరూ సహకరించాలని కోరారు.అనంతరం పెద్ద సంఖ్యలో వైఎస్ఆర్సిపి కార్యకర్తలు వైద్య కళాశాల ప్రైవేటీ కరణకు నిరసనగా సంతకాలు చేసారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పైలా రాజు, ముక్కా మహాలక్ష్మి నాయుడు, కంచి. పాటి జగన్నాధరావు, తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీల్లో ముమ్మరంగా పారిశుద్ధ్య పనులు

**- సెలవు దినం కూడా విధులు నిర్వహించిన మోసయ్యపేట సెక్రెటరీ శ్రీనివాసరావు**

**- అభినందించిన పంచాయతీ ప్రజలు**

**అచ్యుతాపురం, నవంబర్ 8, మేజర్‌న్యూస్:** మండలములో మునయ్యపేట పంచాయితీలో గల శ్రీరామ్ నగర్ లో రేషన్ డీలర్ ఇంటిదగ్గర ఎప్పటినుంచో డ్రైనేజ్ కాలవలు నిండిపోయి ఉన్నాయని మోసయ్యపేట పంచాయితీ గ్రామ సర్పంచ్ పంచదారల పైడ్రాజు పుత్రె శ్రీనివాసరావు పంచాయతీ సెక్రెటరీ శ్రీనివాసరావుకు ఈ డ్రైనేజీల విషయంపై తెలియపరచగా వెంటనే స్పందించి శనివారం ఉదయం నుంచి సెక్రటరీ శ్రీనివాసరావు పారిశుద్ధ్య కార్మికులచే ఉదయం 8 గంటల నుంచి కాలువలను శుభ్రం చేయించారు దీంతో గ్రామ ప్రజలు సెలవు దినము కూడా సెక్రెటరీ వచ్చి విధులు నిర్వహించడంపై హర్షం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు ఓటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## జెడి పేటలో డిజిటల్ లైబ్రరీ ప్రారంభించిన

**: ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి**



**వి మాడుగుల, నవంబర్ 8, మేజర్‌న్యూస్:** మాడుగుల మండలం జేడీ పేట గ్రామంలో డిజిటల్ లైబ్రరీ ప్రారంభించారు శ్రీ గోస మాంబ వ్యవసాయ ఉత్పత్తిదారుల కంపెనీ సీఈవో వడ్డీ రాజ్ కుమారు ఆధ్వర్యంలో ఈ ప్రాంత విద్యార్థులకు డిజిటల్ లైబ్రరీ ఎంతో ఉపయోగపడుతుందని సీఈవో రాజకుమార్ అన్నారు బ్యాచిలవేజ గా కంప్యూటర్ ట్రెనింగ్ ఇస్తామని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పుప్పాల అప్పలరాజు మండల టిడిపి పార్టీ అధ్యక్షులు నందారపు సన్యాసిరావు కింతలి కోపరేటివ్ అధ్యక్షులు ఉండూరు దేముడు కంపెనీ డైరెక్టర్లు నాయకులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## రిషికొండను అంతర్జాతీయ అంబేద్కర్ విజ్ఞాన కేంద్రంగా మార్చండి

**- అంబేద్కర్ ఆశయ సాధన సంఘం మండల అధ్యక్షులు కాటపల్లి అప్పారావు డిమాండ్**



**దేవరాపల్లి, నవంబరు 8, మేజర్‌న్యూస్:** విశాఖపట్నం రిషికొండ భవన సముదాయాన్ని అంతర్జాతీయ అంబేద్కర్ విజ్ఞాన కేంద్రంగా మార్చాలని అంబేద్కర్ ఆశయ సాధన సంఘం మండల అధ్యక్షులు కాటపల్లి అప్పారావు ప్రభుత్వాన్ని కోరారు. శనివారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ 13,542 చదరపు మీటర్ల విస్తీర్ణంలో రూ.451.67 కోట్ల ప్రజా ధనంతో నిర్మితమైన ఈ భవంతిని ఎలా వినియోగించాలి? అంటూ ప్రభుత్వం ప్రజాభిప్రాయాన్ని కోరిందని, అందువల్ల రిషి కొండను అంబేద్కర్ అంతర్జాతీయ స్మారక కేంద్రంగా మార్చి విద్య, వైజ్ఞానిక, శాస్త్ర, సాంకేతిక, సాంస్కృతిక రంగాలతో పాటు భారతీయ సంస్కృతి, భారతీయ ప్రాచీన, ఆధునిక చరిత్ర, రాజ్యాంగ ఆవశ్యకత ఇత్యాది అన్ని అంశాలతో కూడిన ప్రపంచ స్థాయి వైజ్ఞానిక కళాఖండంగా రూపొందించాల్సిన అవసరం ఉందని, దీంతో రిషికొండ ఒక అద్భుతమైన పర్యాటక కేంద్రంగానూ, విశాఖ నగరానికి వన్నె తెస్తుందని అభిప్రాయపడ్డారు. ఈ భవంతికి అంబేద్కర్ నామధేయంతో మోక్షం లభిస్తుందని కాటపల్లి స్పష్టం చేశారు. ఈమేరకు ముఖ్యమంత్రి చంద్రబాబును దళిత సంఘాలు కలిసి ఒక నివేదికను ఇవ్వనున్నట్లు అప్పారావు తెలిపారు.

## ముఖ్యమంత్రివర్యులు కలిసిన రాష్ట్ర రహదారుల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్

**: ప్రగడ నాగేశ్వరరావు**



**అచ్యుతాపురం, నవంబర్ 8, మేజర్‌న్యూస్:** మంగళగిరి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు మరియు తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు గౌరవనీయులు నారా చంద్రబాబునాయుడుని రాష్ట్ర రహదారుల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ మరియు ఎలమంచిలి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ ప్రగడ నాగేశ్వరరావు మర్యాదపూర్వకంగా కలిసి, ఎలమంచిలి నియోజకవర్గ సమస్యలను వివరిస్తూ నియోజవర్గ అభివృద్ధికి మరిన్ని నిధులు కేటాయించాలని, స్థానిక పారిశ్రామిక అభివృద్ధి మండలి ఎస్సీ జడ్ ( ఎస్సీ జడ్)నందు స్థానికులకు ఉపాధి అవకాశాల కల్పన కోసం ప్రత్యేక శ్రద్ధ చూపాలని కోరడం జరిగింది.




## జన జాతీయ గౌరవ దివస్ సందర్భంగా ఐటీడీఏ స్థాయి క్రీడా పోటీలు



**సీతంపేట నవంబర్ 8 మేజర్ న్యూస్ :** సీతంపేట ఐటిడిఏ పరిధిలోని గిరిజన సంక్షేమ పాఠశాలల విద్యార్థులకు శనివారం ఐటీడీఏ జిల్లాస్థాయి గేమ్స్ అండ్ స్పోర్ట్స్ నిర్వహించడం జరిగింది. ఈ క్రీడలలో సీతంపేట ఐటిడిఏ పరిధిలో గల మూడు క్లస్టర్ నుంచి గిరిజన ఆశ్రమ,సంక్షేమ పాఠశాలలో నుండి సుమారుగా 150 మంది విద్యార్థిని విద్యార్థులు జిల్లా స్థాయి క్రీడలకు హాజరయ్యారు. కబడ్డీ, వాలీబాల్, ఆర్చరీ, జావెలిన్ త్రో విభాగాల్లో పోటీలు జరిగాయి. ఈ పోటీల్లో ప్రథమ ద్వితీయ స్థానాలు సాధించిన విద్యార్థిని విద్యార్థులను విశాఖపట్నంలో జరుగు రాష్ట్రస్థాయి వాలీబాల్, కబడ్డీ పోటీలలో పాల్గొంటారు. ఈ కార్యక్రమంలో సీతంపేట ఐటిడిఏ స్పోర్ట్స్ ఇంచార్జ్ జాకబ్ పాల్గొన్నారు.

## నీలయామ్మ వలస జలపాతాలను పరిశీలించిన కలెక్టర్





**పాచిపెంట, నవంబర్ 8, మేజర్ న్యూస్ :** ప్రకృతి పర్యాటకులకు కొత్త గమ్యస్థానం నీలయామ్మ వలస జలపాతం అని పార్వతిపురం మన్యం జిల్లా కలెక్టర్ డా. ఎన్.ప్రభాకర రెడ్డి పేర్కొన్నారు. పాచిపెంట మండలంలో ఉన్న సుందరమైన నీలయామ్మ వలస జలపాతం పర్యాటకులను విశేషంగా ఆకర్షిస్తోందన్నారు. దట్టమైన అటవీ ప్రాంతంలో, కొండల నడుమ నెలకొని ఉన్న ఈ జలపాతం, ప్రకృతి అందాలను ఆస్వాదించే వారికి ఒక ప్రశాంతమైన వాతావరణాన్ని అందిస్తుందని చెప్పారు. జిల్లా పర్యటనలో భాగంగా పాచిపెంట మండలం నీలయామ్మ వలస జలపాతాన్ని శనివారం జిల్లా కలెక్టర్ సందర్శించారు. అక్కడ జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించిన ఆయన యువతకు, అధికారులకు పలు సూచనలు చేశారు. ప్రకృతి పర్యటకులు, సాహస యాత్రికులు, ఛాయాగ్రహకులు నీలయామ్మ వలస జలపాతాన్ని సందర్శించి, ఇక్కడి ప్రశాంతమైన వాతావరణాన్ని అనుభూతి చెందుతారని తెలిపారు. ఇంతటి ప్రకృతి సహజ సిద్ధమైన జలపాతానికి పర్యాటకులు విశేషంగా వచ్చేలా అన్ని మౌలిక వసతులు కల్పించాలన్నారు. ఇక్కడికి విచ్చేసే సందర్శకులు ఈ ప్రదేశం యొక్క సహజత్వాన్ని కాపాడేలా చూడాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని యువతకు సూచించారు. అనంతరం పిల్లల కొరకు రాళ్ళతో ఏర్పాటుచేసిన స్విమ్మింగ్ పూల్ ను పరిశీలించి దాన్ని శుభ్రపరిచే కార్యక్రమంలో యువత, అధికారులతో కలిసి కలెక్టర్ పాల్గొన్నారు.

## నేడు శ్రీ సత్య సాయి టాలెంట్ హంట్ పరీక్ష

**పాలకొండ, మేజర్ న్యూస్ :** పదవ తరగతి ప్రభుత్వ పాఠశాలల్లో ప్రతిభ కనబరుస్తున్న మొదటి ముగ్గురు విద్యార్థులకు సరదా చదువులు అనే సంస్థ ద్వారా శ్రీ సత్యసాయి టాలెంట్ హాంట్ పాలకొండ వీరఘట్టం రేగిడి అమదాలవలస, బూర్జ, వంగర మండలాల ఉన్నత పాఠశాలల లో ఉత్తమ ప్రతిభ కనబరుస్తున్న విద్యార్థులకు సరదా చదువులు అనే సంస్థ ద్వారా శ్రీ సత్య సాయి టాలెంట్ హంట్ పరీక్ష నిర్వహిస్తున్నట్లు నిర్వహకులు తెలిపారు. నవంబర్ 9వ తారీకు ఆదివారం ఉదయము 9:30 కు గవర్నమెంట్ హై స్కూల్ పాలకొండ నందు జరుగుతుంది కావున విద్యార్థులంతా హాజరై తమ ప్రతిభను నిరూపించుకోవాలని ముఖ్య అతిధులుగా, న్యాయ నిర్ణతలుగా ఉప విద్యాధికారి పఠ్రి కృష్ణమూర్తి, రిటైర్డ్ జిల్లా విద్యాశాఖాధికారి తిరుమల చైతన్య ముఖ్య పరీక్ష పర్యవేక్షణ ఆర్ ఆనంద్ రావు మండలవిద్యాధికారి 2 వీరఘట్టం వారు హాజరు అవుతారు అని పరీక్ష లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన మొదటి ముగ్గురు విద్యార్థులకు మామిడి వేణుగోపాలరావు హైకోర్టు న్యాయవాదిచే 5వేలు, 3వేలు, 2వేలు అలాగే తదుపరి 7గురు విద్యార్థులకు అల్లేన కిరణ్ కుమార్ సహకారంతో కానసొలేషన్ బహుమతులు అలాగే విజేతలు పదిమందికి వంజరాపు వినోద్ బాబు చే జ్ఞాపికలు మొత్తం పాల్గొన్న విద్యార్థులకు ప్రతిభ సర్టిఫికెట్స్ మిగిలిన దాతలచే విద్యార్యులకు అల్పాహారం ఏర్పాటు చేయన్నునట్లు సమస్త ప్రతినిధులు ఎన్. వి. రమణ మరియు ఉపాధ్యాయులు మరడాన సంపత్ కుమార్ లు ఒక ప్రకటనలో తెలియచేసారు కావున ఈ అవకాశాన్ని ఆ మండలాల పరిధిలో గల ఉన్నత పాఠశాల మొదటి ముగ్గురు విద్యార్థులు వినియోగించుకొని వారి భవిత కు బంగారు బాటలు వేసుకోవాలని వారు కోరారు.

## సమగ్రమైన ఆరోగ్య సర్వే, స్క్రీనింగ్‌లు నిర్వహించాలి

**– బాలల ఆరోగ్య శ్రేయస్సుకు కృషి చేయాలి – ఆర్.బి.ఎస్.కె పిఓ డాక్టర్ తెర్లి జగన్మోహనరావు**



**గరుగుబిల్లి, నవంబర్ 8, మేజర్ న్యూస్ :** ఆరోగ్య సర్వేలు, హెల్త్ స్క్రీనింగ్ లు సమగ్రంగా నిర్వహించాలని, బాలల ఆరోగ్య నివేదికలు ఎప్పటికపుడు విశ్లేషణ చేసి వారి ఆరోగ్య శ్రేయస్సుకు సమష్టిగా కృషి చేయాలని రాష్ట్రీయ బాల స్వస్థ్య కార్యక్రమం జిల్లా అధికారి డాక్టర్ తెర్లి జగన్మోహనరావు స్పష్టం చేశారు.నందివాని వలస, తోటపల్లి గ్రామాలను శనివారం ఆకస్మికంగా సందర్శించి పిల్లల ఆరోగ్య కార్యక్రమాల నిర్వహణ తీరు పరిశీలించారు. ముందుగా టీకా కార్యక్రమాన్ని తనిఖీ చేశారు. రికార్డులు పరిశీలించి వివరాలు స్పష్టంగా ఉండాలని వైద్య సిబ్బందిని ఆదేశించారు. వ్యాక్సిన్ వయల్స్ గమనిం చారు. పోర్టల్‌లో నమోదుపై ఆరా తీశారు. అంగన్వాడీ కేంద్రంలో చిన్నారుల ఆరోగ్య, ఎదుగుదల నివేదికల రికార్డులు తనిఖీ చేయడంతో పాటు బరువు,శారీరక ఎత్తు, స్తితి, మార్పు కొలతల నివేదికలు సమగ్రంగా ఉండాలని ఆదేశించారు. చిన్నారుల ఆరోగ్య పరిశీలన చేశారు. గ్రామస్తులతో మాట్లాడి సంచార చికిత్స వైద్య సేవలపై అడిగి తెలుసుకున్నారు. దీర్ఘకాలిక రోగుల ఆరోగ్యం మెరుగు పడేలా పర్యవేక్షణ ఉండాలని వైద్య సిబ్బందికి డాక్టర్ తెర్లి జగన్మోహనరావు సూచించారు.ఎన్.సిడి సర్వేపై ఆరా తీశారు.గ్రామంలో డ్రైడే నిర్వహణ తీరుపై, విసిహెచ్ యాప్ పరిశీలించారు. అనంతరం తోటపల్లి జెడ్.పి ఉన్నత పాఠశాల సందర్శించి ఉపాధ్యా య,వైద్య సిబ్బందితో విద్యా ర్థుల హెల్త్ స్క్రీనింగ్ పై సమీక్షిం చారు. ఐరన్ ఫోలిక్ యాసిడ్ మాత్రల(నీలి రంగు) లభ్యతపై తెలుసుకున్నారు.రక్త హీనతతో ఎంత మంది విద్యార్థులు ఉన్నారు,నివారణ చర్యలపై ఆరా తీశారు.

## రెండో రోజు హెూరాహెూరీగా చదరంగం పోటీలు



**సీతానగరం నవంబర్ 8 మేజర్ న్యూస్ :** మండలంలో జోగింపేట గిరిజన సంక్షేమ ప్రతిభ పాఠశాల ఆవరణంలో మినీ ఆడిటోరియంలో శనివారం రెండో రోజు రాష్ట్రస్థాయి చదరంగం పోటీలు హెూరాహెూరీగా కొనసాగాయి. అండర్ 14.17.19 విభాగాలలో పోటీ పడుతున్నారు. ఈ పోటీలు ఆదివారంతో ముగుస్తున్నట్లు స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ జిల్లా కార్యదర్శి ఎస్.మురళి తెలిపారు. పోటీలలో గెలుపొందిన వారికి జాతీయ స్థాయిలో ఎంపిక జరుగుతుంది. అలాగే ప్రశంస పత్రాలు, పథకాలు అందజేయడం జరుగుతుందని తెలియజేశారు.

## జాతీయ స్థాయిలో క్రీడాకారులు రాణించాలి

**– జాయింట్ కలెక్టర్ సి.యశ్వంత్ కుమార్ రెడ్డి**






**పార్వతీపురం, నవంబర్ 8, మేజర్ న్యూస్ :** విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీసి, వారికి ఉన్నత వేదికలపై అవకాశాలు కల్పించడమే ఈ క్రీడల ప్రధాన ఉద్దేశ్యమని జాయింట్ కలెక్టర్ సి.యశ్వంత్ కుమార్ రెడ్డి తెలిపారు. క్రీడలు కేవలం విజయం కోసం మాత్రమే కాదని, క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలను పెంపొందించడానికి ఉపయోగపడతాయని ఉద్ఘాటించారు. గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలల విద్యార్థులు జిల్లా, రాష్ట్ర మరియు జాతీయ స్థాయిల్లో రాణించాలని ఆకాంక్షించారు.జన్ జాతీయ గౌరవ దివాస్ వేడుకల్లో భాగంగా పార్వతీపురం మండలం బెలగాం గ్రామంలోని ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమ ఉన్నత పాఠశాలలో జిల్లా స్థాయి ఆటలు మరియు క్రీడలు ఐటీడిఏ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమానికి జేసీ ముఖ్య అతిధిగా పాల్గొని ఆటలను, క్రీడలను లాంఛనంగా ప్రారంభించారు. ఆర్చరీ, జావలిన్ త్రో, వాలీబాల్, కబడ్డీ, వక్తృత్వ, వ్యాస రచన పోటీల్లో పాల్గొనేందుకు వచ్చిన క్రీడాకారులను, కోచ్ లను, పీఈటిలు, పీడీలను జేసీ అభినందించారు. అనంతరం వాలీబాల్ క్రీడలో పాల్గొని జేసీ కాసేపు క్రీడాకారులతో కలిసి ఆడారు. క్రీడలతో విద్యార్థుల్లో మానసిక ఉల్లాసం, ఉత్తేజంతో పాటు ఆరోగ్యంగా ఉంటారని, కావున ప్రతీ విద్యార్థి ఏదో ఒక క్రీడ, ఆటల్లో నైపుణ్యాన్ని పెంపుందించుకోవాలన్నారు. జిల్లాస్థాయి విజేతలు రాష్ట్ర స్థాయిలో కూడా పతకాలు సాధించి జిల్లాకు మంచి పేరును తీసుకురావాలని ఆశాభావం వ్యక్తం చేశారు. అలాగే వ్యాసరచన, వక్తృత్వ పోటీలను జేసీ తిలకించారు. ఈ కార్యక్రమంలో ఐటీడిఏ ఏపీఓ పి.మురళీధర్, ఆర్.కృష్ణ వేణి, క్రీడాకారులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## నారాయణపురం గ్రామం వైసీపీ కంచుకోట : మాజీ ఎమ్మెల్యే అలజంగి



**బలిజిపేట నవంబర్ 8 మేజర్ న్యూస్ :** పార్వతీపురం నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు అలజంగి జోగారావు శనివారం బలిజిపేట మండలం నారాయణపురం గ్రామంలో పర్యటించి గ్రామ వైసిపి నాయకులు, కార్యకర్తలతో కలిసి నిర్వహించిన ఆత్మీయ సమావేశంలో పాల్గొనడం జరిగినది. ఈ సందర్భంగా ఆయన వారిని ఉద్దేశించి మాట్లాడుతూ మన గ్రామం ఎప్పుడూ కూడా వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి పట్టుకొమ్మలా నిలుస్తూ వస్తుంది అని, కావున మీరంతా కూడా సమన్వయంతో కలిసి పనిచేయాలని, మన మధ్యలో ఏమైనా లోటు పాట్లు ఉంటే వాటిని సరిదిద్దుకుని ముందుకు వెళదాం అని, గ్రామంలో పార్టీకి మళ్లీ పూర్వవైభవం తెచ్చేందుకు అందరూ సమన్వయంతో కలిసి పని చేయాలని పిలుపునిచ్చారు.

## ద్రవ జీవామృతం తయారీపై ఐసిఆర్పీలకు శిక్షణ



**బాడంగి, నవంబర్ 8 (మేజర్ న్యూస్) :** బాడంగి మండలం వీరసాగరం యూనిట్ బాడంగి గ్రామంలోని శనివారం బాడంగి పోలమాంబ బయోనేచురల్ ఫార్మింగ్ బయోసెంటర్‌లో ఐసిఆర్పీలకు ఫీల్డ్ ట్రైనింగ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో "క్వాలిటీ ద్రవ జీవామృతం" తయారీ విధానాన్ని ప్రదర్శించి వివరించారు.తదుపరి పిఎండిఎస్ వేసిన వరి పొలాలు, వేయని పొలాలను పరిశీలించి వాటి మధ్య తేడాలను వివరించారు. జీవామృతం వలన పంటలు శక్తివంతంగా పెరుగుతాయి, సూక్ష్మ జీవులు అభివృద్ధి చెందుతాయని ఎఫ్.ఎమ్.టి. వై.సత్యనారాయణ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐసిఆర్పీలు టీ.రామలక్ష్మి, కె.విశ్వనాథరాజు, టీ.ధనలక్ష్మి, పి.లక్ష్మి, బీఆర్‌సీ యజమాని టీ.కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## వైద్య సేవల్లో నాణ్యత పెంచాలి

**సుందరపేట ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సమావేశం**

**ఆసుపత్రి సేవలపై విస్తృతంగా సమీక్షించిన ఎమ్మెల్యే లోకం నాగ మాధవి**



**భోగాపురం, నవంబర్ 8, మేజర్ న్యూస్ :** వైద్య సేవలో నాణ్యత పెంచుతూ, ఆసుపత్రిలో మౌలిక వసతులను కల్పించే విధంగా నెల్లిమర్ల నియోజకవర్గ ఎమ్మెల్యే లోకం నాగ మాధవి అన్నారు. శనివారం భోగాపురం మండలం సుందర పేట సామాజిక ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సమావేశం నిర్వహించారు. ఆసుపత్రికి వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే తమ ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే అన్నారు. సీహెచ్‌సీలో తక్షణమే అన్ని మౌలిక సదుపాయాలను పూర్తి స్థాయిలో కల్పించేందుకు చర్యలు చేపట్టాలని, భవనాలలో అవసరమైన చిన్న మరమ్మతులను వెంటనే చేయించాలని సూచించారు. ఆసుపత్రిని సమగ్రంగా అభివృద్ధి చేయడానికి ఉత్తమ పద్ధతులను ఉపయోగించాలని ఆమె కోరారు. ఆసుపత్రి భద్రత దృష్ట్యా ప్రహరీ గోడ నిర్మాణాన్ని వెంటనే చేపట్టాలని. అలాగే రాత్రి సమయాల్లో వెలుతురు కోసం విధి దీపాలు ఏర్పాటు చేయాలని కమిటీకి సూచించారు. జిల్లాలో నెలకొన్న రక్త నిల్వ కొరతను తీర్చడానికి తన వంతు సహకారం అందిస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఆసుపత్రి తరపున త్వరలో రక్తదాన శిబిరాలను నిర్వహించేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు. ఈ సమావేశంలో డిసిహెచ్ఎస్ పద్మశ్రీవాణి, ఆసుపత్రి ప్రధాన వైద్యాధికారి సి.హెచ్.వెంకటరమణ, జనసేన మండల పార్టీ అధ్యక్షులు వందనాల రమణ, కమిటీ సభ్యులు బొల్లు త్రినాథ్, రాధాకృష్ణారెడ్డి, వైద్యులు అలేఖ్య, షాలిని, సునీల్ తదితర సిబ్బంది పాల్గొన్నారు.

## అప్పారావు కుటుంబ సభ్యులు నుపరామర్శించిన బుడా ఛైర్మన్ తెంటు



**బాడంగి, నవంబర్ 8 (మేజర్ న్యూస్) :** బాడంగి మండలం ఆకులకట్ట గ్రామానికి చెందిన పత్రికా ప్రతినిధి ఆర్. నాగరాజు తండ్రి అప్పారావు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా, శనివారం ఆయన కుటుంబ సభ్యులను బుడా ఛైర్మన్, మాజీ ఎమ్మెల్యే, టిడిపి నాయకులు తెంటు లక్ష్మణనాయుడు స్వయంగా వెళ్లి పరామర్శించారు. అప్పారావు మరణం పట్ల ఆయన కుటుంబానికి సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ యు.సత్యనారాయణ, మాజీ సర్పంచ్ ఆర్, సింహాచలం స్థానిక టిడిపి నాయకులు అప్పలనాయుడు తిరుపతిరావు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## విభిన్న ప్రతిభావంతుల శాఖకు రెగ్యులర్ ఏడీని నియమించాలి

**– స్వచ్ఛంధ సంస్థల సమైఖ్య కన్వీనర్ తిరుపతిరావు డిమాండ్**



**విజయనగరం కార్పొరేషన్, నవంబర్ 8, మేజర్ న్యూస్ :** విజయనగరం జిల్లా విభిన్న ప్రతిభావంతుల, వయోవృద్ధులు, హిజ్రాల సంక్షేమ శాఖకు రెగ్యులర్ ఏడిని నియమించాలని జిల్లా స్వచ్ఛంధ సంస్థల సమైఖ్య కన్వీనర్ మమ్ముల తిరుపతిరావు డిమాండ్ చేశారు. శనివారం ఉదయం స్థానిక పెద్ద చెరువు గట్టుపై ఉన్న దుర్గా ఆలయ ప్రాంగణంలో జరిగిన విజయదుర్గా దివ్యాంగుల సంక్షేమ సంఘం జిల్లా విస్తృత స్థాయి సమావేశంలో ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో దివ్యాంగుల శాఖకు రెగ్యులర్ ఏడీ లేకపోవడం,కార్యాలయంలో కూడా సరైన సమాచారం ఇచ్చే ఉద్యోగులు లేకపోవడంతో దివ్యాంగులు అనేక సమస్యలతో ఇబ్బంది పడుతున్నారని, ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నా వాటిని సద్వినియోగం చేసుకోవడానికి సరైన సమాచారం లేక జిల్లా వ్యాప్తంగా దివ్యాంగులు ఇబ్బందులకు గురవుతున్నారని, వెంటనే జిల్లా కలెక్టర్ స్పందించి ఆ శాఖకు రెగ్యులర్ ఏడీని నియమించాలని విజయనగరం జిల్లా స్వచ్ఛంధ సంస్థల సమైఖ్య కన్వీనర్ మమ్ముల తిరుపతిరావు డిమాండ్ చేశారు. ప్రభుత్వం విభిన్న ప్రతిభావంతుల శాఖకు నిధులు మంజూరు చేస్తున్నా, రెగ్యులర్ ఏడీ లేకపోవడం,నిబద్ధతతో పనిచేసే ఉద్యోగులు దీర్ఘకాలిక సెలవులో ఉండడంతో విశ్రాంత ఉద్యోగుల హవా కొనసాగుతుందని, నిధులు దుర్వినియోగం జరుగుతుందని ఆరోపించారు.

మాదక ద్రవ్యాల వినియోగ నియంత్రణ ప్రచార కార్యక్రమం కోసం జిల్లా విభిన్న ప్రతిభావంతుల శాఖకు సుమారు 5లక్షల రూపాయలు మంజూరై ప్రస్తుత ఇన్‌చార్జి ఏడీ ఖాతాలో జమ అయినప్పటికీ, ఎటువంటి కార్యక్రమాలు చేపట్టకుండా విశ్రాంత ఉద్యోగుల సహకారంతో ఆ నిధులు దుర్వినియోగమయ్యాయని ఆరోపించారు. జవాబుదారీతనం లేకపోవడంతో ప్రభుత్వ నిధులు దుర్వినియోగం జరుగుతున్నాయని, ఉన్నతాధికారులకు ఎన్ని ఫిర్యాదులు చేసినా ఫలితం లేకపోవడం దురదృష్టకరమని, వెంటనే విభిన్న ప్రతిభావంతులకు న్యాయం జరగాలంటే రెగ్యులర్ ఏడీని నియమించాలని, తప్పు చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ మేరకు సోమవారం ప్రజా ఫిర్యాదుల విభాగంలో ఫిర్యాదు చేస్తామని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా మంజూరైన పింఛన్లు అర్హులైన వారికి రద్దైతే వాటిని పునరుద్ధరణకు సంఘం పని చేయాలని కోరారు. సంఘంలో ఉన్న ప్రతీ సభ్యుడు ఆర్థికంగా అభివృద్ధి చేయడానికి సహకార భారతి ద్వారా సహకరిస్తామని హామీ ఇచ్చారు. సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు దవడ కొండబాబు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షుడు బలరాం, సలహాదారుడు కరక వేంకటరమణ, నాయకులు వివియన్ మూర్తి, రామినాయుడు, ఘణ, చందు, రమ్య, గౌరి, రాధాక్రిష్ణ,మాతృభూమి సేవా సంఘం సభ్యుడు రాజారావు తదితరులు పాల్గొన్నారు.

### కొత్తగా ఏ పథకాలు ప్రవేశ పెట్టడం చేత కాక

## పేర్లు మార్చి పాలన చేస్తున్న టీడీపీ : ఎంపీపీ గేదెల



**లక్క వరపు కోట నవంబర్ 7 (మేజర్ న్యూస్) :** రాష్ట్రంలో ప్రస్తుతం అధికారం చేపట్టిన టిడిపి ప్రభుత్వానికి కొత్త పథకాలు కొత్త ఆలోచనలు చేయడం చేతకాక గత ప్రభుత్వాలు పెట్టిన పథకాల పేర్లు మారుస్తూ తమ చేతకానితనాన్ని చాటుకుంటూ పరిపాలన చేస్తున్నారని టిడిపి కూటమి ప్రభుత్వం ను వైసీపీ పార్టీ పంచాయతీ రాజ్ విభాగం ప్రధాన కార్యదర్శి ఎల్ కోట ఎం పీపీ గేదెల శ్రీనివాసరావు ఎద్దేవా చేశారు. శనివారం ఆయన ఎల్ కోటలో విలేకరులతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈరోజు సచివాలయాలు పేర్లను విజన్ యూనిట్స్ గా మార్చడం మీ చేతకానితనానికి నిదర్శనంగా కనిపిస్తుంది అని మీకు ఏది కొత్తగా సృష్టించడం రాదు అలాగని ఎవరైనా చేస్తే వాటిని తట్టుకోలేక పేర్లు మార్చడం చేస్తూ ప్రజలను మభ్యపెట్టాలని చూస్తుంటారు అని ఇదివరకు రైతు భరోసా కేంద్రాలని రైతు సేవా కేంద్రాలుగా మార్చారు ఇప్పుడు గ్రామ సచివాలయాలని విజన్ యూనిట్స్ అనే పేరుతో మార్చి మరొకసారి మీ చేతకానితనాన్ని నిరూపించుకున్నారు అన్నారు ఇంకా రాష్ట్రంలో విలేజ్ హెల్త్ క్లీనింగ్స్ ఉన్నాయి వాటికీ కూడా పేరు మారుస్తారు అంత కంటే మీకేమి చేతకాదు అని విమర్శలు కురిపించారు అలాగని మీ ప్రభుత్వం శాశ్వతంగా ఉండే పరిస్థితి లేదని మరల జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి కాగానే వాటి పేర్లు యధావిధిగా కొనసాగిస్తాము అన్నారు. జగన్మోహన్ రెడ్డి గ ప్రవేశపెట్టిన పథకాలనే మీరు పేర్లు మార్చి ఈ రోజున ఇచ్చుకునే పరిస్థితి కాబట్టి మీరు ఎన్ని సంవత్సరాలు ముఖ్యమంత్రిగా పని చేసిన మీకంటూ సొంతంగా పెట్టుకున్న పథకాలు గాని అభివృద్ధి కార్యక్రమాలు కానీ ఏమీ లేవు అన్నారు. ఈ రోజున సచివాలయాల పేర్లు మార్చడాన్ని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తరపున తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు.

## సమాన పనికి..సమాన వేతనం ఇవ్వాలి : ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల జెఎసి రాష్ట్ర ఛైర్మన్ భానోజీ రావు




**విజయనగరం కార్పొరేషన్, నవంబర్ 8: మేజర్ న్యూస్ :** సుప్రీంకోర్టు ఇచ్చిన ఆదేశాలకనుగుణంగా సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని ఏపీ ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల జెఏసీ రాష్ట్ర ఛైర్మన్ దూసి భానోజీ రావు డిమాండ్ చేశారు.ఉమ్మడి విజయనగరం జిల్లాల ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల జెఏసీ ఛైర్మన్ గండిపల్లి మహేంద్ర అధ్యక్షతన శనివారం స్థానిక కేఎల్ పురం కమ్యూనిటీ హాల్లో నిర్వహించిన ఉమ్మడి జిల్లాల మహాజన జరిగింది.ఈ సభకు ముఖ్య అధితిగా హాజరైన జేఏసీ రాష్ట్ర ఛైర్మన్ భానోజీ రావు మాట్లాడుతూ ప్రభుత్వం దృష్టికి ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలను వివరించారు.ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు సర్వీసు రూల్స్ తో పాటు సెర్ప్, మెప్మా ఉద్యోగులకు అమలు చేస్తున్న హెచ్ ఆర్ పాలసీను అందరికీ అమలు చేయాలని కోరారు.పీఆర్సీలో ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు కనీసం వేతనం కింద ఆఫీసు సబార్డినెట్ కు ఉన్న 26 వేలు, డేటా ఎంట్రీ ఆపరేటర్ కు 28 వేలు, డేటా ప్రాసెసింగ్ ఆఫీసర్ కు 30 వేలు వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. వివిధ శాఖల్లో ప్రైవేటు ఏజెన్సీలు కింద పని చేస్తున్న ఔట్ సోర్సింగ్ ఉద్యోగులను అప్కాస్ లో కలపాలని డిమాండ్ చేశారు. ఏడాదికోసారి వెయ్యి రూపాయల ఇంక్రిమెంట్ పెంచాలని, ప్రభుత్వ సంక్షేమ పథకాలు వర్తింప చేయాలని కోరారు. రెగ్యులర్ ఉద్యోగులకు ఇస్తున్నట్లు సాధారణ, మెడికల్ సెలవులు అమలు చేయాలని, మెటర్నిటీ సెలవులు, హెల్త్ కార్డు సౌకర్యం కల్పించాలన్నారు. అర్హతను బట్టి ఉద్యోగొన్నతలు,కారుణ్య నియామకాలు,ప్రభుత్వ ఉద్యోగ నియామక ప్రక్రియలో ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు వెయిటేజీ ఇచ్చి బదిలీలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు.దహన సంస్కార ఖర్చులు రూ.30 వేలకు పెంచాలని, పదవీ విరమణ వయసు 62 ఏళ్లకు పెంచాలని, ఉద్యోగ విరమణ భృతి కింద కనీసం రూ. 20 లక్షలు ఇవ్వాలని భానుజీ రావు డిమాండ్ చేశారు. అనంతరం విజయనగరం జిల్లా కమిటీని ప్రకటించారు. జిల్లా ఛైర్మన్గా జి.మహేంద్ర బాబు, జిల్లా ప్రధాన కార్యదర్శిగా పి శ్రీను,జిల్లా కోశాధికారిగా పి.గోపాల్ కార్యవర్గ సభ్యులుగా 15 మందిని నియమించారు. ఈ సభకు విచ్చేసిన రాష్ట్ర జేఏసీ ప్రధాన కార్యదర్శి పి గురునాథ్, వైస్ ఛైర్మన్ కేవై దివాకర్ బాబు, ట్రెజరర్ యు అనిల్ కుమార్, జాయింట్ సెక్రటరీ ఏ రంగ భాస్కర్ గారు, శివ దేవి ఎగ్జిక్యూటివ్ మెంబర్ తదితరులు మాట్లాడుతూ ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల ఇబ్బందులు, సమస్యలను ప్రస్తావించారు. తమ డిమాండ్లను నిరంతర పోరాటాలు ద్వారా సాధించుకోవడానికి సమిష్టిగా కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు.

# మెడికల్ కాలేజీ ప్రైవేటీకరణను అందరం కలిసి అడ్డుకుందాం



**గుర్ల, నవంబర్8, మేజర్ న్యూస్ :** ప్రభుత్వ వైద్య విద్య ను పేద ప్రజలకు అందజేయడానికి అందరూ కలిసి పోరాడి కూటమి ప్రభుత్వంతలపెడుతున్న కుట్రను తిప్పుకొట్టాలని మండల పార్టీ అధ్యక్షులు పొట్నూరు సన్యాసినాయుడు తెలిపారు.ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రయివేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో భాగంగా శనివారం పెనుబర్తి ,చోడవరం గ్రామాలలో కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయా గ్రామాలలో కరపత్రాలను పంచిపెట్టారు. సన్యాసినాయుడు మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి రాష్ట్రంలో 17 ప్రభుత్వ మెడికల్ కళాశాలల నిర్మాణానికి శ్రీకారం చుట్టి, వైద్య విద్యను గ్రామీణ ప్రాంతాలకు చేరవేయల చేరువయ్యేలా కృషి చేస్తే నేడు కూటమి నేతలు కుట్ర, కూతంత్రాలతో ప్రైవేట్ పరం చేయడం దారుణమన్నారు.ఆ విధానాన్ని వ్యతిరేకిస్తూ కోటిసంతకాల సేకరణ చేపడుతున్నామన్నారు.జడ్పిటిసి సిర అప్పలనాయుడు మాట్లాడుతూ వైసిపి పార్టీకి పూర్వ వైభవం తీసుకురావడమే లక్ష్యంగా గ్రామాలలో కమిటీలు, అనుబంధ విభాగాలు నియామకం పూర్తి చేయడం జరుగుతుందని అన్నారు.ప్రస్తుత కూటమి ప్రభుత్వం విద్య, వైద్య రంగాలను కార్పొరేట్ లాభాల దిశగా నడిపిస్తే, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రజల వైపు నిలబడి ప్రజా హక్కులను కాపాడడానికి, "సేకరించిన సంతకాలను జిల్లా, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తరుపున వైయస్ జగన్‌మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో గవర్నర్‌కు అందజేయడం జరుగుతుందని వెల్లడించారు.ఈ కార్యక్రమంలో బెల్లాన బంగారునాయుడు,వైస్ ఎంపిపి తోట తిరుపతరావు, నియోజవర్గ బీసీ సెల్ అధ్యక్షులు జమ్ము స్వామి నాయుడు, వైస్ ఎంపీపీ ప్రతినిధి అంబల్ల చిన్నారావు, ఆయా గ్రామ సర్పంచులు ఎంపీటీసీలు కార్యకర్తలు పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ తో పేద, మధ్యతరగతి వర్గాలకు ఉపశమనం ఎమ్మెల్యే కోళ్ల

**22 మంది లబ్ధిదారులకు రూ.12,90,054 ల చెక్కులు పంపిణీ**




**లక్కవరపుకోట, నవంబర్ 8 (మేజర్ న్యూస్) :** సీఎం రిలీఫ్ ఫండ్ పేద, మధ్యతరగతి వర్గాల వారికి ఉపశమనంగా నిలుస్తుందని ఎస్.కోట నియోజకవర్గం ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి అన్నారు. శనివారం లక్కవరపుకోట క్యాంప్ కార్యాలయం వద్ద జరిగిన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఆమె పాల్గొని అర్హులైన వారికి చెక్కులు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సీఎం రిలీఫ్ ఫండ్ తో అర్హులందరికీ పారదర్శకంగా చెక్కుల పంపిణీ జరుగుతుందన్నారు. ప్రధాని మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ల నేతృత్వంలో కూటమి అధికారంలోకి వచ్చాక నియోజకవర్గంలో పలు దఫాలుగా కొన్ని కోట్ల రూపాయల ముఖ్య మంత్రి సహాయ నిధి చెక్కులను పంపిణీ చేశామన్నారు. అటు ఎన్టీఆర్ ఆరోగ్య సేవ, ఇటు ఇన్సూరెన్స్ కవర్ కాని రోగులకు సహాయనిధి అండగా నిలుస్తుందన్నారు. కార్యక్రమంలో భాగంగా 22 గురికి రూ.12,90,054ల విలువైన చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి కోళ్ల బాలాజీ అప్పల రాం ప్రసాద్, రాష్ట్ర కార్యదర్శి రాయవరపు చంద్ర శేఖర్,మండల పార్టీ అధ్యక్షులు జీఎస్. నాయుడు,గొంప వెంకటరావు, ప్రధాన కార్యదర్శి కొట్యాడ రమణ మూర్తి, మాజీ ఎంపీపీ దాసరి లక్ష్మి, పీఏసీఎస్ డైరెక్టర్ గంటుపల్లి దేముడు నాయుడు,ఏఎంసీ డైరెక్టర్ ఎర్ర లక్ష్మి,సీనియర్ నాయకులు డోకుల అచ్చెం నాయుడు, సర్పంచ్ కోళ్ల భూపాల్ నాయుడు, క్లస్టర్ ఇంచార్జులు ఇందుకూరి తదితరులు పాల్గొన్నారు.

# 20 మంది విద్యార్థులకు క్రీడా దుస్తులు అందజేసిన రిటైర్డ్ స్టేషన్ మాస్టర్



**లక్క వరపు కోట, నవంబర్ 8 (మేజర్ న్యూస్) :** ఎల్.కోట మండల కేంద్రంలో గల ఏపీ మోడల్ స్కూల్ లో ఓటరు అక్షరాస్యత వేదిక తరఫున నిర్వహించిన అవగాహనా సదస్సు లో భాగంగా ముఖ్య సలహాదారు అయిన రిటైర్డ్ రైల్వే స్టేషన్ మాస్టర్ ఏం ఎస్ ఎన్ మూర్తి 20 మంది విద్యార్థులకు క్రీడా దుస్తులను అక్షరాస్యత వేదిక వ్యవస్థాపకులు దొడ్డి సూర్య రావు ఆధ్వర్యంలో పిఎంసి మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ ప్రకాష్ రావు తో కలిసి విద్యార్థులకు అందించడం జరిగినది ముఖ్యఅతిథిగా హాజరైన వేదిక వ్యవస్థాపకులు డి.సూర్యారావు మాట్లాడుతూ ఓటరు అక్షరాస్యత వేదిక భారతదేశ జాతిపిత మహాత్మా గాంధీ భారత రాజ్యాంగ పితామహులు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలు ఆలోచనలు ఆదర్శాలతో పని చేస్తున్నదని అలాగే మహాకవి గురజాడ అప్పారావు గేయంలో సూచించినట్లు సొంత లాభము కొంత మానుకుని పొరుగు వారికి తోడుపడఓయ్ అన్న నినాదంతో ఈరోజు ఈ సాయం అందించడం జరిగినదని కావున విద్యార్థులకు మానసిక ఉల్లాసము శారీరక దృఢత్వంతో పాటు పేరు ప్రఖ్యాతులు సంపాదించే క్రీడలను విద్యార్థులు ఎంచుకొని క్రీడల్లో రాణించి జాతీయ భావము దేశభక్తిని చాటాలని అన్నారు.

మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ ప్రకాష్ రావు మాట్లాడుతూ మా స్కూల్‌ని ఎంచుకొని 20 మంది విద్యార్థులకు క్రీడా దుస్తులు అందించిన ఓటరు అక్షరాస్య వేదిక ప్రతినిధులకు ప్రత్యేక ధన్యవాదములు తెలియజేస్తున్నామని దాతల అందించిన సహకారాన్ని విద్యార్థులు వినియోగించుకొని క్రీడల్లో ప్రావీణ్యం సాధించాలని అన్నారు వేదిక ముఖ్య సలహా గారు ఎమ్మెస్ ఎన్ మూర్తి మాట్లాడుతూ దేశ భవిష్యత్తు అంతా విద్యార్థుల పైన ఆధారపడి ఉందని విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించిన నాడే దేశం అభివృద్ధి చెందుతుందని అన్నారు కార్యక్రమంలో మోడల్ స్కూల్ విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# రేగ సర్పంచ్ మృతి పట్ల సంతాపం తెలిపిన జడ్పీ చైర్మన్ మజ్జి శ్రీను



**లక్క వరపు కోట నవంబర్ 8 (మేజర్ న్యూస్) :** ఎల్.కోట మండలం లోని రేగ సర్పంచ్ రావాడ నీలకంఠం అనారోగ్యం కారణంగా నవంబర్ 4వ తేదిన మరణించడం జరిగింది. ఈ కారణం చేత విజయనగరం జిల్లా జడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు శనివారం కళ్ళే పల్లి లోని నీలకంఠం స్వగృహంకీ వచ్చి అయన చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించి తన ప్రగాఢ సంతాపం తెలిపారు.అలాగే అయన మృతి పట్ల దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ అయన మొదటి నుంచి వైసీపీ పార్టీ ఫాలోవర్ గా వుంటూ పార్టీ కీ ప్రజలకు తనకు తోచిన సహాయం చేశారు అని ఇలా అకాల మరణం పొందడం బాధాకరం గా పేర్కొన్నారు ఈ సందర్భంగా నీల కంఠం భార్య పిల్లలతో మాట్లాడి ఏ సహాయం కావాలి అన్నా తాను పార్టీ తరుపున చేయడం జరుగుతుంది అని భరోసా ఇచ్చారు ఈ కార్యక్రమంలో ఎల్.కోట ఎంపీపీ గేదెల శ్రీనివాసరావు జడ్పిటి సి తూర్పటి వరలక్ష్మి మండల వైసీపీ పార్టీ అధ్యక్షులు సింగ పూర్ సత్యనారాయణ రెగ సర్పంచ్ గణేష్ లచ్చిం పేట చందులూరు ఎంపీటీసీ స్వామి నాయుడు యడ్ల కిషోర్ కుమార్ సీనియర్ నాయకులు సర్పంచ్ లు తదితరులు పాల్గొన్నారు నవంబర్ 12 వ తేదిన పెద్ద కర్మ నిర్వహించడం జరుగుతుందని కుటుంబ సభ్యులు తెలిపారు.

# పిఎఫ్ బకాయిలు చెల్లించరూ



**రామభద్రపురం మేజర్.న్యూస్ 8 అక్టోబర్ :** ఉపయోగపడుతుం దన్న ఆశతో నెల నెలా కొంతం మొత్తాన్ని పిఎఫ్ ఖాతాలో దాచు కుంటున్నాం. వైద్య ఖర్చుల కొఱకు, వివాహాల కొరకు, పిల్లల ఫీజులు చెల్లించేందుకు, గృహ అవసరాలకు ఇబ్బందిగా ఉన్న ఉద్యోగ ఉపాధ్యాయులు పిఎఫ్ లోన్లు, పార్ట్ ఫైనల్స్ మొత్తాలు కొరకు దరఖాస్తు చేసి 6 నెలలు గడుస్తున్నా నేటికి చెల్లించక పోవటం ప్రభుత్వం పై విశ్వాసం సన్నగిల్లుతుందని ఎపిటీఎఫ్ రాష్ట్ర అకడ మిక్ కన్వీనర్ జెసి రాజు ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం రామభద్రపురం మండల కేంద్రములలో ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయులు నెల నెలా దాచుకున్న పిఎఫ్ డబ్బులు కూడా సకాలంలో చెల్లించకపోవటం దారుణ మన్నారు.వైద్య ఖర్చులు పిల్ల ఫీజులు చెల్లించలేక అప్పులు చేస్తున్నారన్నారు. ఒక డి ఏ చెల్లించి, ఆ డిఏ బకాయిలు వాయిదాల రూపంలో పిఎఫ్ ఖాతాలో జమ చేస్తామన్న ప్రభుత్వం మిగిలిన 3 డిఏల సంగతిని మర్చిపోయింద న్నారు. కేంద్రప్రభుత్వ ఉద్యోగులకు కేంద్రప్రభుత్వం వేతన సవరణ కమిటీని నియమించిందని, కానీ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు11వ పిఅర్‌సి గడువు తీరి రెండు సంవత్సరాలు అవుతున్నా నేటికి పిఅర్‌సి కమిషన్‌ను నియమించ కపోవటం, మధ్యంతర భృతి ప్రకటించక పోవటం ఉద్యోగ, ఉపాధ్యాయుల యెడల పక్షపాతం చూపటమేనని అన్నారు. పిఎఫ్ బకాయిలు తక్షణమే చెల్లించాలని మధ్యంతర భృతిని ప్రకటించాలని డిమాండ్ చేశారు.వీరితో పాటు ఉపాధ్యాయులు రెడ్డి వేణు, కృష్ణం నాయులు ఉన్నారు.

## ఆర్టీసీ బస్సులు బస్సు సెంటర్ వద్ద ఆపాలి : ఎల్.కోట ఎస్ఐ




**లక్కవరపుకోట నవంబర్ 6 (మేజర్ న్యూస్) :** లక్కవరపుకోట మండల కేంద్రంలో ఎస్.కోట అరకు ప్రధాన రహదారిపై హాస్టల్ జంక్షన్ వద్ద గల బస్సు షెల్టరలు వద్ద గల స్టాప్‌ల వద్ద మాత్రమే ఇకనుంచి విశాఖ ఎస్.కోట బస్సులు నిలుపుదల చేసి ప్రయాణికులు లెక్కించుకోవాలని ఆర్టీసీ డ్రైవర్లకు ఎల్ కోట ఎస్సై నవీన్ పడాల్ విజ్ఞప్తి చేశారు గురువారం ఆయన జంక్షన్ వద్ద గల బస్టాపులకు రంగులు వేయించి ప్రయాణికులు కూర్చునేందుకు అవసరమైన బెంచ్‌లను సిబ్బందితో కలసి ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బస్ స్టాప్ సమీపంలో ద్విచక్ర వాహనాలు పార్కింగ్ చేయరాదని ఆ విధంగా చేస్తే ఫైన్ లు వేయడం జరుగుతుందని ఇకనుంచి బస్టాప్ లోనే ప్రయాణికులు వేచి ఉండాలి అని మీరు వేచి వున్నా చోటే బస్సు లు నిలుపుదల చేసేలా గురువారం నాడు రోజంతావిశాఖపట్నం ఎస్ కోట ఎస్ కోట నుంచి విశాఖపట్నం వెళ్లే బస్సు డ్రైవర్లకు అవగాహన కల్పించామని ఎస్ ఐ తెలిపారు జంక్షన్ మధ్యలో ప్రయాణికులు నిలబడి ఆటోలు బస్సులు ఎక్కే ప్రయత్నం చేయడం వల్ల ట్రాఫికకీ ఇబ్బందులు ఏర్పడి ప్రమాదాలు జరుగుతున్నాయని అటువంటి పరిస్థితి మారాలన్నారు.

## రాష్ట్ర స్థాయి పోటీలకు గర్భాం జడ్పీహెచ్ యస్ విద్యార్థులు




**మెరకముడిదాం నవంబర్ 8 మేజర్ న్యూస్ :** పాఠశాల విద్యార్థులు కు రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న ఆటల పోటీలలో గర్భాం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కు చెందిన నలుగురు విద్యార్థులు రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక అయినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి.సూర్యనారాయణ తెలియ జేశారు. 800 మీటర్ల పరుగు పందెంలో యలమంచిలి ప్రసాద్ మండల, డివిజన్, జిల్లా స్థాయిలో ఎంపిక కాబడి రాష్ట్రస్థాయి పోటీలకు అర్హత సాధించాడు. 400 మీటర్ల రిలేలో లో బూటు. చందు జిల్లా స్థాయిలో అర్హత సాధించి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక అయ్యాడు. అలాగే నాబాన. శాంతరావు పరుగు పందెంలో మండల, డివిజనల్, జిల్లా స్థాయిలో ప్రతిభను కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యాడు. సుంకరి. నవీన్ 400 మీటర్ల పొరుగు పందెంలో మండల, డివిజనల్, జిల్లా స్థాయిలో ఎంపికై రాష్ట్ర స్థాయికి భారత సాధించారు. రాష్ట్రస్థాయి ఆటల పోటీలకు ఎంపిక కాబడిన నలుగురు విద్యార్థులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి.సూర్యనారాయణ పిడి పిన్నింటి .పార్థసారథి సహచర ఉపాధ్యాయులు అభినందించారు.

# నవంబర్ 12న నియోజకవర్గం కేంద్రంలో "వైయస్సార్సీపీ ఉద్యమం" ర్యాలీ

– మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణపై "వైయస్సార్సీపీ ప్రజా ఉద్యమం" – రాష్ట్ర వ్యాప్తంగా 175 అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో కార్యక్రమం



**పార్వతీపురం, నవంబర్ 8, మేజర్ న్యూస్ :** ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరిస్తూ కూటమి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ వైయస్సార్సీపీ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా సంతకాల సేకరణ కార్యక్రమం జరుగుతుంది. ర్యాలీ అనంతరం అధికారులకు వినతిపత్రాలు అందజేయడం జరుగుతుందని వివరించారు. ఇందుకు సంబంధించి పార్వతీపురం క్యాంప్ కార్యాలయంలో "వైయస్సార్సీపీ ప్రజా ఉద్యమం" పోస్టర్‌ను ఆయన నియోజకవర్గ వైసిపి నాయకులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రైవేటీకరణ నిర్ణయాన్ని వెనక్కి తీసుకునేదాకా వైయస్సార్సీపీ పోరాడుతుందని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. అందరికీ నాణ్యమైన ఉచిత వైద్యం అందించడం ప్రభుత్వ బాధ్యతగా భావించిన నాటి సీఎం వైయస్ జగన్, రాష్ట్ర వ్యాప్తంగా 17 ప్రభుత్వ మెడికల్ కాలేజీల నిర్మాణానికి శ్రీకారం చుట్టడమే కాకుండా వైయస్సార్సీపీ ప్రభుత్వం దిగిపోయే నాటికి 7 కాలేజీలను పూర్తి చేశారు. మిగిలిన కాలేజీల నిర్మాణాలు వివిధ దశల్లో ఉన్నాయి. ఈ మెడికల్ కాలేజీలు, ఆస్పత్రుల నిర్మాణాలకు నిధుల కొరత లేకుండా సెంట్రల్ స్పాన్సర్డ్ స్కీమ్స్ తో టైఅప్ చేయడం జరిగింది. కానీ 2024లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మెడికల్ కాలేజీ నిర్మాణాలను పూర్తిచేయకపోగా సేఫ్ క్లోజర్ పేరుతో పూర్తిగా పక్కన పెట్టేశారు. అంతేకాకుండా 10 మెడికల్ కాలేజీలను ప్రైవేటుపరం చేయాలని నిర్ణయించి డాక్టర్లు కావాలని కలలు కనే పేద విద్యార్థుల ఆశలకు చంద్రబాబు గండి కొట్టారు. ప్రభుత్వ నిర్ణయాన్ని నిరసిస్తూ వైయస్సార్సీపీ అధ్యక్షులు వైయస్ జగన్ ఆదేశాలతో పార్వతీపురం నియోజకవర్గం పరిధిలో కోటి సంతకాల సేకరణ కార్యక్రమానికి శ్రీకారం చుట్టాం. ఈ కార్యక్రమంలో భాగంగా ఈనెల 12న నియోజకవర్గ కేంద్రంలో వైయస్సార్ విగ్రహం వద్ద నుంచి కలెక్టర్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించడం జరుగుతుంది అని ఆయన తెలిపారు. పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే తో పాటు జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి పోల సత్యనారాయణ, పట్టణ మండల పార్టీ అధ్యక్షులు కొండపల్లి బాలకృష్ణ, బొమ్మి రమేష్, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు సర్విశెట్టి శ్రీనివాసరావు, జిల్లా మున్సిపల్ విభాగం అధ్యక్షులు పాత గౌరీ శంకర్రావు, రాష్ట్ర, నియోజకవర్గ వివిధ అనుబంధ విభాగాల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, కార్యదర్శులు బంకురి రవికుమార్, సిద్దా జగన్నాధం, బలగ నాగేశ్వరరావు, దేవుపల్లి నాగరాజు, కౌన్సిలర్లు, సర్పంచ్లు, సీనియర్ నాయకులు వేంపలి గురురాజు, సువ్వాడ లావణ్య, వండానా నేతాజీ, పెంద రమణ, చెరుకుపల్లి గంగరాజు, బూర సూర్యనారాయణ (పండు), బొన్నాడ తిరుపతిరావు, చింతాడ శైలజ, మండల త్రినాథ, యాళ్ళ పారి నాయుడు, ఏగిరెడ్డి గోపాల్ నాయుడు, బుగత నాగరాజు, కోరాడ చిట్టి, పాలకొండ పెద పాల్, సొండీ నారాయణరావు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అవగాహనతో కేన్సర్‌కు అడ్డుకట్ట : వైద్యాధికారి ఎన్ఎంకె తిరుమలప్రసాద్



**గరుగుబిల్లి,నవంబర్ 8, మేజర్ న్యూస్ :** క్యాన్సర్ వ్యాధి నేడు ప్రపం చంలో అత్యంత సవాళ్ల తో కూడిన వ్యాధులలో ఒకటి...వైద్య పురోగతి లో చికిత్స ఎంపికలను మెరుగు పరుస్తూనే ఉన్నప్పటికీ నివారణ కీలకమైన వ్యూహంగా మిగిలి పోయింది. క్యాన్సర్ వ్యాధి ప్రమా దాన్ని తగ్గించడానికి ఉత్తమ మార్గా లలో ఒకటి...ప్రస్తుతం మారిన ఆధునిక జీవనశైలి, ఆహారపు అల వాట్లు, వంశ పారంపర్య కారణాలతో క్యాన్సర్ వ్యాధిగ్రస్తుల సంఖ్య పెరుగు తోందని వైద్యులు చెబుతున్నారు. వీటితోపాటు క్యాన్సర్ వ్యాధిపట్ల ప్రజల్లో సరైన అవగాహన లేకపోవ డం కారణంగా మరింత ప్రమాద కరంగా పరిణమిస్తోంది.కేన్సర్ ను ప్రాథమిక దశలోనే గుర్తిస్తే రేడియే షన్, కిమోథెరపీ ద్వారా చాలావరకు విస్తరించకుండా నివారించే అవకాశం ఉందని వైద్యులు స్పష్టం చేస్తున్నా రు.అయితే కేన్సర్ పై ప్రజల్లో చైత న్యం రాకపోవడం ప్రాణాపాయ పరిస్థితుల్లోకి నెడుతున్నదని కొన్ని సందర్భాల్లో మరణాలు కూడా జరుగుతున్నాయని గరుగుబిల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ ఎన్ఎంకె తిరుమలప్రసాద్ వెల్లడించారు. కేన్సర్ వ్యాధి నివారణ లో స్క్రీనింగ్ అత్యంత ప్రాధాన్యత వుంటుందన్నారు.నివారణకు అవకా శం ఉన్న కేన్సర్ లు అయిన రొమ్ము కేన్సర్, సర్వికల్ క్యాన్సర్, నోటి కేన్సర్ ను ప్రారంభ దశలోనే గుర్తిం చడం ద్వారా చాలా వరకు నివారించవచ్చని పేర్కొన్నారు.ఎన్ సిడి 4.0 యాప్ ద్వారా ఆశవర్కర్లు, ఏఎన్ ఎంల సహకారంతో అనుమానిత వ్యక్తులను గుర్తించి అందుబాటులోని ప్రివెంటివ్ అంకాలజీ యూనిట్ లకు పంపించడం ద్వారా సత్ఫలితాలు పొందే అవకాశం ఉంటుందని డాక్టర్ తిరుమలప్రసాద్ పేర్కొన్నారు.కేన్సర్ వ్యాధి పట్ల గ్రామీణ ప్రాంతాలతో పాటు పట్టణాలలో పెద్ద అవగాహన లేకపోవడంతో క్యాన్సర్ కేసులు పెరు గుతున్నాయన్నారు.ఇందుకు ప్రధాన కారణం పొగాకు నమలడం, ధూమ పానం ,ఆల్కహాల్ కు దూరంగా ఉండకపోవడమే ప్రధాన కారణమని చెప్పారు. ప్రతి ఒక్కరు మంచి ఆహారం తీసుకోవాలన్నారు. క్రమం తప్పకుండా కేన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు చేయించుకోవడం ద్వారా కేన్సర్‌కు దూరంగా ఉండవచ్చని తెలిపారు. ముఖ్యంగా కొన్ని రకాల ఆహారాలు శరీరమును కేన్సర్ నుండి రక్షించ డంలో సహాయపడే శక్తివంతమైన పోషకాలు కలిగి ఉంటాయని పేర్కొ న్నారు.ఈఆహారాలను రోజువారి భోజనంలో చేర్చుకోవడం ద్వారా కేన్సర్ బారి నుండి రక్షించుకోవడంతో పాటు మొత్తం ఆరోగ్యాన్ని పెంచు కోవచ్చని వైద్యాధికారి డాక్టర్ ఎన్ఎంకె తిరుమలప్రసాద్ తెలిపారు.

# ప్రభుత్వ పాఠశాలలో ఆరోగ్య శిబిరం

## కలెక్టర్ చేతుల మీదుగా 'ముస్తాబు' విజేతలకు అభినందనలు





**పాచిపెంట, నవంబర్ 8, మేజర్ న్యూస్ :** విద్యార్థుల పరిశుభ్రత, ఆరోగ్యం పై ప్రత్యేక దృష్టి సారించాలని పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టర్ డా. ఎన్ ప్రభాకర రెడ్డి అన్నారు. మండలంలో సురగడ వలస గ్రామంలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల శనివారం సందర్శించారు. పాఠశాల పరిసరాలు పరిసలించారు. పాఠశాల ఆవరణలో 104 ఆధ్వర్యంలో మెడికల్ సిబ్బందిచే ప్రత్యేక ఆరోగ్య మరియు పారిశుద్ధ్య శిబిరం నిర్వహణలో చేసిన ఏర్పాట్లు అందిజేస్తున్న సేవలపై ఆరాతిసారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ముస్తాబు కార్యక్రమం పై పిల్లలకు అవగాహన కల్పించి, ఉపాధ్యాయుల ముస్తాబు నిర్వహణపై పూర్తి అవగాహన అవసరమన్నారు.

ముస్తాబు కార్యక్రమం ద్వారా పిల్లలకు పరిశుభ్రత పై మంచి అవగాహన కలుగు తుందన్నారు. అలాగే గ్రామానికి చెందిన 104 మెడికల్ సిబ్బందితో మాట్లాడి స్థానిక ప్రజల ఆరోగ్య వివరాలను మరియు నమోదైన కేసుల వివరాలపై అలాగే పరిశుభ్రత మరియు ముస్తాబు కార్యక్రమంపై కలెక్టర్ ప్రత్యేకంగా ఆరా తీశారు.

ముస్తాబు కార్యక్రమంలో భాగంగా, ఆరోగ్యకరంగా, అత్యంత పరిశుభ్రంగా ఉన్న విద్యార్థులను కలెక్టర్ అభినందించి, వారిని ఉదాహరణగా నిలిపారు. అదే పాఠశాలలో యోగేష్ S/O పెంటయ్య 6వ తరగతి చదువుచున్న విద్యార్థికి కంటి చూపు లోపం ఉన్నట్లు కలెక్టర్ దృష్టికి వచ్చింది. దీనిపై తక్షణమే స్పందించిన కలెక్టర్, 104 మెడికల్ సిబ్బందికి ఆ విద్యార్థికి వెంటనే కంటి వైద్య పరీక్షలు నిర్వహించి, తగిన జాగ్రత్తలు తీసుకోవాల్సిందిగా ఆదేశాలు జారీ చేశారు. పరీక్షలు పూర్తి కాగా నివేదికలు అనుసరించి తదుపరి చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో పాఠశాలలో ముస్తాబు విజేతలకు జిల్లా కలెక్టర్ అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో డి రవి, ఎంపీడీవో బివిజె పాత్రో, తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం కావాలి

**టిడిపి నాయకులకు దిశ నిర్దేశం చేసిన ప్రభుత్వ విప్ జగదీశ్వరి**

**జగదీశ్వరిని కలిసిన ఎంపీపీ రామారావు,పురుషోత్తం నాయుడు**



**గరుగుబిల్లి, నవంబరు 8, మేజర్ న్యూస్ :** త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి నాయకులు సిద్ధంగా ఉండాలని కురుపాం నియోజకవర్గ శాసన సభ్యులు మరియు ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరి అన్నారు.గుమ్మ లక్ష్మీపురంలోని శాసనసభ్యులు మరియు ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరి క్యాంపు కార్యాలయంలో మండల పరిషత్ అధ్యక్షులు ఉరిటి రామారావు, రాష్ట్ర కొప్పుల వెలమ సంక్షేమము మరియు అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ అక్కేన మధు సూదనరావు,రాష్ట్ర తెలుగుదేశం పార్టీ నాయకులు మర్రాపు పురుషో త్తమునాయుడు,రాష్ట్ర నాటక రంగ అకాడమీ డైరెక్టర్ మరియు సంతోషపురం గ్రామ పంచాయతీ సర్పంచ్ అంబటి తవిటినాయుడు(రాంబా బు),తెలుగుదేశం పార్టీ నాయకులు పెద్దింటి శ్రీధర్, బోను చంద్రశేఖర రావు, అక్కేన నారాయణరావు తది తర నాయకులు కలిశారు.అదే విధంగా మండలానికి సంబంధించిన పలు సమస్యలు పరిష్కరించాలని శాసనసభ్యులు మరియు ప్రభుత్వ విప్పు జగదీశ్వరి దృష్టికి టిడిపి నాయకులు తీసుకువెళ్లారు.మండలంలోని మరుపెంట గ్రామ సమీపం లోని తోటపల్లి పాత రెగ్యులేటర్ కుడి కాలువపై గతంలో నిర్మాణం చేపట్టిన స్లాబ్ కల్వర్టు మరమ్మ తులకు గురవడంతో రైతులు పంట పొలాల నుంచి వ్యవసాయ ఉత్ప త్తులు తెచ్చుకునేందుకు తీవ్ర ఇబ్బం దులకు గురవుతున్నారని మండల పరిషత్ అధ్యక్షులు ఉరిటి రామా రావు శాసనసభ్యులు మరియు ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరి దృష్టికి తీసుకువెళ్లారు.కుడి కాలు వపై ఉన్న కల్వర్టు ప్రస్తుతం ఎప్పుడు కూలిపోతుందో తెలియని పరిస్థితి నెలకొందని ఇది ఏ మాత్రం కూలిన కాలువ అవతల ఉన్న పంటలను రైతులు తెచ్చుకోలేని పరిస్థితి ఉంద న్నారు.గొల్లవానివలస గ్రామ సమీ పంలో కల్వర్టు లేని కారణంగా గ్రామస్తులు ఇబ్బందులకు గురవుతున్నా రని ఎంపీపీ రామారావు ఎమ్మెల్యే జగదీశ్వరికి తెలియజేశారు.మరు పెంట,గొల్లవానివలస గ్రామాల పరిధి లోని కల్వర్టుల సమస్య పరిష్కా రానికి కృషి చేయాలని ఈసంద ర్భంగా ఎంపీపీ రామారావు ఎమ్మెల్యే జగదీశ్వరిని కోరారు.కొత్తూరు గ్రామా నికి ప్రస్తుతం ఇన్చార్జిగా ఉన్న గ్రామ రెవెన్యూ అధికారిని మార్పు చేసి నూతనంగా గ్రామ రెవెన్యూ అధికా రిని నియమించేందుకు చర్యలు చేపట్టాలని ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరిని తెలుగుదేశం పార్టీ నాయకులు పెద్దింటి శ్రీధర్ కోరారు. అనంతరం శాసనసభ్యులు మరియు ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరి మాట్లాడుతూ గరుగుబిల్లి మండల పరిషత్ అధ్యక్షులు ఉరిటి రామా రావుతో పాటు, పలువురు తెలుగు దేశం పార్టీ నాయకులు తెలియజేసిన సమస్యలను ప్రాధాన్యత క్రమంలో పరిష్కరించేందుకు చర్యలు చేపట్ట నున్నామని తెలిపారు.అదే విధంగా నియోజకవర్గ పరిధిలోని ఆయా గ్రామాలలోని ప్రజల సమస్యలు తెలుసుకునేందుకు ప్రజా దర్బార్ కార్యక్రమమును నిర్వహిస్తున్నామన్నారు.

# ఖాదీ అభివృద్ధికి ప్రభుత్వ సహకారం

**పాలకొండ, మేజర్ న్యూస్ :** చిక్కోలు చేనేత ఉత్పత్తిదారుల కంపెనీని వారు చేనేత వస్త్రాలు ప్రదర్శన స్టాల్స్ ను ఆంధ్రప్రదేశ్ విద్యాశాఖ మరియు ఐటి మంత్రివర్యులు నారా లోకేష్ సందర్శించారు. విజయవాడలో ఏర్పాటు చేసిన క్రాఫ్ట్ కౌన్సిల్ వారు నిర్వహించిన ప్రదర్శన స్టాల్స్ మంత్రివర్యులు విచ్చేసి పొందూరు ఖాది విశిష్టతను మరియు చేనేత ఉత్పత్తిదారులు ఇంకా అభివృద్ధికి ప్రభుత్వ సహకార అవసరము అన్ని విషయాల్లోనూ ఈ ప్రభుత్వ సహకరిస్తుందని తెలిపారు ఈ కార్యక్రమంలో నూక సన్యాసిరావు డైరెక్టర్ ఆర్ట్స్ సంస్థ వారు మాట్లాడుతూ ఈకంపెనీ ఆర్ట్స్ సంస్థ మరియు నాబార్డ్ వారి సహకారంతో బుర్జ మండలంలో ఉప్పినివలస గ్రామం ఆముదాలవలస మండలం శ్రీనివాసాచార్యులు పేటలో చేనేత కార్మికులతో ఏర్పాటు చేయడం జరిగింది ఈ కంపెనీ ద్వారా 500 మంది చేనేత ఉత్పత్తిదారులు పొందూరు ఖాది ద్వారా అధునాతన మోడల్స్ తో చీరలో డ్రెస్ మెటీరియల్ షర్టు ఫాంట్లు తయారుచేసి ఆన్లైన్ మరియు ఆఫ్లైన్లో మార్కెటింగ్ చేయడం జరుగుతుంది ఈ చేనేత ప్రదర్శనలో సందర్శించిన మంత్రి కి ఈ సంస్థ ప్రతినిధులు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బి అప్పలనాయుడు సీఈవో చిక్కోలు చేనేత ఉత్పత్తిదారుల కంపెనీ వారు మాట్లాడుతూ ఈ కంపెనీ ద్వారా ఆర్గానిక్ ఖాదీని ప్రోత్సహించడం జరుగుతుందని మహిళలకు చేనేత కార్మికులకు అధునాతన పద్ధతుల్లో శిక్షలు ఇచ్చి మార్పింగ్ చేయడం జరుగుతుందని ఈ అవకాశాన్ని చేనేత కార్మికులు బాగా ఉపయోగించుకుంటున్నారని తెలిపారు.

## ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరికి ఘన సన్మానం



**గరుగుబిల్లి, నవంబర్ 5, మేజర్ న్యూస్ :** కురుపాం నియోజకవర్గం శాసనసభ్యులు మరియు ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరికి రాష్ట్ర కొప్పుల వెలమ సంక్షేమం, అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ అక్కేన మధుసూదన రావు రాష్ట్ర నాటక రంగ అకాడమీ డైరెక్టర్ అంబటి తవిటినాయుడు (రాంబాబు), తోటపల్లి ట్రస్ట్ బోర్డు నూతన చైర్మన్ మార్కొండ పకీరునాయుడు, సంతో షపురం ఎంపీటీసీ ప్రతినిధి వేమల శ్రీనివాసరావు తదితరుల ఆధ్వర్యం లో శనివారం దేవస్థానం అధికారులు ఘనంగా సన్మానించారు.తోటపల్లి శ్రీవెంకటేశ్వరస్వామి మరియు కోదండరామస్వామి ఆలయాల నూతన ట్రస్ట్ బోర్డు నియామకానికి సంబంధించిన జీవోను విడుదల చేసిన సందర్భంగా శాసనసభ్యులు మరియు ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరిని ఘనంగా సత్కరించారు.ఈసందర్భంగా తోటపల్లి దేవస్థానం కార్యనిర్వాహణాధికారి బండ్లమూడి శ్రీనివాస్, జట్టు ఎగ్జి క్యూటివ్ ట్రస్ట్ డాక్టర్ డొల్లు పారి నాయుడు, దేవస్థానం సిబ్బంది గంట శ్రీధర్ నాయుడు, మార్కొండ మురళీ కృష్ణమూర్తినాయుడు తదితరులు పుష్పగుచ్చాలు అందజేసిన అనం తరం శాలువ కప్పి ఘనంగా సన్మా నించారు.ఈసందర్భంగా రాష్ట్ర కొప్పుల వెలమ సంక్షేమము మరియు అభివృద్ధి కార్పొ రేషన్ డైరెక్టర్ అక్కేన మధుసూదనరావు, రాష్ట్ర నాటక రంగం అకాడమీ డైరెక్టర్ అంబటి తవిటి నాయుడు (రాంబాబు), సంతోషపురం ఎంపిటిసి ప్రతినిధి వేమల శ్రీనివాసరావు, తోటపల్లి శ్రీ వెంకటేశ్వరస్వామి దేవస్థానం నూతన ట్రస్ట్ బోర్డు చైర్మన్ మార్కొండ పకీరునాయుడు, తదితరులు శాసనసభ్యులు మరియు ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరికి కృతజ్ఞతలు తెలిపారు.

## పాతరేగగ్రామంలో ముమ్మరంగా పారిశుధ్య పనులు



**రామభద్రపురం(మేజర్ న్యూస్)** : మండల పరిధిలో పాతరేగ గ్రామంలో పారిశుధ్య పనులు సర్పంచ్ ప్రతినిధి గొట్టాపు పైడిపూ నాయుడు పంచాయతీ కార్యదర్శి జగదీష్ఆధ్వర్యంలో పారిశుద్ధ్యపనులు చేపట్టారు ఈమధ్య వర్షాలు కురవడంతో బోరు బావిలో బీజింగ్ పౌడర్ కలిపి నీరును శుద్ధి చేశారు వీధి కాలువలలో బీజింగ్ జల్లి కాలువలు శుభ్రపరిచారు మంచినీటి ట్యాంకు దగ్గర పిచికారి మొక్కలను తొలగించి చుట్టుపక్కల పరిశుభ్రత చేయించారు.


## పోలీస్ స్టేషన్ ఆహ్లాదకరంగా ఉండేలా చూడాలి




**చీపురుపల్లి నవంబరు 8 మేజర్ న్యూస్ :** పోలీసు స్టేషన్ల పరిసరాలను సుందరంగా, ఆహ్లాదకరంగా తీర్చిదిద్దాలని పోలీస్ అధికారులను జిల్లా ఎస్పీ ఎ ఆర్ దామోదర్ ఆదేశించారు. స్థానిక పోలీస్ సర్కిల్ కార్యాలయానికి ఆయన శనివారం ఆకస్మికంగా సందర్శించారు. పోలీసు స్టేషనులో పనిచేసే సిబ్బందితో మమేకమై సమస్యలను అడిగి తెలుసుకొన్నారు. స్టేషనులో నమోదవుతున్న కేసుల తీరును అధికారులను అడిగి తెలుసుకొని, సిడి ఫైల్స్, రికార్డులను ఆయన పరిశీలించారు. పోలీసు స్టేషనుకు వచ్చే బాధితులు, వృద్ధులు, మహిళలు పట్ల అప్యాయంగా మాట్లాడి, వారి సమస్యలను శ్రద్ధగా విని, వారి సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు చేపట్టాలన్నారు. ప్రజలు సైబరు మోసాలకు గురికాకుండా అధికారులు గ్రామ స్థాయిలో సదస్సులు నిర్వహించి అవగాహన కల్పించాలన్నారు. నేరాలు జరిగిన తరువాత చర్యలు చేపట్టేకంటే నేరాలను నియంత్రించుటకు ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు. ప్రతీ వాహనదారుడు హెల్మెట్ ధరించే విధంగా చూడాలని, రహదారి భద్రత నియమాలు పాటించే విధంగా చర్యలు చేపట్టాలని అధికారులను ఎస్పీ ఆదేశించారు. ఈ తనిఖీల్లో చీపురుపల్లి డిఎస్పీ ఎస్ రాఘువులు, సీఐ జి శంకర్రావు, సిబ్బంది పాల్గొన్నారు.

# తోటపల్లి శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయంకు భక్తులు తాకిడి

### స్థానిక ఎస్ఐ షేక్ ఫకృద్దీన్ ఆధ్వర్యంలో బందోబస్తు – స్వామివారిని దర్శించుకునేందుకు బారులు తీరిన భక్తులు





**గరుగుబిల్లి,నవంబర్ 8, మేజర్ న్యూస్ :** పార్వతీపురం మన్యం జిల్లా గరుగుబిల్లి మండలం తోటపల్లి గ్రామంలో వేంచేసియున్న స్వయం భు ఉత్తరాంధ్ర తిరుపతిగా పేరు గాంచిన శ్రీవేంకటేశ్వరస్వామి వారి ఆలయంలో శనివారం ఆయా ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించారు.కార్తీకమాసం సంద ర్భంగా స్వామివారికి ఉదయం సుప్రభాతసేవ, ఆరాధన మంగళ శాసనములు,అభిషేకములు, తదితర పూజా కార్యక్రమాలు జరి గాయి.అనంతరం భక్తులకు సర్వద ర్శనముకు అనుమతించారు.భక్తులు ముందుగా తలనీలాలు సమర్పిం చుకుని శ్రీవిఘ్నేశ్వరస్వామిని, అభయాంజనేయస్వామిని,శ్రీసరస్వతి దేవిని దర్శించుకున్న అనంతరం శ్రీదేవి భూదేవి సమేత శ్రీవెంకటేశ్వర స్వామిని దర్శించుకున్నారు.భక్తులు ఎటువంటి ఇబ్బందులకు గురికా కుండా ఉండేలా భారీ క్యూలైన్లు, త్రాగునీటి సదుపాయంను దేవస్థానం కార్య నిర్వహణ అధికారి బండ్ల మూడి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు.ఆయా ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో తలలు వచ్చిన భక్తులు స్వామివారిని దర్శించుకు న్నారు.భక్తులకు టి టి డి ఎస్ టి ట్రస్టు ఆధ్వర్యంలో అన్న ప్రసాద వితరణ కార్యక్రమంను ఏర్పాటు చేశారు.ఏవిధమైన అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండేలా స్థానిక సబ్ ఇన్స్పెక్టర్ షేక్ ఫకృద్దీన్ పర్యవేక్షణలో బందోబస్తును ఏర్పాటు చేశారు.ఈకార్యక్రమంలో దేవస్థానం సిబ్బంది గంట శ్రీధర్ నాయుడు, తోటపల్లి టెంపుల్ డెవల ప్మెంట్ సేవా ట్రస్ట్ వ్యవస్థాపకులు డాక్టర్ డొల్లు పారినాయుడు, మార్కొండ పకీరునాయుడు, మోనంగి ప్రకాష్ రావు, తామడ దుర్గారావు, మార్కొండ వాసు దేవరావు, సంభంగి సత్యం మాస్టారు, మార్కొండ గౌరునాయుడు, శ్రీవారి సేవకులు, ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు.

## తోటపల్లి ట్రస్ట్ బోర్డు జిఓను విడుదల చేసిన ప్రభుత్వ విప్ జగదీశ్వరి



**గరుగుబిల్లి, నవంబర్ 8, మేజర్ న్యూస్ :** ఉత్తరాంధ్రలో చిన తిరుపతి గా ప్రసిద్ధి చెందిన తోటపల్లి శ్రీవెంకటే శ్వర స్వామి మరియు కోదండరామ స్వామి ఆలయాల నూతన ధర్మకర్తల మండలి నియామకానికి సంబంధిం చిన జీవోను కురుపాం నియోజ కవర్గం శాసనసభ్యులు మరియు ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరి శనివారం విడుదల చేశారు.ఈ మేరకు గుమ్మలక్ష్మీపురంలోని క్యాంపు కార్యాలయంలో ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరి పాటు రాష్ట్ర కొప్పుల వెలమ సంక్షేమం మరియు అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ అక్కేన మధుసూదనరావు,రాష్ట్ర నాటక రంగ అకాడమీ డైరెక్టర్ అంబటి తవిటినాయుడు(రాంబాబు),జట్టు ఎగ్జిక్యూటివ్ ట్రస్ట్ డాక్టర్ డొల్లు పారినాయుడు, నూతనంగా నియ మితులైన తోటపల్లి దేవస్థానం ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ మార్కొండ పకీరు నాయుడు, సంతోషపురం ఎంపీటీసీ ప్రతినిధి వేమల శ్రీనివాసరావు, దేవ స్థానం కార్యనిర్వహణ అధికారి బండ్ల మూడి శ్రీనివాస్, దేవస్థానం సిబ్బంది గంట శ్రీధర్ నాయుడు, మార్కొండ మురళీకృష్ణమూర్తి నాయుడు తదితరుల సమక్షంలో తోటపల్లి దేవస్థానం నూతన ట్రస్ట్ బోర్డు నియమానికి నియామకానికి సంబంధించిన జీవోను విడుదల చేశారు.తోటపల్లి శ్రీవెంకటేశ్వర స్వామి దేవస్థానం నూతన ధర్మకర్తల మండలి నియామకానికి సంబం ధించి గడిచిన కొద్ది నెలల క్రితం కురు పాం నియోజకవర్గ శాసనసభ్యులు మరియు ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరి ప్రతిపాదించిన మేరకు దేవాదాయ శాఖ ఉన్నతాధికారులకు తోటపల్లి దేవస్థానం అధికారులు ప్రతిపాదనలను పంపించడం జరిగింది. ఈనేపథ్యంలో ట్రస్ట్ బోర్డు చైర్మన్ తో పాటు ధర్మకర్తల మండలి సభ్యులను నియమిస్తూ జీవోను విడుదల చేయడంతో ఆజీవోను ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరి విడుదల చేశారు.


నూతన ట్రస్ట్ బోర్డ్ చైర్మన్గా తోటపల్లి గ్రామానికి చెంది న మార్కొండ పకీరునాయుడు,ధర్మ కర్తల మండలి సభ్యులుగా రెడ్డి రాజేశ్వరి,సంబంగి పకీరునాయుడు, గరుగుబిల్లి మీనా,వావిలపల్లి పద్మజ, ముచ్చకర్ల నారాయణరావు, ఆరిక జానకి, బొమ్మాలి సుభాషిని, భగవాన్ వరప్రసాద్ మిస్రో, ఎస్.లక్ష్మీ, మరడాన కృష్ణమునాయుడు లను నియమిస్తూ ఆంధ్రప్రదేశ్ ధార్మిక పరిషత్తు కార్యదర్శి కె రామచంద్ర మోహన్ ఉత్తర్వులు జారీ చేశారు. త్వరలోనే తోటపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ నూతన ట్రస్ట్ బోర్డు ప్రమాణస్వీకారం కార్యక్రమం జరుగుతుందని దేవస్థానం కార్యనిర్వ హణాధికారి బండ్లమూడి శ్రీనివాస్ తెలిపారు.

# భయమా.. బరితెగింపా..



- ఈ రెండింటికి చెక్ పడేనా..
- రిజిస్ట్రేషన్లు మాయాజాలానికి రైతుల బలి
- డాక్యుమెంట్ రైటర్లపై నిఘా పెంచిన ఏసిబి..
- భోగాపురం సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయ పరిధిలో కొనసాగుతున్న దాడులు

**భోగాపురం, నవంబర్ 8: మేజర్ న్యూస్ :** అక్కడ ఒక వైపు భయం.. మరోవైపు బరితెగింపు.. గత కొన్నేళ్లుగా ఆ శాఖలో జరుగుతున్న పరిణామాలను కూడా లెక్కచేయని అధికారుల తీరును బట్టి చూస్తే ఏమనుకోవాలో తెలీడంలేదు.. రాష్ట్రవ్యాప్తంగా పరిస్థితిని బట్టి చూస్తే రిజిస్ట్రార్ కార్యాలయ్యాల్లోనే ఎక్కువగా అవినీతి జరుగుతోందన్న వాస్తవ దృశ్యాలు మీడియాలో కోకోల్లాలుగా వస్తున్నాయి. దీనంతటికీ శాఖ నిర్వహణ లోపమా.. అక్కడ పనిచేస్తున్న అధికార యంత్రాంగంలో తతంగమా.. అర్థం కావడం లేదు. విజయనగరం జిల్లాలో గత ఐదేళ్లలో ఏసీబీ నిర్వహించిన దాడులను బట్టి చూస్తే అనేక అవినీతి తిమింగలాల గుట్టు రట్టయింది. రైతుల కన్నీటి ధారలతోనే పంటను పండించిన ఈ భూములు నేడు దగా కోరుల చేతిలో చిక్కుకొని.. చాలా ప్రాంతాల్లో అదే భూముల్లోని రైతుల ఆత్మహత్యలు చేసుకున్న సంఘటనలు ఎన్నో ఉన్నాయి. భూములు అనుభవంలో ఉన్నవాడు ఒకడు రికార్డుల్లో ఒకరు వీరి మధ్యన సఖ్యత కుదిరిచ్చేందుకు




బ్రోకర్.. ఇదే అదునుగా గ్యాలంలో పడిన రైతుల గోడు వర్ణనాతీతం.. రికార్డుల తారుమారు చేసే ప్రక్రియతో పాటు తప్పుడు రిజిస్ట్రేషన్ల తంతు మొదలై నిజమైన రైతు బలవుతున్నాడు. ఇకపై ఆ భయాన్ని పోగొట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం ప్రశంసించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఇలాంటి కార్యాలయాలు నిఘా నీడలో ఉన్నంతవరకు రైతులకు న్యాయం జరుగుతుందని ఆశతో అడుగు వేద్దాం. భోగాపురం సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో జరుగుతున్న ఏసీబీ సోదాల్లో కీలకమైన వాస్తవాలను బయటకు తీసేందుకు ఆయా శాఖాధికారుల కసరత్తు ముమ్మరం చేశారు. ప్రధానంగా కొందరు డాక్యుమెంట్ రైటర్లను కూడా పరిగణలోకి తీసుకొని విచారిస్తున్నట్లు సమాచారం. ఈ ఏడాదిలో రిజిస్ట్రేషన్లకు సంబంధించి వ్యాపార లావాదేవీలు ఏ మేరకు జరిగాయో, ఎవరెవరు దీంట్లో లబ్ధి పొందారో అన్న అంశాలు త్వరలోనే వెల్లడి కానున్నాయి.

# ప్రజలను సైబరు నేరాలు, మోసాలు పట్ల చైతన్యపర్చాలి : ఎస్పీ



**విజయనగరం క్రైమ్, నవంబరు 8, మేజర్ న్యూస్ :** విజయనగరం జిల్లా వంగర, ఆర్.ఎ.వలస పోలీసు స్టేషన్లును జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్ నవంబరు 8న సందర్శించారు. జిల్లా ఎస్పీ పోలీసు స్టేషన్ల పరిసరాలను పరిశీలించి, స్టేషను ప్రాంగణాలను సుందరంగా, ఆహ్లాదకరం గా తీర్చిదిద్దాలని అధికారులను ఆదేశించారు. పోలీసు స్టేషనులో వని చేసే పోలీసు సిబ్బందితో మమేకమై, వారి వివరాలను, సమస్యలను జిల్లా ఎస్పీ అడిగి తెలుసుకొన్నారు. అనంతరం, పోలీసు స్టేషనులో నమోదవుతున్న కేసుల తీరును అధికారులను అడిగి తెలుసుకొని, సిడి ఫైల్స్, రికార్డులను జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్, ఐపీఎస్ మాట్లాడుతూ పోలీసు స్టేషనుకు వచ్చే బాధితులు, వృద్ధులు, మహిళలు పట్ల అప్యాయంగా మాట్లాడి, వారి సమస్యలను శ్రద్ధగా విని, వారి సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు చేపట్టాలన్నారు. సైబరు మోసాలు, నేరాలు జరుగుతున్న తీరు గురించి ప్రజలను చైతన్యపర్చాలని, డిజిటల్ అరెస్టు,ఆధార్ దుర్వినియోగం, పార్సిల్స్ డ్రగ్స్ ఉన్నాయని, మానవ అక్రమ రవాణ చేస్తున్నట్లుగా కేసు నమోదైందని, సిబిఐ లేదా సుప్రీం కోర్టు న్యాయమూర్తి మాట్లాడుతున్నట్లుగా వచ్చే వాట్సాప్ కాల్స్ను నమ్మకుండా ప్రజలను చైతన్యపర్చాలని, ప్రజలకు సైబరు మోసాలకు గురికాకుండా అధికారులు గ్రామ స్థాయిలో సదస్సులు నిర్వహించి, అవగాహన కల్పించాలన్నారు. నేరాలు జరిగిన తరువాత చర్యలు చేపట్టేకంటే నేరాలను నియంత్రించుటకు ముందస్తు చర్యలు చేపట్టాల న్నారు. పోలీసు స్టేషను పరిధిలో నివసించే రౌడీ షీట్లు, సస్పెక్ట్ షీట్లు కలిగిన వ్యక్తులను ఏవిధంగా మోనటరింగు చేయాలన్న విషయంపై అధికారులకు జిల్లాఎస్పీ పలు సూచనలు చేసారు. చెడు నడత కలిగిన వ్యక్తులపై ప్రత్యేకంగా నిఘా పెట్టాలని, వారి ప్రవర్తనను ఎప్పటికప్పుడు గమనిస్తుండాలన్నారు.

రహదారి ప్రమాదాలను నియంత్రించేందుకు ప్రతీ వాహనదారుడు హెల్మెట్ ధరించే విధంగా చూడాలని, రహదారి భద్రత నియమాలు పాటించే విధంగా చర్యలు చేపట్టాలని అధికారులను జిల్లా ఎస్పీ ఆదేశించారు. చిన్న వయస్సు కలిగిన వారిపై లైంగిక వేధింపులు జరగకుండా చూడాలని, స్కూల్ను మహిళా సంరక్షణ పోలీసులు సందర్శించి, వారికి గుడ్ టచ్, బ్యాడ్ టచ్ వంటి సున్నితాంశాలు పట్ల అవగాహన కల్పించాలన్నారు. ఎవరైనా వారి పట్ల అసభ్యకరంగా ప్రవర్తిస్తే, వారు తల్లిదండ్రులు లేదా ఉపాధ్యాయలకు సమాచారం అందించే విధంగా వారిని చైతన్యపర్చాలన్నారు. మహిళా సంరక్షణ పోలీసులు పాఠశాల విద్యార్థినులకు పోక్సో చట్టాలు పట్ల అవగాహన కల్పించే విధంగా చర్యలు చేపట్టాలని అధికారులను జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్ ఆదేశించారు. ఈ తనిఖీల్లో చీపురుపల్లి డిఎస్పీ ఎస్.రాఘవులు, ఎస్బీ సిఐ ఎ.వి.లీలారావు, రాజాం రూరల్ సిఐ హెచ్.ఉపేంద్రరావు, రాజాం సిఐ కే.అశోక్ కుమార్, ఎస్ఐలు షేక్ శంకర్, వి.బాలకృష్ణ మరియు ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా 12వ తేదీన పెద్ద ఎత్తున వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ



**– వైయస్సార్సీపీ విజయనగరం జిల్లా అధ్యక్షులు చిన్న శ్రీను**

**విజయనగరం టౌన్, నవంబరు 8, మేజర్ న్యూస్ :** జిల్లా పార్టీ అధ్యక్షులు,జడ్పీ చైర్మన్,భీమిలి నియోజకవర్గ సమన్వయకర్త మజ్జి శ్రీనివాస రావు (చిన్న శ్రీను) విజయనగరం ధరంపురి తన క్యాంప్ కార్యాలయం లో పత్రిక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో చిన్న శ్రీను మాట్లాడుతూ..విద్య , వైద్యం ప్రజల కనీస హక్కు అని ఇప్పుడు కూటమి ప్రభుత్వం వీటిని ప్రజలకు దూరం చేస్తోందన్నారు. మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ఈనెల 12వ తేదీన పెద్ద ఎత్తున వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భారీ ర్యాలీలు నిర్వహిస్తున్నామన్నారు. దీనికి సంబంధించి కోటి సంతకాల సేకరణ ఇప్పటికే మొదలయ్యిందనీ, ప్రజలలో భారీ స్పందన వచ్చిందన్నారు. అమరావతి నిర్మాణానికి ఒకవైపున వేల కోట్లు అప్పులు తెస్తున్నారనీ , మరొకవైపు గత 17 నెలల్లో 2 లక్షల కోట్లకు పైగా అప్పులు చేశారనీ , కానీ ఒక మెడికల్ కాలేజీకి 500 కోట్లు ఈ ప్రభుత్వం ఎందుకు కేటాయించలేకపోతోందనీ ప్రశ్నించారు. ఆరోగ్యశ్రీని ఆపేశారనీ, దీంతో పేదలు నానా అవస్థలు పడుతున్నారనీ, డయాలసిస్ పేషెంట్లకు దిక్కు లేకుండా పోయిందన్నారు. కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు ప్రతిసారి భోగాపురం ఎయిర్పోర్ట్ వద్దకు వెళ్లి ఫోటోలు దిగి, 91 శాతం పనులు పూర్తి అయ్యాయని అసత్యాలు చెబుతున్నారన్నారు. మా వైఎస్ఆర్సిపి ప్రభుత్వంలో ఈ ఎయిర్పోర్టుకు సంబంధించి 2,203 ఎకరాల భూ సేకరణ చేసాం అని, 527 నిర్వాసిత కుటుంబాలకు పరిహారాన్ని అందించామని, మా హాయంలో 23% పనులు పూర్తి చేశామన్నారు. ఇప్పుడు కూటమి ప్రభుత్వం ఈ ఎయిర్పోర్టుకు సంబంధించి కొత్తగా ఏమైనా అనుమతులు గాని, నిర్మాణాలు గానీ చేపట్టిందా అని ప్రశ్నించారు. గత మా వైఎస్ఆర్సిపి ప్రభుత్వంలో అమలైన పథకాలకు పేర్లు మార్చడం , మా హాయంలో చేసిన పనులను టిడిపి నేతలు తమ ఖాతాలో వేసుకోవడం తప్ప ఈ 17 నెలల్లో వీరు చేసింది కొత్తగా ఏమైనా ఉందా అన్నారు. ఇటీవల సంభవించిన తుఫాన్ ధాటికి జిల్లాలో పంటలు తీవ్రంగా దెబ్బతిన్నాయనీ, వాటికి సంబంధించి పంట నష్టాన్ని అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి పూర్తిస్థాయిలో అంచనా వేసి, ప్రభుత్వానికి నివేదించాలన్నారు. తడిచిన, రంగు మారిన ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేయాలనీ గోనెసంచులను ప్రభుత్వమే రైతులకు అందించాలని కోరుతున్నాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి రాష్ట్ర కార్యదర్శులు నేక్కల నాయుడు బాబు, జిల్లా ప్రధాన కార్యదర్శులు ఇప్పలి అనంత్, నరసింహ మూర్తి, గొర్ల రవి, వేణు, వైస్సార్సీపీ ఎస్సీ సెల్ అధ్యక్షులు జైహింద్ కుమార్ పాల్గొన్నారు.

# సైబరు నేరాలు, డ్రగ్స్, నేరాల నియంత్రణల పట్ల గ్రామాల్లో చైతన్య పరచాలి

**– జిల్లా ఎస్పీ దామోదర్**



**గుర్ల,నవంబరు 8, మేజర్ న్యూస్ :** సైబర్ నేరాలు డ్రగ్స్, సఖి యాప్ట్ నేరాలు నియంత్రణ తదితర అంశాలపై ప్రజల్లో చైతన్యం పెంచాలని జిల్లా ఎస్పీ దామోదర్ సూచించారు. శనివారం గుర్ల పోలీస్ స్టేషన్లను సందర్శించిన ఆయనకు డిఎస్పి రాఘవులు పుష్పగుచ్చం అందజేసి సాదర స్వాగతం పలికారు.పోలీసు స్టేషన్ల పరిసరాలను పరిశీలించి, స్టేషను ముందు అభివృద్ధి చేయడాన్ని చూసిన ఆయన ఎస్ఐ నారాయణరావును ప్రశంసించారు. అనంతరం, పోలీసు స్టేషనులో నమోదవుతున్న కేసుల తీరును అడిగి తెలుసుకొని,రికార్డులను పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ పోలీసు స్టేషనుకు వచ్చే బాధితులుతో అప్యాయంగా మాట్లాడి, వారి సమస్యలను శ్రద్ధగా విని సమస్యలను పరిష్కరించేందుకు తగిన చర్యలు చేపట్టాలన్నారు.ప్రజలకు సైబరు మోసాలకు గురికాకుండా గ్రామ స్థాయిలో సదస్సులు నిర్వహించి, అవగాహన కల్పించాలన్నారు. నేరాలు జరిగిన తరువాత చర్యలు చేపట్టేకంటే నేరాలను నియంత్రించుటకు ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు. పోలీసు స్టేషను పరిధిలో చెడు నడత కలిగిన వ్యక్తులపై ప్రత్యేకంగా నిఘా పెట్టాలని, వారి ప్రవర్తనను ఎప్పటికప్పుడు నిఘా పెట్టాలన్నారు. చిన్న వయస్సు కలిగిన వారిపై లైంగిక వేధింపులు జరగకుండా చూడాలని, పాఠశాలలో గుడ్ టచ్, బ్యాడ్ టచ్ వంటి సున్నితాంశాలు పట్ల అవగాహన కల్పించాలన్నారు. ఎవరైనా వారి పట్ల అసభ్యకరంగా ప్రవర్తిస్తే,వారు తల్లిదండ్రులు లేదా ఉపాధ్యాయలకు సమాచారం అందించే విధంగా వారిని చైతన్య పర్చాలన్నారు.పోక్సో చట్టాలు పట్ల అవగాహన కల్పించే విధంగా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. చీపురుపల్లి డిఎస్పీ ఎస్.రాఘవులు,సిఐ శంకర్ రావు, ఎస్సై నారాయణరావు సిబ్బంది పాల్గొన్నారు.

# బొబ్బిలి ఎమ్మెల్యే బేబీనాయనని కలిసిన తాడేపల్లిగూడెం ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాసరావు



బొబ్బిలి, నవంబర్ 08: మేజర్ న్యూస్ : తాడేపల్లిగూడెం నియోజకవర్గం ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాసరావు శనివారం బొబ్బిలి కోటలో ఎమ్మెల్యే ఆర్.వీ.ఎస్.కె.కె.రంగారావు (బేబీ నాయన)ని మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది.. ఈ సందర్భంగా కూటమి ప్రభుత్వ పరిపాలన, ప్రభుత్వ పథకాల అములును గురించి ఇరువురు చర్చించుకున్నారు. అలాగే బొబ్బిలి నియోజకవర్గ నాయకులను ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాసరావు కి ఎమ్మెల్యే బేబీనాయన పరిచయం చేశారు. అనంతరం, మున్సిపల్ చైర్మన్ శ్రీ రాంబర్కి శరత్ తో బొలిశెట్టి శ్రీనివాసరావు మాట్లాడి, బొబ్బిలి పట్టణంలో వారు చేపడుతున్న కార్యక్రమాలను గురించి అడిగి తెలుసుకుని, మరింత అభివృద్ధి చెయ్యాలని కొన్ని సలహాలను సూచించారు.

# ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను అందజేత



**బొబ్బిలి, నవంబర్ 08: మేజర్ న్యూస్ :** పార్టీలకు అతీతంగా కష్టంలో ఉన్న ప్రతిఒక్కరినీ ఆదుకుంటున్న కూటమి ప్రభుత్వం అని ఎమ్మెల్యే బేబీనాయన తెలిపారు. ఈ మేరకు బొబ్బిలి నియోజకవర్గంలో ఎవరికైనా కష్టం వస్తే మొదట గుర్తుకువచ్చే పేరు బేబీనాయన వారు ఏ రాజకీయ పార్టీకి సానుభూతిపరుడో అనే ఆలోచన తన మనసులోకి రానివ్వకుండా, కష్టం అని వచ్చే ప్రతిఒక్కరికీ సహాయపడతారు.మన నియోజకవర్గంలో కొందరు పౌరుల ఆరోగ్యసమస్యలు మరియు వారి ఆర్థిక పరిస్థితుల దృష్ట్యా, గౌరవ ముఖ్యమంత్రి గారి సహాయనిధి నుంచి ఆర్థిక సహాయం అందేలా కృషి చేసి, సీఎం సహాయనిధి చెక్కులను గౌరవ ఎమ్మెల్యే ఆర్.వీ.ఎస్.కే.కే. రంగారావు (బేబీ నాయన) శనివారం బొబ్బిలి కోటలో లబ్దిదారులకు అందజేశారు. చెక్కులు అందుకున్న వారిలో కొల్లి రేవతికి రూ1,25,921, గంటా నారాయణమ్మకి రూ1,24,520, పప్పల శాంతమ్మ కి లిరూ1,20,389, గుల్లిపల్లి రజనికి రూ1,16,158, చుక్క గగన్కి లిరూ97,358, గుంట కుమారికి లిరూ55,684, మత్స ధనలక్ష్మికి రూ51,048, అలజంగి దినేష్కి రూ90.405, కుచ్చర్లపాటి వెంకట కృష్ణమూర్తి రాజుకి రూ50,000, కోవల్లూరి నాగరత్నం కి రూ49,811, లొట్టి కళాధర్ రావు కు రూ 40,787, బొడ్డు కావ్యకి రూ30,000, చీకల మోహనరావు కి రూ25,000, లెంక లక్ష్మికి లిరూ23,400, ఎమ్మెల్యే బేబినాయన చెక్కులను అందజేశారు.

# కోటి సంతకాల సేకరణ' కార్యక్రమంలో పాల్గొన్న సర్పంచ్ వసుంధర



**బొబ్బిలి, నవంబర్ 08: మేజర్ న్యూస్ :** మాజీ ముఖ్యమంత్రి వైస్సార్సీపీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి పిలుపుతో, మాజీ శాసనసభ్యులు శ్రీ శంబంగి వెంకట చిన అప్పలనాయుడు ఆదేశాల మేరకు కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో కమ్మవలస సర్పంచ్ పిల్లా వసుంధర పాల్గొన్నారు. ఈ మేరకు బొబ్బిలి మండలం, కమ్మ వలస పంచాయతీ, ముత్తావలస గ్రామ ఎస్సీ కాలనీలిలో సంతకాల సేకరణ కార్యక్రమంలో కమ్మ వలస సర్పంచ్ పిల్లా వసుంధర పాల్గొన్నారు. గ్రామంలో ఉన్న ప్రజలు, మహిళలు, యువత కు అవగాహన కల్పిస్తూ ప్రభుత్వ మెడికల్ కాలేజీలు, ప్రభుత్వ వైద్యశాలలు, మనకు అవసరమా కాదా అనే విషయాన్ని తెలియచేస్తూ, ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా సంతకాల సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు.

# స్థానిక సంస్థలు, మున్సిపల్ ఎన్నికలకు జనసైనికులు సన్నద్ధం కావాలి

**- జనసేన నర్సీపట్నం నియోజకవర్గ ఇన్ ఛార్జ్ సూర్యచంద్ర పిలుపు**

**నర్సీపట్నం, నవంబరు 8, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ లో త్వరలో జరగనున్న స్థానిక సంస్థలు, మున్సిపల్ ఎన్నికలకు జనసైనికులు సన్నద్ధం కావాలని జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్చార్జ్ రాజాన వీరసూర్యచంద్ర పిలుపునిచ్చారు. శనివారం నర్సీపట్నం మున్సిపాలిటీ 8వ వార్డు రామారావుపేటలోని గల జనసేన పార్టీ నియోజకవర్గ కార్యాలయంలో నియోజకవర్గంలోని నాలుగు మండలాల ముఖ్య నాయకులు, మున్సిపాలిటీ నాయకులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సూర్యచంద్ర మాట్లాడుతూ స్థానిక ఎన్నికలు, మున్సిపల్ ఎన్నికల త్వరలో జరగనున్న నేపథ్యంలో ఇప్పటి నుంచే పార్టీ శ్రేణులంతా క్రియాశీలకంగా పని చేయాల్సిన అవసరం ఉందన్నారు. జనసేన పార్టీ సిద్ధాంతాలు, పార్టీ అధ్యక్షులు, ఉ పముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆశయాలను ప్రజల్లోకి తీసుకువెళ్లి స్థానిక ఎన్నికలను కైవసం చేసేందుకు అంతా సిద్ధం కావాలని చెప్పారు. జనసేనకు కేటాయించే స్థానాల్లో విజయం సాధించాలనే పట్టుదలతో పని చేయాలన్నారు. స్థానిక సంస్థల్లో పార్టీ అభ్యర్థులను గెలిపించి



జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ కు కానుకగా ఇవ్వాలని కోరారు. పార్టీకి నష్టం కలిగించే పనులు ఎవరు చేసినా ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. అందరు కలిసికట్టుగా ఉండి పార్టీ అభ్యున్నతి కోసం శ్రమించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ ఉమ్మడి విశాఖ జిల్లా రూరల్ ఉపాధ్యక్షులు వూడి చక్రవర్తి, పార్టీ జిల్లా సెక్రటరీలు అల్లాడ సురేష్, పంచాడ హరినాధ్, గొలుగొండ మండల అధ్యక్షులు గండెం దొరబాబు, నర్సీపట్నం సీనియర్ నాయకులు, పిఏసిఎస్ డైరెక్టర్ రేగుబళ్ల శివ, మోపాడ సత్యప్రసాద్, వాసం వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన కాఫీ కార్మికులకు కనీస వేతనం చెల్లించాలి



**అరకులోయ, నవంబర్ 8, మేజర్‌న్యూస్:** ఈ ప్రాంతంలోని కాఫీ తోటల్లో పనిచేస్తున్న గిరిజన కాఫీ కార్మికులకు కనీస వేతనం చెల్లించాలని గిరిజన కాఫీ కార్మికుల సంక్షేమ సంఘం జాతీయ నాయకుడు గెమ్మెలి. చిన్నబాబు డిమాండ్ చేశారు. కాఫీ కార్మికుల ప్రయోజనార్థం కాఫీ కార్మికుల నూతన కార్యవర్గం ఎన్నికలు నిర్వహించిన అనంతరం ఆయన విలేకరులతో శనివారం మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా అరకు కాఫీ కు మంచి గిరాకీ ఉందన్నారు. దేశ,విదేశాల్లో అరకు కాఫీకి డిమాండ్ ఉన్నప్పటికీ కాఫీ తోటల్లో పనిచేస్తున్న గిరిజన కార్మికులకు మాత్రం అరకొర వేతనం ఇచ్చి చేతులు దులుపుకుంటున్నారని ఆయన విమర్శించారు. గంటలతో సంబంధం లేకుండా గిరిజన కాఫీ కార్మికులతో కాపీ తోటల్లో పనిచేస్తున్న ఏపీ ఎఫ్ డి సి చాలీచాలని వేతనం చెల్లించడం భావ్యం కాదని ఆయన పేర్కొన్నారు.ఒకవైపు కార్పొరేట్ సంస్థలకు ఈ ప్రాంతంలో పండించే కాపీతో వ్యాపారం చేయడానికి విచ్చలవిడిగా అనుమతులు ఇస్తూ ఇక్కడున్న గిరిజన సహకార సంస్థకు నిధులు కేటాయించడంలో మాత్రం కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకోవడం లేదన్నారు. గిరిజన కాఫీ కార్మికుల సంక్షేమ సంఘం నూతన కార్యవర్గం 25 మంది కాఫీ కార్మికులతో ఏర్పాటు చేసినట్టు ఆయన చెప్పారు.సంఘం ప్రధాన కార్యదర్శిగా బి.విజయలక్ష్మి, ఉపాధ్యక్షులుగా బి.లక్ష్మి లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందన్నారు.నూతన కార్యవర్గం కాఫీ తోటల్లో స్థానికులకు పని కల్పించేందుకు,కార్మికులకు కనీస వేతనం రోజుకు 400 రూపాయలు ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు.అదేవిధంగా ఈ ఎఫ్ పీ ఎఫ్ ఇన్సూరెన్స్ సదుపాయం కల్పించేందుకు, గిరిజన కాఫీ కార్మికులకు గుర్తింపు కార్డులు మంజూరు చేసేందుకు,రోజుకుఎనిమిది గంటలు మాత్రమే కార్మికులు పనిచేసే విధంగా చర్యలు తీసుకోవాలని గిరిజన కాఫీ సంక్షేమ సంఘం జాతీయ నాయకుడు గెమ్మెలి.చిన్న బాబు కోరారు.

## 10న నాగులపల్లి సోలాల మహోత్సవం



**అచ్యుతాపురం, నవంబర్ 9, మేజర్‌న్యూస్:** ఎలమంచిలి నియోజకవర్గ మునగపాక మండలం నాగులపల్లి గ్రామంలో జరగనున్న శ్రీ శ్రీ శ్రీ పార్వతి సాంబ మూర్తుల శూలముల మహోత్సవం పోస్టర్లను ఆవిష్కరణ చేసిన గౌరవ శాసనసభ్యులు శ్రీ సుందరపు విజయ్ కుమార్ గారు ఉత్తరాంధ్ర జనసేన పార్టీ వ్యవహారాల ఇన్చార్జ్ శ్రీ సుందరపు వెంకట సతీష్ గారు. పోస్టర్లు ఆవిష్కరణ చేశారు యొక్క కార్యక్రమంలో. ఎలమంచిలి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ నాయకులు దొడ్డి శ్రీనివాసరావు మండల తెలుగుదేశం పార్టీ నాయకులు పోలమరశెట్టి నాగు నాగులపల్లి గ్రామపంచాయతీ ఉపసర్పంచ్ గోసాల గోవింద్ రాజులు మాజీ ఉపసర్పంచ్ మొల్లేటి ఆదినారాయణ ఆలయ కమిటీ వారు ఆంద్రా మల్లేష్. జువ్వాల హరిప్రసాద్ కొణతాల రమేష్ ఆడారి గణేష్ తదితరులు. పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు

**- కొండకర్ల పాఠశాల విద్యార్థి ఎంపిక**

**అచ్యుతాపురం, నవంబర్ 8, మేజర్‌న్యూస్:** జడ్పీహెచ్ఎస్ గాజువాక లో జరిగిన అండర్ 14 రాష్ట్రస్థాయి సెలక్షన్లో అనకాపల్లి జిల్లా, అచ్యుతాపురం మండలం, కొండకర్ల హైస్కూల్ లో 8వ తరగతి చదువుతున్న పి. కావ్య రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికైనది. ఈనెల 26, 27, 28 తేదీలలో కృష్ణాజిల్లాలో



జరుగు రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీల్లో పాల్గొంటుంది. ఈ విద్యార్థిని పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె శ్రీనివాసరావు వ్యాయామ ఉపాధ్యాయులు రాము ఉప్పాడ, ఉపాధ్యాయ సిబ్బంది, పాఠశాల తల్లిదండ్రుల కమిటీ చైర్మన్ కృష్ణారావు అభినందనలు తెలియజేశారు.

## ఉత్తమ ప్రదర్శనకు ప్రశంసా పత్రాలు అందజేత

**అచ్యుతాపురం, నవంబర్ 8, మేజర్‌న్యూస్:** ఈనెల 2వ తేదీ నుండి 7వ తేదీ వరకూ అనకాపల్లిలో జరిగిన మొట్టమొదటి పుస్తక మహోత్సవంలో సావిత్రీబాయి ఫూలే ఘనతను తెలుపుతూ కొండకర్ల జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు చేసిన నృత్య ప్రదర్శనను అభినందిస్తూ



నిర్వహణ కమిటీ వారు సమకూర్చిన ప్రశంసా పత్రాలను పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె శ్రీనివాసరావు విద్యార్థులకు అందజేశారు.


## మా ఊరి వెంకన్న ప్రీ రిలీజ్, పోస్టర్ ఆవిష్కరణ



**అచ్యుతాపురం, నవంబర్ 9, మేజర్‌న్యూస్:** యజ్ఞశ్రీ పిక్చర్స్ నిర్మాణ సారథ్యంలో, మునగపాక వాసులు వెలవలపల్లి కోటేశ్వర శర్మ నిర్మాతగా, డా. కోరుకొండ గోపీకృష్ణ దర్శకత్వంలో రూపొందిన "మా ఊరి వెంకన్న" చిత్రం ఈ నెల 14వ తేదీన విడుదల కానుంది.ఈ సందర్భంగా మునగపాకలోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం ప్రాంగణంలో ప్రీ రిలీజ్ ఈవెంట్ శనివారంఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి గ్రామ పెద్దలు, సినిమా యూనిట్ సభ్యులు పాల్గొనగా, పోస్టర్ ఆవిష్కరణ మరియు ప్రీ రిలీజ్ వేడుకకు ముఖ్య అతిథిగా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి మరియు శ్రీ ధర్మ ఫౌండేషన్ చైర్మన్ కర్రి సాయికృష్ణ, అనకాపల్లి పార్లమెంట్ వైసిపి సమన్వయకర్త బొడ్డేడ ప్రసాద్, రాష్ట్ర గవర కార్పొరేషన్ చైర్మన్ మల్ల సురేంద్ర, హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడిన సాయికృష్ణ చిత్ర యూనిట్‌కి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలుపుతూ, ఈ సినిమా ఘన విజయాన్ని సాధించాలని ఆకాంక్షించారు. అలాగే ఈ చిత్రం ద్వారా గ్రామానికి, దర్శకుడికి, నిర్మాతకు మంచి పేరు రావాలని కోరారు.అదేవిధంగా ఆయన మాట్లాడుతూ, "ప్రతీ ఒక్కరిలో ఆధ్యాత్మిక భావాలు ఉండాలి. ఆ భావనతోనే ఈ నెల 16వ తేదీ ఉదయం అనకాపల్లిలో మోర్నింగ్ షోకు సొంత నిధులతో 100 మందికి 'మా ఊరి వెంకన్న' సినిమాను చూపించనున్నాను" అని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షుడు పెంటకోట విజయ్ , జడ్పీటిసి పెంటకోట స్వామి సత్యనారాయణ, ఎంపీటీసీలు సూరిశెట్టి రాము, బి గణేష్ సినిమా యూనిట్ సభ్యులు, గ్రామ పెద్దలు, ప్రజలు భారీగా పాల్గొన్నారు.

## గంజాయి వల్ల కలిగే నష్టాలపై విద్యార్థులకు అవగాహన..

**దుంబ్రిగుడ, నవంబర్ 08, మేజర్‌న్యూస్:** మండల కేంద్రం దుంబ్రిగుడ ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థిని, విద్యార్థులకు పోలీస్ శాఖ ఈగల్ టీం ఆధ్వర్యంలో గంజాయి వల్ల కలిగే అనర్ధాలపై శనివారం అవగాహన పరిచారు. ఈ సందర్భంగా గంజాయి



పండించడంతోపాటు రవణ చేయడం, సేవించడం చట్టరీత్య నేరమని, ఇటువంటి చెడు పనులకు పాల్పడితే కఠిన చర్యలతో పాటు జైలు శిక్ష విధించడం జరుగుతుందని అవగాహన కార్యక్రమంలో విద్యార్థులకు చెప్పారు. ప్రతి ఒక్కరు చెడు వ్యసనాలకు దూరంగా ఉండి విద్య పై దృష్టి పెట్టి బంగారు భవిష్యత్తును ఎంచుకోవాలని విద్యార్థులకు పరివర్తన కార్యక్రమంలో అవగాహన పరిచారు. ఈ కార్యక్రమంలో పోలీస్ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సిద్ధ వినాయకుడిను దర్శించుకున్న తెలుగుదేశం పార్టీ యువ నాయకుడు ప్రగడ రాజు

**అచ్చుతాపురం, నవంబర్ 8, మేజర్‌న్యూస్:** మండలంలో ఎం జగన్నాధపురం గ్రామంలో వినాయక చవితి సందర్భంగా ఏర్పాటుచేసిన సిద్ధి వినాయకుని ఊరేగింపుకు వేళయింది ఈ గ్రామంలో ప్రతి సంవత్సరము మూడు నెలలు వినాయక పూజలు చేసి అణుపు కార్యక్రమం జరుపుతారు ఈ అనుపు కార్యక్రమం శనివారం అనగా భారీ ఎత్తున ఊరేగింపు కొనసాగుతుందని కమిటీ సభ్యులు తెలిపారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎలమంచిలి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి మరియు రాష్ట్ర రహదారుల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ ప్రగడ నాగేశ్వరరావు కుమారుడైన తెలుగుదేశం పార్టీ యువ నాయకులు ప్రగడ రాజు పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ ఐ టి డి పి నియోజకవర్గం అధ్యక్షులు పతివాడ చిన్నం నాయుడు గ్రామ ఉపసర్పంచ్ సేనాపతి వెంకటేష్ మాజీ ఎంపీటీసీ పీల్లా కాసు బాబు వీసం నానాజీ బద్ది తాతాజీ భీమిలి కిషోర్ బుద్దిరెడ్డి కన్నబాబు సంతోష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు అచ్యుతాపురం మండలం ఎమ్ . జగన్నాధపురం గ్రామంలో కమిటీ వారి ఆహ్వానం మేరకు సిద్ధి వినాయకుని సంబరం సందర్భంగా వినాయకుని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన యువ నాయకులు ప్రగడ రాజు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కరెడ్ల ప్రకాష్, ఐటీడీపీ నియోజకవర్గం అధ్యక్షులు పతివాడ చిన్నమనాయుడు, గ్రామం ఉప సర్పంచ్ సేనాపతి వెంకటేష్, మాజీ ఎంపీటీసీ పీలా కాసు బాబు, వీసాం నానాజీ, బద్ది తాతాజీ, భీముని కిషోర్ బుదిరెడ్డి కన్నబాబు, సంతోష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# 30 మంది రక్తదానం

**– ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా చైర్మన్ పి. జగన్ మోహన్ రావు**




**శ్రీకాకుళం, నవంబరు 8, మేజర్‌న్యూస్:** ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీకి 30 మంది దాతలు రక్తదానం చేసినట్లు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా చైర్మన్ పి. జగన్ మోహన్ రావు చెప్పారు. వందేమాతరం 150 సంవత్సరాలు పూర్తి చేసుకొన్న సందర్భంగా "రక్తదానం చేయ్యండి – ప్రాణదాతలు కండి అనే నినాదంతో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సహకారంతో శనివారం రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ శిబిరంలో 30 మంది దాతలు రక్తదానం చేసినట్లు వివరించారు. రక్తదానం చేసిన వారికి ఆయన రక్త దాతలకు అభినందనలు తెలుపుతూ రెడ్ క్రాస్ పతకం, సర్టిఫికెట్ అందజేశారు. ఈ కార్యక్రమమునకు పెంకి చైతన్య కుమార్, రెడ్ క్రాస్ సొసైటీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## మాజీ స్పీకర్ తమ్మినేని గృహంలో భక్తిశ్రద్ధలతో అయ్యప్ప పడి పూజ



**ఆమదాలవలస, నవంబర్ 8, మేజర్‌న్యూస్:** మాజీ స్పీకర్ తమ్మినేని సీతారాం స్వగృహంలో శనివారం అయ్యప్ప పడిపూజను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. మాజీ స్పీకర్ తమ్మినేని సీతారాం తనయుడు తమ్మినేని చిరంజీవి నాగ్ అయ్యప్ప స్వామి మాలధారణ చేయడంతో శనివారం పడిపూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అయ్యప్ప స్వాములు, భవాని దీక్ష తీసుకున్న వారందరికీ పూజకు ఆహ్వానించి, భిక్షను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ముందుగా పడి పూజకు రకరకాల పూలతో అలంకరణలు చేసి, అభిషేకాలు, విశేష పూజలు, భజన పాటలు ఆలపించారు. అనంతరం గురుస్వాములకు సన్మానాలు చేసి ఆశీర్వాదాలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో భక్తులు పాల్గొన్నారు.

## ఘనంగా భక్త కనకదాసు జయంతి వేడుకలు



**శ్రీకాకుళం, నవంబర్ 8, మేజర్‌న్యూస్:** భక్త కనసాదాసు ప్రధాన రచనలు కన్నడంలో చర్చించినట్లు ఇన్ చార్జ్ జిల్లా రెవెన్యూ అధికారి లక్ష్మణమూర్తి తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు శ్రీశ్రీ భక్త కనసాదాసు 516 వ జయంతి వేడుకలు సందర్భంగా శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో శ్రీశ్రీ భక్త కనకదాసు చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా శ్రీ శ్రీ కనకదాసు నరసింహ స్తోత్రం, రామధ్యాయ మంత్రం, మోహన తరంగిని అనే కవిత్వాలను చర్చించినట్లు వివరించారు. నలచరిత్ర, హరిభక్తిసార, తదితర రచనలను కన్నడంలో చర్చించినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ పరిపాలనాధికారి జి.ఎ.సూర్యనారాయణ, కలెక్టరేట్ సిబ్బంది, బిసి సంక్షేమ శాఖ అధికారులు, బిసి సంఘం నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలతో విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు

**–సాఫ్ట్‌బాల్ ఛాంపియన్ షిప్ పోటీలను ప్రారంభించిన : ఎమ్మెల్యే కూన రవికుమార్**



**ఆమదాలవలస, డిసెంబర్ 8, మేజర్‌న్యూస్:** క్రీడలతో విద్యార్థులకు మంచి భవిష్యత్తు ఉంటుందని ఆమదాలవలస ఎమ్మెల్యే, పియుసి చైర్మన్, రాష్ట్ర సాఫ్ట్ బాల్ అసోసియేషన్ అధ్యక్షులు కూన రవికుమార్ అన్నారు. గుంటూరు జిల్లాలో సత్తెనపల్లిలో 12వ పురుషుల సీనియర్ ఇంటర్ డిస్ట్రిక్ట్ సాఫ్ట్‌బాల్ ఛాంపియన్‌షిప్ పోటీలను శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రవికుమార్ మాట్లాడుతూ సాఫ్ట్‌బాల్ ఆటతో యువతలో క్రమశిక్షణ, శారీరక దృఢత్వం, జట్టు భావనను పెంపొందిస్తుందని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రతిభావంతులైన క్రీడాకారులను గుర్తించి, జాతీయ స్థాయికి తీసుకెళ్లడమే అసోసియేషన్ లక్ష్యమని అన్నారు. యువత క్రీడల పట్ల మక్కువ పెంచుకోవాలని తద్వారా ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కూడా వస్తాయని సూచించారు. క్రీడలు వల్ల శారీరక దృఢత్వంతో పాటు మానసిక ఉల్లాసం లభిస్తుందని అన్నారు. రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుంచి వచ్చిన జట్లు ఈ పోటీల్లో పాల్గొనడంతో క్రీడాకారులకు శుభాకాంక్షలు తెలియజేశారు. క్రీడా మైదానంలో మెరుగైన ప్రదర్శన చూపించాలని ఆకాంక్షించారు. క్రీడల్లో గెలుపు ఓటములు సమానంగా భావించాలన్నారు. నేటి ఓటమి రేపటి గెలుపుకు పునాది కావాలన్నారు. ఆత్మస్థైర్యంతో పోటీల్లో తలపడితే గెలుపే లక్ష్యంగా దూసుకుపోతారని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా క్రీడా అధికారులు, సాఫ్ట్‌బాల్ అసోసియేషన్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# సిక్కోలు పుస్తక మహోత్సవం విజయవంతం చేయండి



**కొత్తూరు, నవంబర్ 08, మేజర్‌న్యూస్:** శ్రీకాకుళం మున్సిపల్ గ్రౌండ్ లో ఈ నెల 11నుండి 20 వరకు జరగనున్న పుస్తక మహో త్సవం ను విజయవంతం చేయాలని ప్రజా సంఘాల నేత సిర్ల ప్రసాదరావు, దండు ప్రకాశరావు, యం అప్పారావు సంయుక్తంగా పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా కొత్తూరు లో పుస్తక మహోత్సవం పోస్టర్ ని కొత్తూరులో ఆవిష్కరించారు. ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, న్యాయవాదుల సంఘాల ప్రతినిధులు ఆవిష్కరణ కార్యక్రమంలో లో పాల్గొన్నారు.ఎంతో మంది గొప్ప కవులు,రచయితలు, కవులు, కళా కారులకు జన్మనిచ్చిన నేల శ్రీకాకుళం మని అధ్యయన శీలురు, సభ్యుదయ వాదులు, శాంతి, సామరస్యం,వారుగా శ్రీకాకుళం వాసులు రాష్ట్రం లో పేరెన్నికగల వారన్నారు.ప్రతీ రోజు సాయంత్రం వైజ్ఞానిక ప్రదర్శన,సైన్స్ పై అవగాహన కార్యక్రమాలు,మ్యూజిక్ షో ఉంటుందన్నారు.అదేవిధంగా రాత్రి జానపద కళాప్రదర్శనలు తప్పెటగుళ్ళు కోలాటం ,జాముకుల పాట , ఎరుకుల పాట,దిరస్సా నృత్యం, సాంప్రదాయ కళారూపాలు, ఉంటాయని అన్నారు.వేదిక వద్దే విద్యార్థుల చేత వ్యాసరచన పోటీలు, చిత్రలేఖనం ,క్విజ్ పోటీలు నిర్వహణ ఉంటాయని , విజేతలకు బహుమతులు అందజేయనున్నట్లు వెల్లడించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయ, ఉద్యోగ సంఘ నాయకులు, టి గణపతిరావు,దండు ప్రకాశరావు, చింతాడ ప్రసాదరావు,నిమ్మక అప్పన్న తదితరులు పాల్గొన్నారు.

# బయోడైవర్సిటీ క్రాప్ తో భూసారం...



**నరసన్నపేట, నవంబర్ 8, మేజర్‌న్యూస్:** నరసన్నపేట మండలం రావులవలస యూనిట్ మాకివలస రైతు సేవా కేంద్రం వద్ద ప్రకృతి వ్యవసాయ విధానములో రబీ అపరాలలో %=ఙూ% విత్తనాలు కిట్లు రైతులకు అందుబాటులో ఉండే విధంగా సిద్ధం చేయడం జరిగింది.ఈ %=ఙూ%(రబీ డ్రై స్లోయింగ్ )విత్తనాలు కిట్లులో ఉండే విత్తనాలు గోంగూర, తోటకూర, అలసంద, బెండ, గోరుచిక్కుడు, పాలకూర, కొత్తిమీర, బీర, కంది, ముల్లంగి, కట్టె జనుము 11 రకాలు విత్తనాలు రెండున్నర కేజీలు 11 కేజీల అపరాల్లో కలుపుకొని చల్లుకోవాలి. ఈ విధంగా చల్లడం వల్లన అపరాలతో పాటు నెలరోజుల నుండి ఆరు నెలల ఆదాయం వచ్చే పంటలు తీయొచ్చు. అదేవిధంగా బయోడైవర్సిటీ క్రాప్ చేయడం వల్లన భూసారం పెరుగుతుంది, ప్రధాన పంటకు తెగులు, పురుగుల ఆశించవుని. వివిధ రకాల సూక్ష్మజీవులు అభివృద్ధి చెందుతాయిని ప్రకృతి వ్యవసాయ మాస్టర్ ట్రైనర్ తోట. రమణ రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయ సిబ్బంది యూనిట్ ఇంచార్జ్ కె. రాజేశ్వరమ్మ, ఐసిఆర్పి కమలమ్మ, రమాదేవి, లీలావతి, సింహాద్రిమ్మ గ్రామ రైతులు పాల్గొన్నారు.

## రాళ్లు తేలిన రహదారుల మరమ్మతుకు డిమాండ్



**అరకులోయ, నవంబర్ 8, మేజర్‌న్యూస్:** అధ్వానంగా తయారైన దానిరంగిని,భరెంగిబంధ గ్రామాల రహదారులను వెంటనే మరమ్మత్తులు చేయాలని గిరిజనులు డిమాండ్ చేశారు. మాడగడ పంచాయతీ దానిరంగిని కూడలి నుంచి బస్కీ పంచాయతీ బరెంగిబంధ రహదారులకు మరమ్మత్తులు చేయాలని ప్రభుత్వాన్ని కోరుతూ గిరిజనులు శనివారం ఆందోళన చేపట్టారు.సిపిఎం మండల ప్రధాన కార్యదర్శి కిండంగి. రామారావు నేతృత్వంలో పలు గ్రామాల గిరిజనులు ఆందోళన చేపట్టి నినాదాలు చేశారు. ఈ సందర్భంగా సిపిఎం మండల శాఖ ప్రధాన కార్యదర్శి కిండంగి. రామారావు మాట్లాడుతూ దానిరంగిని నుంచి భరెంగిబంధ వరకు గల తారు రోడ్డు రాళ్లు తేలిపోయి అధ్వానంగా తయారయ్యిందన్నారు. రహదారులకు గండ్లు పడి చిద్రంగా తయారవ్వడంతో వాహనాల రాకపోకలకు ఇబ్బంది కలుగుతోందని ఆయన వాపోయారు.ఈ మార్గంలో మండలంలోని మాడగడ, బస్కీ పంచాయతీలకు చెందిన గిరిజనులే కాకుండా అనంతగిరి,హుకుంపేట మండలాలకు చెందిన వేలాదిమంది గిరిజనులు, గిరిజనేతరులు ప్రయాణిస్తుంటారని ఆయన తెలిపారు.ఇటీవల కురిసిన భారీ వర్షాలకు రహదారులన్నీ కోతకు గురయ్యాయన్నారు. దీంతో అనారోగ్యానికి గురైన గిరిజనులు ఆసుపత్రులకు వెళ్లలేక నానా అవస్థలు పడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు పాలకులు అధికారులు తక్షణ చర్యలు చేపట్టి శిథిలావస్థకు చేరిన రహదారులకు మరమ్మత్తులు చేయించి గిరిజనులకు రవాణా సదుపాయం కల్పించాలని సిపిఎం నాయకుడు కిండంగి. రామారావు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ కె. రామన్న, పీసా కమిటీ సభ్యులు, మాడగడ, బస్కీ పంచాయతీలకు చెందిన వార్డు మెంబర్లు కె.భీమన్న, కె.రవి, కె. లక్ష్మణ్, చిన్నంనాయుడు, సుబ్బారావు, భగవాన్, మొష్య, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## టౌన్ ఏ.ఈ గా బి రామ్ చరణ్ గుప్తా

నరసన్నపేట, నవంబర్ 8, మేజర్‌న్యూస్: నరసన్నపేట విద్యుత్ సబ్‌స్టేషన్ టౌన్ ఏ.ఈ గా బి రామ్ చరణ్ గుప్తా శనివారం బాధ్యతలు స్వీకరించారు. విశాఖపట్నంలో పనిచేస్తూ పదోన్నతిపై నరసన్నపేటకు బదిలీ అయ్యారు. నరసన్నపేట పట్టణంలోని వినియోగదారులకు మెరుగైన విద్యుత్ సేవలు అందించేందుకు తన వంతు కృషి చేస్తానని ఏ. ఈ రామ్ చరణ్ గుప్తా తెలియజేసారు. నరసన్నపేట పట్టణంలో ఏఈగా సేవలు అందించిన కోటేశ్వరరావు కోటబొమ్మాళి బదిలీపై వెళ్లారు.



## వందేమాతరం నినాదంతో స్వాతంత్ర్య సాధన...



నరసన్నపేట, నవంబర్ 8, మేజర్‌న్యూస్: నరసన్నపేట పట్టణంలో నేచర్ సేవ్ సొసైటీ ఆధ్వర్యంలో వందేమాతరం 150 సంవత్సరాల విశిష్టతను తెలియజేస్తూ శనివారం ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. భారతదేశ స్వతంత్ర ఉద్యమ చరిత్రలో వందేమాతరం జాతి ఐక్యత నినాదం అని, బ్రిటిష్ వారి పాలన తరిమి కొట్టిన నినాదంగా వందేమాతరం నిలిచిందని నేచర్ సేవ్ సొసైటీ వ్యవస్థాపకులు లుకలాపు రంజిత్ కుమార్ అన్నారు. నాటినుండి నేటి వరకు వందేమాతరం భారతీయుల స్ఫూర్తి కి ప్రతీక అని, ప్రతి భారతీయుడు వందేమాతరం అంటూ ముందుకు సాగడం జాతి ఐక్యతకు చిహ్నంగా, రాబోయే తరాలు కూడా వందేమాతరాన్ని ఆదరిస్తూనే ఉంటాయని, తరాలు మారినా వందేమాతరం నినాదం ప్రజల గుండెల్లో తీపి గుర్తుగా మిగులుతుందని రంజిత్ కుమార్ అన్నారు. ఈ కార్యక్రమంలో కోరుకొండ శాంతారావు, నేచర్ సేవ్ సొసైటీ సభ్యులు పాల్గొన్నారు.

## రైతులకు గిట్టుబాటు ధరను కల్పించండి...!

మెలియాపుట్టి, నవంబర్ 8, మేజర్‌న్యూస్: రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలను కల్పించి రైతులను ఆదుకోవాలని సివిల్ సప్లై ఎండీ సేనాపతి ఢిల్లీరావు కు పాతపట్నం నియోజకవర్గం బీజేపీ సమన్వయకర్త డా. సలాన శరత్ కుమార్ కోరారు. శనివారం ఆయన స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా శరత్ కుమార్ మాట్లాడుతూ... ఇటీవల మొంథా తుఫాను నేపథ్యంలో పంటలకు చాలా నష్టం వాటిల్లిందని రైతులకు గిట్టుబాటు ధర కల్పించి ఆదుకోవాలని వినతిపత్రం అందజేశారు. అనంతరం పీడీఎస్ బియ్యాన్ని అక్రమంగా తరలిస్తున్న వారి పై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.



## విద్యార్థులు విద్యతోపాటు క్రీడలు ఉండాలి

కోటబొమ్మాళి, నవంబరు 8, మేజర్‌న్యూస్: విద్యార్థులు విద్యతోపాటు క్రీడలు కూడా ఉండాలి ఆంధ్ర క్రికెట్ కోచ్ కుప్పల శ్రీనివాసరావు అన్నారు. శనివారం ఆయన ఆదిత్య పాఠశాలలో క్రీడా మైదానం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులకు క్రీడలపై అవగాహన కల్పించి విద్యార్థులతో క్రికెట్, సెటిల్, టెన్నిస్ తదితర ఆటలను ఆడించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ శిమ్మ అప్పన్న, కరస్పాండెంట్ చింతు రాజారావు, ప్రిన్సిపాల్ గొద్దు ధర్మేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



## కోటి సంతకాల సేకరణలో ధర్మాన రామ్ మనోహర్



శ్రీకాకుళం, నవంబర్ 8, మేజర్‌న్యూస్: శ్రీకాకుళం మండలం కళ్లేపల్లి పంచాయతీ లో ప్రభుత్వ వైద్య కళాశాల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ చేపట్టిన కోటి సంతకాల సేకరణ కార్యక్రమం లో యువనేత ధర్మాన రామ్ మనోహర్ నాయుడు పాల్గొన్నారు. వారితో పాటు మండల అధ్యక్షులు చిట్టి జనార్ధనరావు మాజీ AMC ముకళ్ళ తాతబాబు, సర్పంచ్ గంగు నరేంద్ర కుమార్, ఎంపిటిసి రుప్ప అప్పలసూరి ఎంపిటిసి బాన్న కిషోర్, ఎంపిటిసి ఐ వి సత్యనారాయణ, సిమ్మా భీమ్మరావు,నక్క సత్యనారాయణ, బోర కామేశ్వరరావు, కళ్లేపిల్లి గోవిందరావు, మోకాళ్ళ నీలం,సూర్యనారాయణ, అధపాక త్రినాథ్, దొంపక గణపతి, అప్పయాదవ్ వైఎస్ఆర్సీపీ కార్యకర్తలు , మహిళలు యువత అందరూ పాల్గొన్నారు.

## ఘనంగా గౌసుల్ అజమ్ వారి గ్యార్మీ షరీఫ్



విశాఖపట్నం, నవంబర్ 8, మేజర్‌న్యూస్: జీవీఎంసీ 44వ వార్డు ముస్లిం తాటి చెట్ల పాలెంలో మొహమ్మదియన్స్ యూత్ ఆధ్వర్యంలో ఘనంగా గౌసుల్ అజమ్ వారి గ్యార్వీ షరీఫ్ వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం సాయంత్రం అసర్ నమాజు అనంతరం ఖురాన్ దైవ గ్రంథం పఠనం జరిగింది. 6 గంటలకు మగ్రిబ్ నమాజు అనంతరం గందోత్సవం ఊరేగింపుగా జరిగింది. రాత్రి 9 గంటలకు ఇషా నమాజ్ అనంతరం ఫాతిహా దరూద్ ప్రత్యేక ప్రార్థనలు జరిగాయి. శనివారం మగ్రిబ్ నమాజ్ అనంతరం హైదరాబాద్ కు చెందిన ఆధ్యాత్మిక గురువు హజరత్ అల్లామా మౌలానా అన్సర్ రజా ఖాద్రి వారిచే ఆధ్యాత్మిక ప్రసంగం జరిగింది. ఈ ప్రసంగంలో గౌసుల్ అజమ్ వారి జీవిత చరిత్ర, ఆయన తోటి వారి పట్ల చూపిన ప్రేమ కరుణ, ఆయన తన జీవితంలో చేపట్టిన సత్కార్యాలు తదితర అంశాలను క్లుప్తంగా వివరించారు. అనంతరం ప్రపంచ శాంతి కోసం ప్రత్యేక ప్రార్థనలు జరిపారు. అంగరంగ వైభవంగా అన్న ప్రసాద వితరణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో విశాఖ నలుమూలల నుండి వేలాదిగా పాల్గొన్నారు.

## రెడ్‌క్రాస్ అనకాపల్లి జిల్లా కమిటీ వార్షిక సమావేశం

అనకాపల్లి, నవంబర్ 8, మేజర్‌న్యూస్: ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ అనకాపల్లి జిల్లా కమిటీ వార్షిక సర్వ సభ్య సమావేశం శనివారం సాయంత్రం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జరిగింది. ఈ సమావేశంలో విశాఖపట్నం జిల్లా రెడ్‌క్రాస్ శాఖ చైర్మన్ సి. బాలసతీష్ ఆధ్వర్యంలో కొత్త కమిటీని ఏర్పాటు చేశారు. జిల్లా రెవెన్యూ అధికారి వై సత్యనారాయణ రావు సమక్షంలో నిర్వహించారు. అనకాపల్లి జిల్లా రెడ్‌క్రాస్ చైర్మన్‌గా డాక్టర్ గ్రంధి శేష కుమార్, వైస్ చైర్మన్‌గా పి. సురేశ్వర్‌రావు, ట్రెజరర్‌గా పి. కృష్ణం రాజు ఎన్నికయ్యారు. సమావేశంలో గత సంవత్సరంలో చేపట్టిన రక్తదాన శిబిరాలు, ఆరోగ్య శిబిరాలు, విపత్తు సహాయక చర్యలు, యువ రెడ్‌క్రాస్ కార్యకలాపాలపై సమీక్ష నిర్వహించబడింది. రాబోయే సంవత్సరానికి ప్రణాళికలు, సేవా కార్యక్రమాల విస్తరణపై చర్చ జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి వై. సత్యనారాయణరావు మాట్లాడుతూ, రెడ్‌క్రాస్ సమాజానికి అండగా నిలిచే సేవా సంస్థ అని , అత్యవసర పరిస్థితుల్లో ప్రజలకు అవసరమైన సాయాన్ని అందించడం ప్రతి సభ్యుడి బాధ్యతగా ప్రజా సేవలో నిబద్ధతతో పనిచేయాలని అన్నారు. కార్యక్రమంలో రెడ్‌క్రాస్ సభ్యులు, వైద్యులు, స్వచ్ఛంద కార్యకర్తలు పాల్గొన్నారు.



## జనజాతీయ గౌరవ దివాస్ నీ విజయవంతం చేద్దాం

– బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు పీవీఎన్ మాధవ్



పాడేరు, నవంబర్ 08, గిరిజన స్వాతంత్ర్య సమర యోధుడు భగవాన్ బిర్సా ముండా జయంతి (జనజాతీయ గౌరవ దివాస్ ) నీ అందరూ సమిష్టిగా పని చేసి విజయవంతం చేద్దాం అని బీజేపీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు పీవీఎన్ మాధవ్ పిలుపు నిచ్చారు, శనివారం పాడేరు లోని ఎన్జిఒ కార్యాలయం వద్ద జనజాతి గౌరవ దివాస్ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన గిరిజన తెగల పెద్దల సమావేశం లో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొన్నారు, ముందుగా భారత మాత, భగవాన్ బిర్సా ముండా చిత్రపటాల వద్ద జ్యోతి ప్రజ్వలన చేసి, పూల మాలలు వేసి నివాళులు అర్పించారు, అనంతరం పాడేరు, అరకు, రంపచోడవరం, పార్వతీపురం నుంచి వచ్చిన వివిధ గిరిజన ఉప తెగల పెద్దలతో భగవాన్ బిర్సా ముండా జయంతి నిర్వహణ గురించి చర్చించి, పలు అభిప్రాయాలను సేకరించారు, అనంతరం ఆయన మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం గిరిజన స్వాతంత్ర సమర యోధులు త్యాగాలు మరువలేనిదని అన్నారు, అందులో ప్రముఖులు భగవాన్ బిర్సా ముండా ఆంగ్లేయులను ఎదిరించి 25 ఏళ్ళకే ప్రాణ త్యాగం చేసారని అన్నారు, గిరిజనులను ఏకం చేసి ఆధ్యాత్మిక మార్గం లో తీసుకు వెళ్లి విదేశీ మూకల ఆగడాలను అరికట్టడం లో సఫలం అయ్యారని పేర్కొన్నారు, వారి త్యాగలను గుర్తించిన గౌరవ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నేతృత్వం లోని కేంద్ర ప్రభుత్వం నవంబర్ 15 నీ జనజాతీయ(గిరిజన) గౌరవ దివాస్ గా ప్రకటించి గిరిజన ప్రజల ఆత్మ గౌరవాన్ని నిలబెట్టారన్నారు, కావున గిరిజన ప్రజల తరుపున నరేంద్ర మోదీ కి ధన్యవాదములు తెలుపుతున్నామని అన్నారు, నవంబర్ 15 న బిర్సా ముండా జయంతి సందర్భంగా 16 వ తేదీన పాడేరు లోని జూనియర్ కళాశాల వద్ద ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం లోని అన్ని గిరిజన తెగల ప్రజలు,బీజేపీ, టీడీపీ, జనసేన పార్టీ శ్రేణులు, ఉద్యోగ, ఉపాధ్యాయ,గిరిజన సంఘాల ను కలుపుకొని భారీ బహిరంగ సభను నిర్వహించుకోవటం కోసం విశేషప్రయత్నం చేస్తున్నాం అన్నారు, రాష్ట్రం లోని ముఖ్య మైన వ్యక్తులు అతిధులుగా పాల్గొంటారని అన్నారు, గిరిజన ప్రజలు అందరూ కలిసి జనజాతీయ గౌరవ దివాస్ నీ నిర్వహించుకుని అదే రోజు భగవాన్ బిర్సా ముండా కాంశ్య విగ్రహ ప్రతిష్ట చేద్దాం అన్నారు, ఈ కార్యక్రమం లో బీజేపీ రాష్ట్రప్రధాన కార్యదర్శి మట్ట ప్రసాద్,ఎస్టి కమిషన్ చైర్మన్ బొజ్జి రెడ్డి,ఆంధ్ర వనవాసి కళ్యాణ్ ఆశ్రమం క్షేత్ర సంఘటన కార్యదర్శి తాడేపల్లి రామకృష్ణ, రాష్ట్ర సంఘటన కార్యదర్శి ఆదినారాయణ, బీజేపీ జిల్లా అధ్యక్షులు మఠం శాంత కుమారి,బీజేపీ గిరిజన మోర్చా రాష్ట్ర అధ్యక్షులు పాంగి రాజారావు,రాష్ట్ర కార్యదర్శి స్వప్న కుమారి, కేతినేని సురేంద్ర మోహన్,మాజీ మంత్రి మణికుమారి,జానపద కలలు, సృజనాత్మక అకాడమీ చైర్మన్ గంగులయ్య, ట్రైకర్ డైరెక్టర్ కూడ కృష్ణ రావు, టూరిజం డైరెక్టర్ కిల్లు రమేష్ నాయుడు,ఎస్టి కమిషన్ సభ్యులు కిల్లో సాయిరాం,వనవాసి కళ్యాణ్ ఆశ్రమం ప్రతినిధులు సన్యాసి నాయుడు, లకే రవీంద్ర పాత్రుడు,వైస్సార్సీపీ మహిళ అధ్యక్షులు కురుస పార్వతమ్మ,జనసేన అరకు నియోజకవర్గం ఇంచార్జి శెట్టి చిరంజీవి, జనసేన నాయకులు శెట్టి ఆనంద్,మైనారిటీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి పెనుమాక రవికుమార్, బీజేపీ పూర్వ జిల్లా ప్రధాన కార్యదర్శి సల్ల రామకృష్ణ బీజేవైఎం నాయకులు గోపాల పాత్రుడు, పాంగి మత్స్య కొండ బాబు, ఏబీవీపీ నాయకులు అంగనైని ఆనంద్, జేసీసీ జిల్లా చైర్మన్ రామారావు దొర, ముక్కి శేషాద్రి,గిరిజన తెగల ప్రతినిధులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

సూర్య



## బీహార్ ఎన్నికల ఫలితాలు

# ఇండియా కూటమికి అనుకూలం గా ఉండవచ్చు

**– లక్కోజు శివరామ**



**విశాఖపట్నం, నవంబర్ 8, మేజర్‌న్యూస్:** బీహార్ ఎన్నికల సందర్భంగా ఈనెల 14వ తేదీన రానున్న ఎన్నికల ఫలితాలు ఇండియా కూటమికి అనుకూల ఫలితాలు రావచ్చు అని ప్రముఖ వాస్తు మరియు జ్యోతిష్య పండితులు విశ్వకర్మ లక్కోజు శివరామ ఒక ప్రకటనలో తెలియజేశారు బీహార్ శాసనసభ ఎన్నికల్లో ఎన్డీఏ ప్రభుత్వానికి మరింత ప్రచారం అవసరం ఉండవచ్చునని ఎందుకంటే జ్యోతిష్య శాస్త్రంలోని నవగ్రహ సంచారం గోచారం ప్రకారం ఎన్నికల తేదీలు 6, 11 మరియు ఓట్ల లెక్కింపు తేది 14 వ తారీకును పరిశీలించగా ప్రజల నుంచి ఎన్డీఏ ప్రభుత్వానికి కొంత వ్యతిరేకత ఉండవచ్చునని ఇండియా కూటమికి అనుకూలమైన ఫలితాలు రావచ్చునని ఆయన అభిప్రాయపడ్డారు.

## వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా కనకమహాలక్ష్మి అమ్మవారి ఉత్సవ టికెట్లు విక్రయాలు..

**(విశాఖ సిటీ : మేజర్ న్యూస్)**

కనకమహాలక్ష్మి అమ్మవారి మార్గశిర మాసం దర్శనం టికెట్స్ వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా బుకింగ్ ఏర్పాటు చేస్తున్నట్లు ఆలయ అధికారులు తెలిపారు. శ్రీ కనకమహాలక్ష్మీ అమ్మవారి దేవస్థానం నందు తేది.21-11-2025 నుండి తేది. 19-12-2025 వరకు నిర్వహించబోవు మార్గశిరమాసోత్సవములు సందర్భంగా మార్గశిరమాసోత్సవము సేవలు అనగా మార్గశిర పంచామృతాభిషేకం లక్ష్మీవారం రూ.10,000/- మరియు మార్గశిర లక్ష్మీవారం మినహా మిగతా రోజులలో పంచామృతాభిషేకం రూ.3,000/- మరియు మార్గశిర విశిష్ట దర్శనము టిక్కెటు 2.500/- తో సహా వాట్సప్ గవర్నెన్స్ ద్వారా ఇవ్వనున్నారు.

## చైర్మన్ ఇండియా హెబిటాట్ సెంటర్ సందర్శన



**విశాఖపట్నం, నవంబర్ 8, మేజర్‌న్యూస్:** ఢిల్లీలో కేంద్ర గృహ, పట్టణ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో జరుగుతున్న జాతీయ సదస్సుకు రాష్ట్ర ప్రభుత్వం తరుపున ప్రాతినిధ్యం వహించిన వీఎంఆర్డీఏ చైర్మన్ ఎం వి ప్రణవ్ గోపాల్, జాయింట్ కమిషనర్ కె రమేశ్ తమ పర్యటన లో భాగంగా శనివారం ఢిల్లీలో పేరొందిన ఇండియా హ్యాబిటెట్ సెంటర్ ను సందర్శించారు. విశాఖలో వీఎంఆర్డీఏ నేతృత్వంలో సుమారు 8.8 ఎకరాల స్థలంలో పీపీపీ విధానంలో ఇండియా హ్యాబిటెట్ సెంటర్ తరహాలో ఈస్ట్ కోస్ట్ హ్యాబిటెట్ సెంటర్ ను నిర్మించేందుకు ఇప్పటికే ప్రతిపాదనలు చేశారు. ఇందులో భాగంగా ఢిల్లీలో ఇండియా హ్యాబిటెట్ సెంటర్ ను పరిశీలించారు.

# అవంతి డిగ్రీ కళాశాల లో ఘనంగా 2025 ఫ్రెషర్స్ డే వేడుకలు





**తగరపువలస, నవంబర్ 8, మేజర్‌న్యూస్:** అవంతి విద్యా సంస్థల అధినేత ముత్తంశెట్టి శ్రీనివాసరావు ఆదేశాలతో అవంతి డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ రామకృష్ణ ఆద్వర్యంలో శనివారం తగరపువలస అవంతి డిగ్రీ కళాశాల లో ప్రెషర్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహించి నూతన విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ వేడుకలకు ముఖ్య అతిథులు గా ఆంద్రా యూనివర్సిటీ సి.డి.సి డీన్ డా.టి.వి క్రిష్ణ, భోగాపురం సి.ఐ కే.దుర్గా ప్రసాద్, భీమిలి యస్సై యం.బరత్ కుమార్ రాజ్, బ్రహ్మ కుమారీ సేవా పీఠం కుమారి పార్వతి లు హాజరయ్యారు. ముఖ్య అతిథులకు కళాశాల యాజమాన్యం ఘన స్వాగతం పలికారు. విద్యార్థినులు వందేమాతరం గేయం ఆలపించగా ముఖ్య అతిథులు జ్యోతి ప్రజ్వలన చేసి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం అవంతి డిగ్రీ కళాశాల విద్యార్థులు ప్రదర్శించిన సాంప్రదాయంతో పాటు నవీన ఆటపాటలు అందరిని అలరించాయి. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు ఆంద్ర యూనివర్సిటీ సి.డి.సీ డీన్ డా.టి.వి కృష్ణ విద్యార్థులు ను ఉద్దేశించి మాట్లాడుతూ వంద కొత్త మొఖాలు – లక్షల కలలు తో విద్యార్థులు కశాశాల లో అడుగు పెడతారని, ప్రెషర్స్ డే అనేది నూతన విద్యార్థులు కు స్వాగతం పలికి జూనియర్స్ తమ సీనియర్లు ను తెలుసుకోవడానికి తోటివారితో స్నేహ భావంగా ఉండటానికి గొప్ప సమయంతో కూడిన మంచి అవకాశం లాంటిదని, దీని వలన జూనియర్లు సీనియర్లు మద్య స్నేహ పూర్వక వాతావరణం నెలకొంటుందని, ప్రాచీన కాలపు అవంతి రాజ్య ప్రస్థానం అదే రీతిన విద్య గనుల నిధి గా ఉండి విద్యార్థులు భవిష్యత్తు ఉన్నత స్థాయి లో ఉండాలనిఆశయం తో అవంతి అని పెట్టడం జరిగిందిని, పట్టుదలతో చదివి ఉన్నత స్థాయి కిఅందరూ ఎదగాలనిఆయన అన్నారు. అనంతరం భీమిలిసిఐ దుర్గా ప్రసాద్ మాట్లాడుతూ ఎదిగే క్రమంలో మీరు మీ నడవడికను కోల్పోకూడదని, విద్య అభ్యాసన తో పాటు మీరు క్రమశిక్షణ ను ప్రాముఖ్యం గా అలవర్చుకోవాలని, ఎంతో మంచి భవిష్యత్తు ఉన్న మీరు మత్తు పదార్థాలకు, చెడు వ్యసనాలకు చాలా దూరంగా ఉండాలని, ఎప్పుడైతే మీరు వీటికి దగ్గర అవుతారో అప్పటి నుంచే మీ బంగారు భవిష్యత్తు నాశనానికి పునాది పడుతుందని, మీ జీవితాలు నాశనం అవుతాయి కనుక మంచి మార్గంలో నడుస్తూ ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని, ర్యాగింగ్ లకు దూరంగా ఉండాలని వీటి వలన మీపై క్రిమినల్ కేసులు నమోదు అయి మీ భవిష్యత్తు పాడవుతుందని, మీపై నేరచరితుడు అనే ముద్ర పడుతుందని, ఇలాంటి వి సమాజంలో మీ కుటుంబం పై ప్రభావం చూపుతాయి కనుక వీటికి ఎంత దూరంగా ఉంటె విద్యార్థులు అంత మంచిదని ఆయన హితవు పలికారు .ఈ కార్యక్రమం లో ఆంద్రా యూనివర్సిటీ డీన్ డా.టి.వి కృష్ణ,బోగాపురం సి.ఐ కే దుర్గా ప్రసాద్, భీమిలి యస్సై యం.భరత్ కుమార్ రాజ్, అవంతి కళాశాల డైరెక్టర్ డా.కే.చంద్ర శేఖర్, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ పి.రామకృష్ణ, డిగ్రీ కళాశాల అధ్యాపకులు,పిడి లు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# టిటిడి వారి కార్తీక దీపోత్సవ వేదిక మార్పు



**విశాఖపట్నం, నవంబర్ 8, మేజర్‌న్యూస్:** తిరుమల తిరుపతి దేవస్థానములు (టీటీడీ), తిరుపతి వారు నగరంలో నిర్వహించనున్న శ్రీ మహాలక్ష్మి గోదా సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి వారి కార్తీక దీపోత్సవం వేదికను బీచ్ రోడ్ లోని ఎంజీఎం మార్చుతున్నట్టు టిటిడి అధికారులు ప్రకటించారు. వాస్తవానికి ఈ కార్యక్రమాన్ని ఈనెల 10వ తేదీ కార్తీక సోమవారం రుషికొండలోని టీటీడీ ఆలయ ప్రాంగణంలో నిర్వహించాలని ముందుగా నిర్ణయించారు. అయితే భక్తుల రద్దీ, సౌకర్యాలను దృష్టిలో ఉంచుకుని, వేదికను బీచ్ రోడ్ లోని ఎం.జి.ఎం పార్క్ కు మార్పు చేశారు. వేదిక మాత్రమే మారిందని కార్యక్రమం యధావిధిగా సోమవారం సాయంత్రం ఐదు గంటలకు జరుగుతుందని అధికారులు వెల్లడించారు. భక్తులందరూ వేదిక మార్పును గమనించాలని విజ్ఞప్తి చేశారు. అలాగే ఈ దీపోత్సవంలో ఉచిత ప్రవేశ టోకెన్ కలిగిన భక్తులను మాత్రమే అనుమతించడం జరుగుతుందని టీటీడీ అధికారులు స్పష్టం చేశారు. టోకెన్లు లేని భక్తులకు ప్రవేశం ఉండదని, భక్తులందరూ ఈ విషయాన్ని గ్రహించాలని కోరారు. నూతన వేదిక వద్దకు టోకెన్ లో ఉన్న భక్తులు సకాలంలో చేరుకోవాలని భక్తులకు సూచించారు.

# పద్మనాభంలో రెచ్చిపోతున్న కల్తీ పెట్రోల్ మాఫియా

- పద్మనాభంలో రెచ్చిపోతున్న కల్తీ పెట్రోల్ మాఫియా
- టొలిన్ అనే కెమికల్ వాడి కోట్లు గడిస్తున్న కేటుగాళ్ళు
- రూరల్ ప్రాంతాల ప్రజలే వీళ్ళ టార్గెట్
- నిద్రమత్తులో సంబంధిత అధికారులు

**పద్మనాభం, నవంబర్ 08, మేజర్‌న్యూస్:** పద్మనాభంలో ఉన్న రూరల్ ప్రాంతాల ప్రజలే టార్గెట్ గా కల్తీ పెట్రోల్ మాఫియా రెచ్చిపోతున్నారు. పెట్రోల్ బంకులు కు దూరంగా మండలంలో ఉన్న కొన్ని గ్రామాలలో అయితే ఈ కల్తీ పెట్రోల్ మాఫియా మరి రెచ్చిపోతున్నారు. రూరల్ ప్రాంతాల్లో ఉండే ప్రజలకు పెట్రోల్ బంకులు అందుబాటులో లేకపోవడంతో ఈ కల్తీ పెట్రోల్ వాడే పరిస్థితి నెలకొంది. ఈ కల్తీ పెట్రోల్ వాడటం వలన వాహనాలు త్వరగా త్వరగా పాడవటంతో వాహనదారుల జేబులుకు చిల్లులు పడుతున్నాయి. మరి ముఖ్యంగా 2024వ సంవత్సరంలో ఈ కల్తీ పెట్రోల్ మాఫియా పై కేసు నమోదు చేయగా, ఆ కేసుకు సంబంధించిన కల్తీ ఆయిల్ ను అధికారులు గుర్తించటంతో పద్మనాభం ప్రాంతంలో ఈ కల్తీ పెట్రోల్ వాడకం ఉన్నట్లు తేటతెల్లమయింది.



### టొలిన్ అనే కెమికల్ వాడి కోట్లు గడిస్తున్న కేటుగాళ్ళు

ఈ కల్తీ పెట్రోల్ ఉపయోగానికి టొలిన్ అనే కెమికల్ ను ఉపయోగిస్తున్నట్లు తెలుస్తుంది. ఈ టొలిన్ అనే కెమికల్ లో పెట్రోల్ కలిపి కల్తీ పెట్రోల్ ను తయారు చేసి రూరల్ ప్రాంతాలకు తరలిస్తున్నారు. ఈ టొలిన్ అనే కెమికల్ ను పరవాడ, దివీస్, విశాఖపట్నంలో ఉన్న హెచ్పీసీఎల్, ఇండియన్ ఆయిల్ తదితర కంపెనీల నుండి వేరే ప్రాంతాలకు తరలిస్తున్న సమయంలో ఆ వాహనాలు యొక్క డ్రైవర్ల సహాయంతో ఈ కల్తీ పెట్రోల్ మాఫియా చేతికి ఈ టొలిన్ చిక్కుతుంది. అతి తక్కువ ధరకే ఈ టొలిన్ ను కొనుగోలు చేసి, అందులో పెట్రోల్ కలిపి కోట్లు గడిస్తున్నట్లు పద్మనాభంలో చర్చనీయాంశంగా మారింది. ఈ టొలిన్ అనే కెమికల్ ను వేరే ప్రాంతాలకు తరలిస్తున్న సమయంలో జాతీయ రహదారికి సమీపంలో కొన్ని ప్రాంతాలలో ఈ డ్రైవర్ లు వాహనాలను నిలిపి, ఈ కల్తీ పెట్రోల్ మాఫియా చేతికి టొలిన్ అనే కెమికల్ ను బ్లాక్ లో అమ్మేస్తున్నారు. అత్యంత గోప్యంగా తరలించవలసిన ఈ కెమికల్ ను చాలా సులువు మార్గంలో ఈ కేటుగాళ్ల చేతికి దొరుకుతుంది.



### నిద్రమత్తులో సంబంధిత అధికారులు

జాతీయ రహదారి కి ఆమడ దూరంలో ఈ కల్తీ పెట్రోల్ మాఫియా ఇంత దారుణాలకు ఒడిగడుతున్న అధికారులు చూసి చూడనట్లు వదిలేస్తున్నారు. సంబంధిత అధికారులు ప్రజల ఫిర్యాదు మేరకు కొన్ని సందర్భాలలో తనిఖీలు నిర్వహించి ఈ కల్తీ పెట్రోల్ మాఫియాను పట్టుకున్నప్పటికీ పై స్థాయి అధికారుల నుండి ఒత్తిళ్లు రావడంతో వారు కూడా చూసి చూడనట్లు విడిచి పెట్టేస్తున్నారు. ప్రజలకు అన్ని విధాల సహాయ సహకారాలు అందించవలసిన అధికారులే ఇటువంటి కేటుగాళ్ల దగ్గర కాసులకు కక్కుర్తి పడి, ప్రజలకు అన్ని విధాల నష్టం కలిగించేలా దోహద పడుతున్నారని చర్చకు రావడం విశేషం. ఇటువంటి కల్తీ పెట్రోల్ మాఫియాల మీద ప్రత్యేక నిఘా ఉంచి, ఈ మాఫియా నుండి విముక్తి కలిగించ వలసిందిగా పద్మనాభం మండల ప్రజలు అధికారులను కోరుకుంటున్నారు.